సాహితీ గత వారం వారం లో కొత్త పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ f: fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 222, పేజీలు : 10+4 వెల : 8.00

కేరళలోకి ప్రవేశించిన రాహుల్ పాదయాత్ర
వచ్చేనెల పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం
5లో



మోడీ సర్కార్‌కు ముందుచూపు లేకపోవడంతో
# ప్రమాదంలో ఆహార భద్రత
తెలంగాణలో సమృద్ధిగా ధాన్యం.. ఎందుకు కొనుగోలు చేయరు?
**వెంటనే కొనాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను డిమాండ్ చేసిన మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని ఫెయిల్యూర్ స్టేట్‌గా చూపించాలనుకున్న మోడి సర్కార్ తాను తీసుకున్న గోతిలో తానే పడిందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. నాలుగేండ్లకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు ఉన్నాయని ఆరునెలల కింద గొప్పగా చెప్పుకున్న కేంద్ర ప్రభుత్వం, తాజాగా బియ్య ఎగుమతులను నియంత్రించి 20 శాతం ఎగుమతి సుంకాన్ని విధించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇప్పటికీ గోధుమలు, దాని ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు విధించిన మోడి సర్కార్, తాజాగా నూకల ఎగుమతిపైన నిషేధి విధించిందన్నారు. ప్రస్తుతం ఎఫ్‌సిఐ గోదాములతో పాటు వివిధ కేంద్రాల దగ్గర బియ్యం, నూకలు, గోధులమల నిల్వల భారీగా తగ్గడంతోనే మోడి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణ రైతుల పండించిన ధాన్యాన్ని కొనాలని కేవలం ఆరు నెలల కింద తాము విజ్ఞప్తి చేస్తే దేశంలో అవసరానికంటే ఎక్కువ ఆహార నిల్వలు ఉన్నాయని చెప్పి తిరస్కరించిన కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుత కొరతకు కారణమేంటో చెప్పాలని కేంద్ర పియూష్‌గోయాల్‌ను కెటిఆర్ డిమాండ్ చేశారు. దేశ ప్రజల అవసరాలపై కనీస అవగాహన లేకపోవడం, ఆహార ధాన్యాల సేకరణలో కేంద్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానమంటూ లేకపోవడమే ప్రస్తుత దుస్థితికి కారణం అన్నారు. తెలంగాణ రైతులు, రాష్ట్రంపై మోడి సర్కార్‌కు ఉన్న వివక్షతోనే దేశంలో ఆహార ధాన్యాల కొరత తలెత్తితే ప్రమాదం ముంచుకొస్తుందన్నారు. దేశ ప్రజల ఆహార ≫2



# బ్రిటన్ రాజుగా కింగ్ ఛార్లెస్-3
ఆధికారికంగా ప్రకటించిన ప్రీవీ కౌన్సెల్
సార్వభౌమత్వ పరిరక్షణకు కట్టుబడి ఉంటానన్న కింగ్
**హాజరైన కొత్త ప్రధాని లిజ్‌ట్రస్, ఛార్లెస్ కుటుంబ సభ్యులు**

**లండన్, సెప్టెంబరు 10:** బ్రిటన్‌రాజుగా ప్రిన్స్ ఛార్లెస్‌ను ప్రకటించారు. కింగ్ ఛార్లెస్3గా ఆయన్ను బ్రిటన్ కొత్త రాజుగా రాజరిక ప్రవేశమండలి శనివారమే ప్రకటించింది. తల్లి రెండో ఎలిజబెత్‌రాణి చనిపోవడంతో వెనువెంటనే వారసుడు చార్లెస్‌ను రాజుగా ప్రకటించారు. శతాబ్దాలుగా వస్తున్న బ్రిటన్ రాజరిక సాంప్రదాయంలో బ్రిటన్‌రాజే సార్వభౌమాధికారిగా ఉంటారు. 73 ఏళ్ల ఛార్లెస్ సింహాసనం అధిష్టించేందుకు రాజుగా ప్రమాణంచేసారు. బ్రిటన్ సార్వభౌమత్వపరిరక్షణకు కట్టుబడి ఉంటానని, తన విధులు, పాలనపై తనకు పూర్తి అవగాహన ఉందని రాజు ఛార్లెస్ ఈసందర్భంగాప్రకటించారు. ప్రస్తుతప్రధాని లిజ్‌ట్రస్‌తోపాటు ఇతర మాజీ ప్రధానులు, ఛార్లెస్‌సతీమణి కెమిల్లా ఆమె పెద్దకుమారుడు విలియమ్ అందరూ హాజరయ్యారు. దీనితోపాటు బకింగ్‌హామ్‌ప్యాలెస్ ఉన్నతాధికారులందరూ పాల్గొన్నారు. జీవితాంతం నిస్వార్థసేవలందించి తన మాతృమూర్తి తనకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. తన సతీమణి ప్రోత్సాహంతోపాటు బ్రిటన్‌ప్రజలందరి ఆదరాభిమానాలతో ఈ సింహాసనంపైకి వచ్చినట్లు తెలిపారు. సెయింట్‌జేమ్స్ ప్యాలెస్‌లోని గ్రాండ్‌రూమ్‌లో ఈ వేడుక జరిగింది. ముందు చార్లెస్‌లేకుండా రాజరిక ప్రవేశమండలి సమావేశం అయి ≫2

వర్షం కురుస్తున్నా.. రెండో రోజున సాగిన
# గణేశ నిమజ్జనం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో వరుసగా నాలుగవ రోజు కూడా భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా అనే కచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం చేయగా ప్రధాన రహదారులపై పలుచోట్ల భారీగా వరదనీరు చేరడంతో కొన్ని గంటల పాటు ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు తలెత్తాయి. మూడు వారాల తరువాత వరుసగా నాలుగు రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వానలు జనజీవనాన్ని స్తంభింపచేశాయి. మరోవైపు వరద నీరు రోడ్లపైనే నిలిచి వుండడంతో పలుచోట్ల వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. వరదనీరు వెళ్లే మార్గాలు, నాలాల కబ్జాలవల్లే ఈ కష్టాలు వచ్చి పడ్డాయ ని చెప్పాలి. జంట నగరాలలో శుక్రవారం మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం శనివారం రెండవ రోజు కూడా కొనసాగింది. శుక్రవారం అర్థరాత్రి సమయంలో పాతబస్తీకి సంబంధించిన విగ్రహాల తరలింపు పూర్తవగా ఇతర ప్రాంతాలకు చెందిన విగ్రహాలు ఆటుపిమ్మట రావడం మొదలయ్యాయి. శనివారం తెల్లవారుజాము వరకు ట్యాంక్‌బండ్ పరిసరాలలో గల అన్ని మార్గాలలో వందల సంఖ్యలో గణేష్ విగ్రహాలు బారులు తీరడంతో వీటిని ట్యాంక్‌బడ్‌తో పాటు ఇతర మార్గాలలో ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా నిమజ్జనం చేశారు. కాగా శనివారం ఉదయం తొమ్మిది గంటల తరువాత ట్యాంక్‌బండ్ మార్గంలో గణేష్ విగ్రహాలను కొంతమేర తగ్గించి, ఇతర మార్గాలవైపు మళ్లించి ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. అయితే ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ పునరుద్దరణ మధ్యాహ్నం సమయంలో సాధ్యమయ్యింది. అయితే వినాయక విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు తరలిరావడం శనివారం రాత్రి వరకు కొనసాగుతూనే వుం ది. శుక్రవారం చాలాచోట్ల గణేష్ విగ్రహాలను కొంతమేర కదిలించి నిమజ్జనానికి తరలించడం వాయిదా వేసిన నిర్వాహకులు వాటిని శనివారం తరలించారు. ఆదివారం ఉదయం వరకు విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని పోలీసు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం మరోసారి సుదీర్ఘంగా కొనసాగింది. హైదరాబాద్ నగరంలో 1980 దశకంలో మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనం కార్యక్రమం మొదట్లో మొదటి రోజు సాయంత్రం సమయంలోనే ముగుస్తుండేది. అయితే కొన్నేళ్ల తరువాత అర్థరాత్రి వరకు, ఆ తరువాత మరుసటి రోజు ఉదయం వరకు కొనసాగేది. అయితే కొన్నేళ్లుగా ఈ నిమజ్జనం రెండు రోజుల పాటు సాగడం ఆనవాయితీగా మారింది. కరోనా సమయంలో రెండేళ్ల పాటే ఇళ్లకే పరిమితమైన గణేష్ వే దుకలు ఆ సమయంలో సమీపంలోని బావులు, చెరువుల్లో పరిమిత సంఖ్యలో పోలీసుల పహారాలో కరోనా ఆంక్షలను పాటిస్తూ నిమజ్జనం చేశారు. గత ఏడాది నిమజ్జ న ఆంక్షలు తొలగడంతో ట్యాంక్‌బండ్ వద్ద సందడి మధ్య నిమజ్జనం ఘనంగా జరిగింది. గత ఏడాది కూడా నిమజ్జనం రెండవ రోజు కొనసాగగా ఈ సంవత్స రం ఇదే ఆనవాయితీ సాగడం గమనార్హం. ఈ ఏడాది గణేష్ నిమజ్జనం శుక్రవారం ఉదయం మొదలుకాగా శనివారం తెల్లవారుజాము వరకు వైభవంగా భారీ రద్దీ మధ్య సాగింది. శివార్లలోని బాలాపూర్ నుంచి మొదలైన ఈ శోభాయాత్ర పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట, అలియాబాద్, లాల్‌దర్వాజ, చార్మినార్, అఫ్జల్‌గంజ్ మీదుగా మోజంజాహీ మార్కెట్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్‌లోని మూడు మార్గాల వరకు సాగడం తెలిసిందే. ఇదే సమయంలో తూర్పు, ఉత్తర, మధ్య, పశ్చిమ మండలాలకు చెంది న విగ్రహాలు ఆయా ప్రాంతాలలోని ≫2

పరిశీలనలో జాతీయ
# పార్టీ పేర్లు
**నేడు కెసిఆర్‌తో కుమారస్వామి భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు10:** జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేస్తున్న టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కొత్తగా జాతీయ పార్టీని ఏర్పాటు చేయనున్నారు. ఉద్యమ నేతగా, తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా సిఎం కెసిఆర్‌కు రాష్ట్ర ప్రజల్లో ఎంతో ఆదరణ ఉంది. కొంకాలంగా ఆయన కేంద్రంలోని బిజెపి వ్యవహారశైలిపై, పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ≫2

# అందరికీ నాణ్యమైన వైద్యం
కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్

**బీబీనగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ పేర్కొన్నారు. యాదాద్రి బువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌ను శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం రెయిన్ బోలో, డిజిటల్ రేడియోగ్రఫీ, అల్ట్రా సోనోగ్రఫీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో తక్కువ ఖర్చుతో ఆరోగ్యవంతమైన సేవలు అందించాలన్నదె ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచన ఆరాటమని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ దేశంలోనే ప్రతిష్టాత్మక ఎయిమ్స్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రపంచ దేశాలకు దీటుగా కరోనా సమయంలో కరోనాను ఎదుర్కోవడమే కాకుండా వ్యాక్సిన్ ని తయారు చేయడంతో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు వ్యాక్సిన్ అందించినట్లు తెలిపారు. భారతదేశం వ్యాక్సిన్ విషయంలో విజయవంతం అయినట్లు తెలిపారు. 214 కోట్ల వ్యాక్సినేషన్ అందజేసిన ఘనత దక్కిందన్నారు. ప్రతి మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో డిజిటల్ టెక్నాలజీ ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ మిషన్ ద్వారా సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో ఒక ఎయిమ్స్ ఆస్పత్రి ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో కేవలం 6 ఎయిమ్స్ హాస్పటల్ ఉండగా అవి ఇప్పుడు దేశంలో 22 ఎయిమ్స్ ఆసుపత్రిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో వైద్యులుగా మారి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. తాను రాజకీయ నాయకురాలుగా మారిన, వైద్యురాలుగా నాసిక్ జిల్లాలో పోషకాహార లోపాన్ని నిర్మించడానికి స్వచ్ఛమైన తాగునీటి అందించడానికి కృషి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బువనగిరి పార్లమెంట్ సబ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎయిమ్స్ ఆస్పత్రి కోసం 1022 కోట్లు మంజూరు అయినట్లు టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమైతున్నాయని 2023 కల్లా పనులు పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. దేశంలోని బీబీనగర్ ఎయిమ్స్ ను అత్యాధునిక ఎయిమ్స్‌గా తీర్చిదిద్దామని తెలపడం పట్ల ఆయన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఎయిమ్స్ ఇనిస్ట్యూట్ పురోగతి పై క్లుప్తంగా వివరించారు. అనంతరం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా, అఫీషియటింగ్ డీన్ ప్రొఫెసర్ నితిన్ జాన్, డిప్యూటీ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ కల్నాల్ ఎస్పి అనంతరావు, అఫీషియటింగ్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ కళ్యాణి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మరో 3 రోజులు భారీ వర్షాలు
అప్రమత్తం చేసిన వాతావరణ కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు10:** తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ నాగరత్న ఓ ప్రకటనలో తెలిపారు. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం అదే ప్రదేశంలో కొనసాగుతుందన్నారు. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి మధ్య ట్రోపోస్పిరిక్ స్థాయి వరకు విస్తరించి ఉందని, ఇది రానున్న 24 గంటల్లో వాయుగుండగా బలపడి దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలకు దగ్గరలోని వాయువ్య దిశగా ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం తీరానికి చేరుకునే అవకాశం ఉందని వివరించారు. వర్షపాత అంచనాలకు సంబంధించిన మ్యాప్‌లను ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. తెలంగాణలోని నారాయణపేట్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజగిరి,నల్లగొండ,సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,వరంగల్ అర్బన్,హనుమకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇక మిగతా రాష్ట్రమంతటా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని, జాగ్రత్తగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వానలు ఆదివారం కాస్త తగ్గుముఖం పడతాయని,ఉత్తర,తూర్పు తెలంగాణ జిల్లాల్లో సోమవారం దాకా భారీ వర్షాలు పడతాయని ప్రకటించింది.



### కరోనా సమాచారం
**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 61.32 కోట్లు
మరణాలు-65.15 లక్షలు
**దేశంలో**
తాజా కేసులు - 5552
మరణాలు - 16
రాష్ట్రంలో కొత్తగా **106 కేసులు**
మృతులు జీరో
2లో

పెళ్లికి నిరాకరించిందని
# ప్రేయసిని చంపేశాడు..
చున్నీతో గొంతునులిమి హత్య
**పోలీసుల అదుపులో నిందితులు**



శ్రీశైలం (ఫైల్)

**హైదరాబాద్ , సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** తాను ప్రేమించిన యువతి పెళ్లికి నిరాకరించిందన్న అక్కసుతో హత్య చేసిన సంఘటన వనపర్తి జిల్లా ఎల్లాగణపురం మండలం మానాజిపేటలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయి.మానాజీపేటకు చెందిన శ్రీశైలం హైదరాబాద్‌లో విద్యాభ్యాసం కోసం 2017వ సంవత్స రంలో వెళ్లినప్పుడు కాటేదాన్ ఏరియా ఎన్‌జిఓస్ కాలనీకి చెందిన సాయిప్రియ (19)తో పరిచయం ఏర్పడింది. ఈపరిచయం కాస్తా ఇరువురి మధ్య ప్రేమకు దారి తీసింది. సాయిప్రియ తాను ప్రేమించుకున్నామని తమకు వివాహం చేయాలని ఇరువురు తల్లిదండ్రులను శ్రీశైలం కోరారు. అందుకు సాయిప్రియ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. అంతే కాదు సాయిప్రియ కుటుంబ సభ్యులు ఆమెకు బుద్ధి మాటలు చెబుతూ శ్రీశైలంను వివాహం చేసుకోవడానికి వీల్లేదని, ఇక నుండి అతనితో మాట్లాడవద్దని ఖరా ఖండిగా చెప్పేశారు.దీంతో ఇదేవిషయాన్ని శ్రీశైలంకు చెప్పిన సాయిప్రియ ఇకపై తనతో మాట్లాడవద్దని చెప్పింది. కాగా కరోనా కారణంగా శ్రీశైలం కుటుంబం సొంత గ్రామానికి మకాం మార్చారు. ఇటీవల సాయిప్రియతో శ్రీశైలం మళ్లీ మాటలు కలిపాడు. ఈ క్రమంలో మనం ఇద్దరమూ కలిసి మాట్లాడుకుందామని ఓసారి మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్‌కు రావాల్సిందిగా కోరాడు. దీంతో సాయిప్రియ ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ నుండి బయలుదేరి భూత్పూర్‌కు చేరుకుని పెళ్లికి నిరాకరిస్తున్న విషయాన్ని శ్రీశైలంకు తెలియజేసింది. కాగా భూత్పూర్ వచ్చిన శ్రీశైలం అనంతరం సాయిప్రియను బైక్‌పై ఎక్కడికో తీసుకెళ్లాడు. కాగా రెండు రోజులు గడిచినా తమ కూతురు ఇంటికి రాక పోవడంతో సాయిప్రియ కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి ≫2

# పొగాకు సాగులో 'ప్రొట్రే' విధానం అనుసరించాలి: సిటిఆర్ఐ డైరెక్టర్ దామోదర్‌రెడ్డి

**జీలుగుమిల్లి, సెప్టెంబర్-10, ప్రభాతవార్త:** పొగాకు సాగులో ఉత్తమ వ్యవసాయ పద్దతులతో పాటు ప్రొట్రే పద్దతిని అనుసరిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కేంద్రీయ పొగాకు పరిశోధన సంస్థ రాజమండ్రి డెరెక్టర్ డా.దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సిటిఆర్ఐలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక2022-23 రైతు శిక్షణా కార్యక్రమంలో ప్రొట్రే పద్దతిలో పొగాకు నారు పెంచు విధానంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డా.దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగులో మంచి విత్తనం వాడితే సాగు లాభసాటిగా మారుతుందని అన్నారు. కర్ణాటకలో ఇప్పటికే నారుమళ్ళు పూర్తి అయ్యాయన్నారు.

అక్కడి పొగాకు రైతులంతా ప్రొట్రేలు వాడుతున్నారని అన్నారు. ప్రొట్రే విధానం వ్యయంతో కూడింది కాదని, ఇది అపోహ మాత్రమేనని అన్నారు. ఈ విధానంలో మంచి విత్తనం వాడటం వల్ల మొక్క యూనిఫాంగా ఎదుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఈ విధానంలో భూమి నుండి వచ్చే వ్యాధులు తక్కువగా సక్రమిస్తాయన్నారు. పైగా ఇది చాల సులభమైన పద్దతి అని అన్నారు. అయితే ప్రొట్రే పద్దతిలో మొక్కను చిన్న పిల్లలను ఎలా సంరక్షిస్తామో అంతే విధంగా సంరక్షించుకోవాలని అన్నారు.

**దళిత, గిరిజన రైతులకు చేయూత:**
పొగాకు సాగులో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దళిత, గిరిజన రైతులకు సిటిఆర్ఐ అండగా ఉంటుందని డా.దామోదర్‌రెడ్డి అన్నారు. దళిత, గిరిజన రైతుల ఆర్థిక సమస్యలను గ్రహించి ఉప ప్రణాళిక ద్వారా ప్రొట్రేలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క ట్రేలో 72 మొక్కలు పెంచవచ్చని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులంతా పొగాకు సాగులో లాభాల బాటలో ప్రయణించాలనే ఉద్దేశ్యంతో సీడ్,ట్రేలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులంతా పొగాకు సాగు ద్వారా లాభాలు ఎలా? పొందాలో ఆలోచించాలని అన్నారు.

రైతు కూడ వ్యాపారస్తుడు లాగా ఆలోచన చేయాలని సూచించారు. పొగాకు సాగులో శాస్త్రీయంగా సిటిఆర్ఐ ద్వారా అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులు వాడాలని డా.దామోదర్‌రెడ్డి సూచించారు. అనుమతి లేని విత్తనాలు వాడటం వలన ఏమైన వ్యాధులు సంక్రమిస్తే అవగాహన ఉండదని అన్నారు. కనుక సిటిఆర్ఐ శాస్త్రజ్ఞులు రూపొందించి, వారు అనుమతించిన వంగడం వాడటం వలన తమ శాస్త్రజ్ఞులకు పూర్తి అవగాహన ఉంటుందని అన్నారు.



హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వేస్టేషన్ విస్తరణ పనులను శనివారం పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# మూడేళ్లుగా హైదరాబాద్‌లో భారీ వర్షాలే

## వరదనీరు వెళ్లే మార్గాలు, నాలాల కబ్జాలతో పెరిగిన కష్టాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** దేశంలో కుంభవృష్టి తాకిడికి గురవుతున్న నగరాలలో హైదరాబాద్ మహా నగరం కూడా చేరిపోగా దీని పర్యవసానంగా ప్రజలు మూడేళ్లుగా నానా కష్టాలు పడు తున్నారు. ఐదేళ్ల క్రితం వరకు ముంబాయి, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు నగరాలే ఈ జాబితాలో వుండగా గడచిన మూడేళ్ల నుంచి జంట నగరాలలో కురుస్తున్న అతి భారీ వర్షాలు హైదరాబాద్‌ను అతలాకుతలం చేయసాగాయి. వర్షాలు కురిసిన ప్రతీసారి వరదనీరు రహదారులపై చేరడం గంటల తరబడి ఈ నీరు అక్కడే నిలువ వుండడం వల్ల వాహనదారులతో పాటు సామాన్య ప్రజల ఇబ్బందుల గురించి ఎంత చెప్పినా తక్కువేననడంలో అతిశయోక్తి లేదు. ఈ విషయంలో సర్కారీ విభాగాల వైఫల్యం కొట్టొచ్చినట్లుగా వుండడం విశేషం. నగరంలో సర్కారు చేబడుతున్న అనేక పథకాలలో వరదనీరు వెళ్లేందుకు వున్న నాలాలా అభివృద్ధితో పాటు రహదారులపై వర్షం నీరు వుండకుండా చూసేందుకు ఉద్దేశించిన పనులు ఎంతో ముఖ్యమైనవి. చూడడానికి ఇవి చిన్నవిగా కనిపించినా వర్షాకాలంలో ఇవి అతిపెద్ద సమస్యగా మారి రహ దారులు నీట మునగడంతో పాటు కొన్నిసార్లు మనుషుల ప్రాణాలను సైతం కబళిస్తున్నాయి. ఇక అసలు విషయానికి వస్తే నగరంలో గడచిన మూడేళ్లుగా పలుసార్లు కుంభవృష్టి కురవడం సాధారణ అంశంగా మారింది. ఈ సందర్భంగా వందలాది కాలనీలు నీట మునుగుతుండడం, కొన్ని కాలనీలు రోజుల తరబడి ఇంకొన్ని కాలనీ లు నెలల తరబడి నీటిలోనే మగ్గడం విశేషం. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మున గడం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం నిజంగా విచిత్రమైన విషయంగా చెప్పాలి. రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రా వడం, కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తడం మామూలే అయినా ఓ మోస్తరు వర్షాలకు సైతం రోడ్లు నీట మునగడం సాధారణ అంశంగా మారింది. నగరంలో గత బుధ వారం నుంచి వరుసగా రోజు కొన్ని గంటల పాటు కురుస్తున్న భారీ వర్షానికి అనేకచోట్ల రహదారులు నీట మునిగాయి. నగరంలోని అనేక మార్గాలలో ఈ పరిస్థితులు తలెత్తడం వాహనదారులకు శాపంగా మారింది. వాన నీటికి రహదారులు నీటిలో మునగడం, ఈ సమయంలో ఆ మార్గాలలో ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇ బ్బందులు తప్పడం లేదు. జంట నగరాలు, శివార్లలో నాలుగు రోజులుగా దాదాపు అన్ని మార్గాలలో వరదనీరు రోడ్లపై నదులను తలపించే విధంగా ప్రవహిస్తుండడం తో వాహనదారుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. ఇక నగరంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుమార్లు నీట మునిగిన రహదారుల్లో మొదటగా చె ప్పాల్సిం ది నల్లగొండ చౌరస్తా వద్ద గల మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి. ఈ ప్రాంతం లోతట్టులో వుండడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వరదనీరు వేగంగా ఇక్కడకు వచ్చే అవ కాశం వుండడంతో స్వల్ప సమయంలోనే ఈ బ్రిడ్జి కింది భాగం నీట మునుగుతోంది. దీనివల్ల చాదర్‌ఘాట్ నుంచి దిల్‌సుక్‌నగర్ వైపు వెళ్లే రహదారి గంటల తరబడి మూసి వుంచాల్సి న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీని తరువాత చాదర్‌ఘాట్, మూసారంబాగ్ క్యాజ్‌వేలు. గత జూలై నెలలో మూసీకి భారీ వరదలు వచ్చినపుడు ఈ రెండు క్యాజ్‌వేలు కొన్ని రోజుల పాటు మూసివుంచడం గమనార్హం. గురువారం నాడు మూసారంబాగ్ క్యాజ్‌వేపై భారీగా వరదనీరు ప్రవహించడంతో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. దీని తరువాత శివార్లలోని రాజేంద్రనగర్ పరిధిలో గల ఉప్పర్‌పల్లి వద్ద గల డీ మార్ట్ పిల్లర్ నంబర్ 191 వద్ద కూడా ఇటువంటి పరిస్థితే వుంది. బు ధవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఈ మార్గంలో రెండుసార్లు భారీగా వరదనీరు నిలిచిపోయి గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీనివల్ల రాజేంద్రనగర్ నుంచి మొహదీపట్నం వైపు వచ్చే వారు. అత్తాపూర్ నుంచి రాజేంద్రనగర్ వెళ్లే వారు గంటల తరబడి రోడ్లపై నిలిచి పోవాల్సి న పరిస్థితులు తలెత్తాయి. ఈ రెండు ప్రాంతాలతో పాటు అసెంబ్లీ, లక్డికాపూల్, ఖైరతాబాద్, ఎర్రమంజిల్ సహా పలుచోట్ల నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుమార్లు గంటల తరబడి వ రదనీరు రహదారులపై నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వీటితో పాటు హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే జాతీయ రహదారులపైనా ఫ్లైఓవర్లపైనా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారుల కష్టాలు పెరిగాయి. రాబోయే మూడు రోజుల పాటు వాయుగుండం కారణంగా జంటనగరాలలో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో ఈ కష్టాలు మరికొన్ని రోజుల పాటు వుండే అవకాశాలున్నాయి. వానలు కురిసిన సమయంలో రహదారుల పై వస్తున్న వరద నీరు సాఫీగా వెళ్లేందుకు గతంలో వున్న మార్గాలు కబ్జాలకు గురైనా పట్టించుకోక పోవడం, ఆఖరుకు కొన్నిచోట్ల వర ్షం నీరు వెళ్లేందుకు అవకాశం వున్న చోట కూడా సరైన ఏర్పాట్లు చేయక పోవడం వల్ల వర్షం నీరంతా రోడ్లపై పోటెత్తుతూ ట్రాఫిక్ వ్యవస్థను కకావికలు చేస్తోందనేది కాదనలేని సత్యం. ఈ విషయం లో సర్కారీ విభాగాలు ఇకనైనా కళ్లు తెరవాల్సి న అవసరం ఎంతైనా వుంది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 843791
2nd Prize Rs.7000/- 74816
3rd Prize Rs.3500/-
02406 25676 33633 36934 38318
53784 68185 75026 78421 82019
4th Prize Rs.200/-
0415 0828 1572 2041 2368 4208 4982
5320 7083 7351
5th Prize Rs.100/-
1497 2207 2609 2948 3818 6411 6778
7617 8691 9756
6th Prize Rs.50/-
0321 1446 3428 4245 5949 7455 9289
0741 1714 3574 4302 5985 7667 9324
0787 1933 3687 4392 6024 7730 9365
0801 2043 3688 4456 6060 7900 9466
0809 2109 3816 4704 6092 8040 9471
0835 2142 3832 4883 6209 8079 9660
0874 2224 3908 5173 6273 8170 9738
0899 2249 4010 5313 6287 8442 9791
0902 2282 4027 5436 6327 8501 9798
1042 2372 4065 5603 6957 8650 9985
1075 2387 4100 5669 6980 8782
1100 2485 4108 5730 7195 8865
1205 2568 4133 5768 7223 9056
1397 2880 4152 5816 7329 9212
1415 3139 4221 5898 7358 9283

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 458629
2nd Prize Rs.7000/- 62668
3rd Prize Rs.3500/-
15065 29862 52034 57601 61454
64522 81624 88126 89978 99274
4th Prize Rs.200/-
0928 1354 1673 2119 2973 3150 4977
6225 7385 8487
5th Prize Rs.100/-
0522 0982 2943 4400 4621 4825 5097
6340 7850 7858
6th Prize Rs.50/-
0120 1432 2787 3800 5319 7152 9193
0302 1667 2863 3878 5440 7216 9214
0337 1853 2904 3947 5534 7228 9541
0487 1915 2930 3976 5555 7345 9567
0586 2031 3286 4092 5759 7426 9723
0857 2035 3322 4183 5802 7715 9828
1034 2093 3397 4311 5946 7888 9877
1054 2168 3406 4393 6249 7929 9906
1074 2173 3569 4575 6327 7970 9929
1111 2218 3604 4717 6489 8229 9970
1204 2436 3690 4878 6783 8361
1230 2492 3719 4927 6795 8392
1284 2539 3741 4959 6866 8405
1341 2598 3752 5184 7014 8497
1344 2767 3780 5246 7052 9136

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:10/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 569932
2nd Prize Rs.7000/- 00208
3rd Prize Rs.3500/-
00624 06403 08069 19442 34844
49314 76718 82985 85247 89800
4th Prize Rs.200/-
0655 1867 1986 3631 4427 4676 6428
6463 6779 6910
5th Prize Rs.100/-
0214 1733 2249 3430 4292 5284 6487
6837 7472 8494
6th Prize Rs.50/-
0023 1046 2835 4316 5850 7310 9159
0079 1206 2868 4331 5875 7592 9179
0100 1273 2990 4518 5909 7596 9186
0103 1579 3299 4684 6102 7677 9201
0166 1618 3316 4836 6188 7970 9256
0299 1776 3389 4871 6233 8057 9301
0317 1891 3473 5034 6383 8357 9420
0437 1931 3524 5090 6401 8405 9510
0447 1970 3603 5198 6485 8406 9633
0478 2039 3682 5345 6824 8491 9641
0487 2432 3765 5404 6892 8761
0573 2533 3795 5453 6904 8796
0785 2567 4176 5497 7075 8992
0806 2673 4189 5640 7174 9019
0840 2822 4234 5697 7178 9065

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 149147
2nd Prize Rs.7000/- 02592
3rd Prize Rs.3500/-
04836 18394 44412 44936 55290
63466 74402 75919 91810 97112
4th Prize Rs.200/-
2669 2985 3242 4771 5924 6115 6742
6879 7218 7481
5th Prize Rs.100/-
0239 0372 1353 2606 3299 4078 6163
6689 7702 8032
6th Prize Rs.50/-
0007 0923 1880 3422 4741 6850 8359
0247 0970 1897 3553 4782 7098 8507
0332 0976 1981 3606 4938 7226 8589
0363 1008 2019 3933 5169 7382 8631
0415 1028 2320 3964 5192 7426 8642
0518 1207 2499 3997 5309 7441 8656
0572 1209 2623 4045 5404 7451 8695
0585 1224 2635 4093 5452 7583 9004
0629 1280 2811 4388 5554 7664 9271
0632 1327 2871 4434 5579 7776 9906
0636 1436 2878 4436 5654 7788
0673 1536 2902 4475 5657 7907
0714 1548 2911 4616 5705 7926
0736 1698 3315 4634 6353 8244
0864 1806 3386 4727 6391 8297

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 734285
2nd Prize Rs.7000/- 77023
3rd Prize Rs.3500/-
09515 23988 27154 30792 49287
56851 58831 79252 82425 87732
4th Prize Rs.200/-
0671 1304 2014 2453 3579 4713 5063
8017 8225 9279
5th Prize Rs.100/-
1825 1937 2433 3833 3943 4383 5979
5984 6295 8367
6th Prize Rs.50/-
0145 2007 3918 5257 6618 7981 9455
0388 2012 4180 5266 6889 8097 9474
0650 2105 4319 5305 6898 8179 9510
0787 2170 4328 5376 6920 8182 9571
0791 2448 4373 5384 7103 8236 9572
1004 2676 4445 5427 7160 8287 9655
1015 2978 4628 5574 7242 8463 9682
1266 3110 4671 5602 7291 8678 9736
1360 3262 4719 5608 7502 8884 9792
1369 3296 4751 5637 7588 8910 9948
1441 3493 4821 5664 7701 8932
1534 3615 4853 5685 7747 8979
1567 3767 4922 6027 7753 9064
1706 3789 5055 6105 7776 9138
1833 3915 5089 6591 7870 9203

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 392074
2nd Prize Rs.7000/- 90995
3rd Prize Rs.3500/-
19948 33386 40265 42650 45884
58617 59375 74358 87641 94721
4th Prize Rs.200/-
0092 0675 1258 1275 1838 2148 3417
4874 6531 8300
5th Prize Rs.100/-
0021 4035 4068 5040 5204 5593 6479
7638 8134 9095
6th Prize Rs.50/-
0005 2110 3756 4779 6126 7789 9086
0012 2122 3768 4947 6273 7888 9140
0091 2223 3792 4992 6282 7928 9142
0282 2439 3894 5131 6417 7954 9149
0320 2481 4038 5151 6681 7966 9312
0400 2489 4153 5240 6932 8090 9378
0762 2501 4276 5286 6963 8263 9379
0940 2591 4345 5332 7062 8288 9578
1231 2738 4355 5405 7158 8415 9689
1240 2909 4394 5500 7161 8586 9764
1367 2914 4401 5636 7235 8677
1451 3013 4457 5668 7318 8713
1611 3218 4484 5700 7424 8888
1727 3294 4692 5769 7599 8932
1775 3610 4696 5897 7751 9085

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 777843
2nd Prize Rs.7000/- 94900
3rd Prize Rs.3500/-
04524 04669 12988 18672 24732
40376 60531 69196 83732 88949
4th Prize Rs.200/-
0438 1027 1911 3896 5063 5652 6051
7046 7405 8041
5th Prize Rs.100/-
1571 3193 4127 5788 6391 6559 6978
7599 7666 8911
6th Prize Rs.50/-
0175 1783 2905 4924 6263 7635 9212
0571 1807 3030 5001 6315 7647 9271
0647 1824 3076 5181 6357 7718 9290
0661 1932 3285 5241 6371 7838 9352
0696 1942 3503 5298 6507 7848 9358
0865 1960 3580 5366 6592 8068 9451
0913 1972 3644 5532 6742 8207 9687
0924 2041 3665 5583 6813 8500 9761
1193 2073 3738 5709 6884 8608 9854
1430 2242 3880 5782 6926 8803 9881
1444 2490 3911 5865 7169 8934
1456 2538 4213 5944 7221 8979
1467 2578 4316 6085 7247 9011
1640 2754 4666 6197 7287 9133
1689 2786 4891 6212 7429 9207

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 449270
2nd Prize Rs.7000/- 78875
3rd Prize Rs.3500/-
24828 24927 31894 37675 39754
56021 66739 70297 85461 89629
4th Prize Rs.200/-
1238 3133 3543 4767 5168 6078 8203
8409 8519 9752
5th Prize Rs.100/-
2736 4344 4596 5595 6143 6333 6580
7563 8454 9524
6th Prize Rs.50/-
0093 1813 3668 4718 6194 7438 8841
0144 1867 3820 4774 6242 7441 8942
0150 2083 3898 4795 6277 7542 9148
0171 2230 3907 5036 6290 7895 9164
0247 2323 3956 5152 6326 7916 9257
0298 2418 4113 5385 6380 7943 9288
0692 2648 4170 5390 6525 8025 9543
1095 2741 4175 5572 6621 8259 9735
1301 2925 4206 5614 6694 8379 9777
1377 3205 4213 5709 6766 8384 9788
1580 3274 4225 5860 6903 8549
1675 3442 4286 5910 7067 8661
1756 3587 4431 6006 7168 8665
1781 3591 4465 6077 7332 8731
1810 3603 4687 6170 7356 8775

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 134868
2nd Prize Rs.7000/- 52569
3rd Prize Rs.3500/-
00076 19811 47725 48116 48318
55531 57349 79429 85486 99955
4th Prize Rs.200/-
2216 3812 4500 4831 4922 5120 6221
7590 7658 8914
5th Prize Rs.100/-
0673 1267 1489 3303 5133 5419 5971
6393 8551 9677
6th Prize Rs.50/-
0043 1558 3928 5446 6603 8137 9218
0162 1901 3988 5506 6604 8146 9565
0197 1959 4074 5514 6622 8464 9569
0270 2028 4281 5527 6962 8496 9664
0292 2097 4328 5715 7050 8506 9709
0324 2294 4329 5921 7116 8508 9719
0599 2534 4372 6004 7147 8525 9797
0627 2719 4401 6043 7289 8548 9878
0647 2882 4473 6098 7425 8580 9938
0757 2937 4720 6167 7698 8601 9950
0955 2955 4798 6332 7714 8631
1314 3240 4805 6383 7732 8672
1505 3696 4965 6495 7759 9064
1541 3719 5048 6503 7856 9158
1552 3906 5200 6582 8125 9187

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 842568
2nd Prize Rs.7000/- 63707
3rd Prize Rs.3500/-
06030 08296 11878 14464 17387
34971 46748 46981 51482 99539
4th Prize Rs.200/-
1617 2462 3556 3575 3593 5392 5814
6277 7562 8365
5th Prize Rs.100/-
0554 0810 0970 2992 4232 6828 8091
8835 8872 9701
6th Prize Rs.50/-
0073 1316 2954 4514 6469 7340 9140
0148 1381 3048 4565 6606 7613 9206
0162 1414 3320 4625 6706 7899 9451
0264 1572 3383 4686 6712 7976 9514
0305 1715 3598 4724 6713 8048 9570
0312 1769 3634 4777 6716 8126 9607
0329 1817 3735 4795 6730 8157 9688
0521 2051 3941 4900 6788 8183 9693
0534 2154 4024 5044 6824 8416 9786
0622 2177 4031 5047 6902 8460 9835
0766 2222 4041 5333 6988 8690
0860 2337 4158 6097 7026 8693
0892 2556 4392 6147 7118 8907
0965 2754 4403 6159 7126 9027
1278 2932 4458 6281 7278 9076

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 574783
2nd Prize Rs.7000/- 85375
3rd Prize Rs.3500/-
17529 28630 39714 41832 52963
63126 74445 85241 85724 96536
4th Prize Rs.200/-
0402 1190 2431 6220 6505 6773 7208
7278 8348 9393
5th Prize Rs.100/-
0288 0429 0889 1548 1836 3113 4256
5772 7021 9424
6th Prize Rs.50/-
0003 2157 3839 4958 6475 7899 8975
0074 2341 3890 5130 6499 7926 9018
0262 2716 4015 5558 6595 7981 9282
0322 2769 4115 5584 6865 8125 9334
0582 2860 4251 5628 6928 8166 9460
0642 3105 4263 5889 6937 8225 9513
0648 3131 4333 5935 7116 8666 9619
0820 3159 4335 5946 7121 8749 9759
1211 3351 4357 5997 7139 8771 9869
1228 3515 4386 6108 7516 8841 9922
1239 3595 4416 6112 7595 8856
1447 3632 4532 6269 7753 8905
1721 3643 4801 6314 7785 8934
1793 3714 4889 6364 7860 8937
2026 3838 4893 6432 7887 8962

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 638364
2nd Prize Rs.7000/- 73608
3rd Prize Rs.3500/-
16396 27692 38800 49479 49706
51287 62803 73866 84315 95125
4th Prize Rs.200/-
0126 0859 2382 3650 4229 5508 6548
7752 8498 9040
5th Prize Rs.100/-
0443 0534 0700 3421 4572 4579 6199
6427 8976 9865
6th Prize Rs.50/-
0301 2042 3999 4826 6042 7515 8993
0474 2312 4126 4874 6061 7540 9046
0483 2483 4135 4876 6157 7666 9088
0494 2749 4288 4939 6168 7704 9107
0587 2862 4351 4958 6281 7826 9126
0629 2949 4367 5136 6337 7996 9157
0731 3054 4476 5185 6450 8122 9713
0795 3222 4620 5190 6481 8340 9939
1119 3463 4635 5730 6519 8452 9968
1331 3484 4659 5756 6551 8464 9995
1764 3487 4682 5845 6807 8519
1880 3697 4756 5873 6817 8607
1886 3716 4757 5880 6910 8794
1894 3742 4789 5900 7067 8831
1991 3860 4807 6008 7091 8833

# ప్రమాదంలో ఆహార భద్రత

>> అవసరాలపై మోడి సర్కార్‌కు దీర్ఘకాలిక ప్రణాళిక కరువైందన్న సంగతి ప్రస్తుత సంక్షోభంలో తేలిపోయిందాన్నరు. దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమంపై కనీస అవగాహన, ఆలోచన, ప్రణాళిక లేని మందబుద్ది బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఉండటం ప్రజల దురదృష్టమన్నారు. తెలంగాణ ప్రజలకు నూకల తినిపించడం అలవాటు చేయాలని అవమానించిన పీయూష్‌గోయల్ ఇప్పుడు నూకల ఎగమతులను నిషేదించి వాటిని తింటారేమో అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంగా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలే అయినప్పటికీ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఏ రాష్ట్రం కూడా అందుకోని విధంగా ప్రగతి పథంలో దూసుకుపోతున్న తెలంగాణని న్యాయంగా దక్కాల్సి న చేయూత మోడి సర్కార్ నుంచి అందడం లేదన్నారు. నీళ్ల విషయంలో అరగోస పడ్డ తెలంగాణ రైతాంగ దశ మార్చడానికి ముఖ్యమంత్రి కెసిఆర్, ఎంతో శ్రమ కోర్చి సాగునీటి ప్రాజెక్టులను రికార్డు సమయంలో పూర్తిచేశారన్నారు. ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి విప్లవాత్మక పథకాలతో తెలంగాణలో లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. పుట్ల కొద్ది ధాన్యం పండించి దేశానికే అన్నం పెట్టే స్థాయికి అన్నపూర్ణగా తెలంగాణ ఎదిగిందన్నారు. అయితే యాసంగిలో బాయిల్డ్ రైస్ తీసుకోమంటూ మోడి సర్కార్ కొర్రీలు పెట్టడంతో తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. రైతులను వరి వేయనీయకుండా ఇతర పంటల వైపు మళ్లించాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తీసుకుని వచ్చిందన్నారు. ఫలితంగా వానాకాలం సీజన్‌తో పోల్చితే ఈ సారి సీజన్‌లో దేశ వ్యాప్తంగా 95లక్షల ఎకరాల్లో వరిసాగు తగ్గిందన్నారు. రానున్న రోజుల్లో ఇది కోటి ఎకరాలు దాటే అవకాశం ఉందన్నారు. దీంతో దేశ వ్యాప్తంగా 12-15 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి తగ్గిపోయే అవకాశం ఉందన్నారు.

దేశానికి ఒక సమగ్ర ఆహార ధాన్యాల సేకరణ విధానం లేకపోవడం మోడి ప్రభుత్వ వైఫల్యం అంటూ విమర్శించారు. 140 కోట్లు ఉన్న జనాభాకి దేశానికి ఆహార భద్రత లేని పరిస్థితి ఉండటం బిజెపి ప్రభుత్వ హ్రస్వ దృష్టికిని సూచిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలు మార్చుకుని ప్రజల సంక్షేమం, ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ వ్యవసాయ రంగం, ఆహార అవసరాలపై ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించాలన్నారు. ఇందుకోసం వన్ నేషన్, వన్ ప్రోక్యూర్‌మెంట్ విధానాన్ని రూపొందించాలన్నారు. ఈ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎప్పటి నుంచో కోరుతుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్ర ధాన్యం సేకరణ విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని అమలు చేయకుండా దేశ రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతుందన్నారు. పండిన ధాన్యాన్ని సేకరించకుండా కేవలం రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వడంతోనే ఈ రోజు ఆహార కొరత ముంగిట్లో దేశం నిలిచిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం నప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి ఎలాంటి వివక్షకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భారీగా ధాన్యం పండిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాల నుంచి పూర్తిస్థాయి ధాన్యాన్ని సేకరించి దేశ ప్రజల ఆహార భద్రతను ధోకా లేకుండా చూడాలని పీయూష్‌గోయల్‌ను డిమాండ్ చేశారు.

# పెళ్లికి నిరాకరించిందని ప్రేయసిని చంపేశాడు..

>> పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ దొరకక పోవడంతో శ్రీశైలంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదులో వివరించారు. దీంతో పోలీసులు ఈ నెల 7న రాత్రి మానాజిపేట గ్రామానికి చేరుకుని శ్రీశైలంను సాయిప్రియ గురించి అడుగగా ఆమె వచ్చింది తిరిగి వెళ్లి పోయిందని సమాధానం చెప్పడంతో పోలీసులు వెనుదిరిగారు. ఎక్కడ తిరిగినా ఆచూకీ దొరకక పోవడంతో పోలీసులు తమదైన స్టైల్ విచారణ జరపగా సాయిప్రియను తానే హత్యచేసి పూడ్చివేశానని హత్య విషయాన్ని అంగీకరించారు.

విచారణలో 'ఐదవ తేదీన భూత్‌పూర్‌కు వచ్చిన సాయిప్రియను మోటార్‌సైకిల్ పై తీసుకుని మూసాపేట మండలంలోని కందూరు గ్రామ సమీపం నుండి మానాజిపేట మబ్బు గుట్ట వద్దకు తీసుకెళ్లానని, అక్కడ తనను వివాహం చేసుకోవాల్సిందిగా సాయిప్రియను మరోసారి శ్రీశైలం మరో సారి కోరగా అందుకు ఆమె నిరాకరించిందని' తెలిపారు. దీంతో కోపం కట్టలు తెంచుకుని ఆమె చున్నీ తీసుకుని గొంతుకు ఉరి వేసి చంపివేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ విషయాన్ని శ్రీశైలం తన బంధువు శివకు చెప్పడంతో అదే రోజు రాత్రి అక్కడికి చేరుకుని మృత దేహాన్ని కెఎల్ఐ కాలువకు సమీపంలో గోతి తీసి పాతి పెట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో వివరాలను సేకరించిన పోలీసులు అధికారుల సహాయంతో శుక్రవారం నాడు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని హైదరాబాద్‌కు తీసుకు వచ్చారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# రెండో రోజున సాగిన గణేశ నిమజ్జనం

>> రహదారుల నుంచి ప్రధాన ఊరేగింపులో కలుస్తూ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతుంటాయి. ఇందుకోసం ట్యాంక్‌బండ్ చుట్టూ గ ల మూడు మార్గాలలో 30కి పైగా భారీ క్రేన్లను ఏర్పాటు చేయగా వీటిద్వారా ఎక్కడా ఆలస్యం కాకుండా వేగంగా నిమజ్జనం చేశారు. ఇక ఈ ఏడాది గణేష్ విగ్రహాల రద్దీ గత ఏడాదికన్నా ఎక్కువగానే వుండడం గమనార్హం. ప్రధాన మార్గంలో సాగిన శోభాయాత్ర, వీటికి అనుసంధానంగా వున్న సమాంతర మార్గాలలో కూడా శనివార ం ఉదయం వరకు విగ్రహాల తరలింపు కొనసాగింది. ఇక ట్యాంక్‌బండ్ వద్ద శనివారం రాత్రి వరకు విగ్రహాల తరలింపు సాగుతూనే వుంది. అయితే విగ్రహాల తరలింపు కోసం ట్యాంక్‌బండ్ వద్ద సాధారణ ట్రాఫిక్‌ను ఆపకపోవడం వాహనదారులకు కొంతమేర ఊరటనిచ్చిందని చెప్పాలి.



రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో శనివారం తనోట్ మాతా మందిర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# సహకార వ్యవస్థలో సంస్కరణలు: ఏపి సిఎం జగన్

**విజయవాడ.సెప్టెంబరు10ప్రభాతవార్తప్రతినిధి:**గ్రామీణ ఆర్ధిక వ్యవస్థలో సహకార సంఘాలు కీలకంగా మారనున్నాయి.గ్రామాల్లో స్థిరమైన వాణిజ్య వ్యవస్థగాను రూపొందించే దిశలో ప్రభుత్వ కార్యచరణ చేపట్టింది.సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలను తీర్చిదిద్దుతుంది.సమాచార,పౌరసంబంధాలు,సహకార శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి గ్రామీణ వ్యవస్థలో సహకార బ్యాంకింగ్ రంగాన్ని పటిష్టంగా రూపొందించాలని ఏపీ సీఎం జగన్ అధికార యంత్రాంగానికి కీలకాదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో ఆయన దాదాపు మూసివేత దిశకు చేరుకున్న కొన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు పూర్వవైభవం తీసుకుని రావాలని సీఎం జగన్ ఆదేశించారు గ్రామాల్లో సహకార పరపతి సంఘాలను బలోపేతం చేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆప్కాబ్ పరిధిలో శక్తివంతంగా ఉన్న జిల్లా సహకారబ్యాంకులతో పాటుగా,దాదాపుగా నిర్వీర్యమవుతున్న బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని రావాల్సి వుంది.గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార బ్యాంకుల్లో అనువ్యాంగా సాంకేతిక వ్యవస్థ వినియోగం పెరగాలన్నారు.ఈ వ్యవస్థను సునాయాసంగా వినియోగించుకునే దిశలో రైతులకు అవగాహన కలిగించాలనా న్నరు.సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్,డీసీసీబీలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.గతంలో అధికారులు అందించిన నివేదికలను అనుసరించి 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని 49శాతం మండలాలకు డీసీసీబీ బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని గుర్తించామన్నారు.అధికారులు ఈ నివేదికలకు అనుగుణంగా ఎటువంటి చర్యలు తీసుకున్నది,తాజా పరిస్థితులపై కచ్చితమైన ప్రగతి నివేదికలు కావాలనా ఒనరు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప ్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేసో ్తందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు.పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు.ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.రా ష్ట్రంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టంగా రూపుదిద్దే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కార్యరంగాన్ని సిద్ధం చేసింది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన జీవనాన్ని అందించడం ద్వారా మంచి ఫలితాలను సాధించాలని భావిస్తోంది నష్టాల్లో ఉన్న పలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టింది. సహకార బ్యాంకింగ్ వ్యవస్థను గ్రామీణ వ్యవసాయరంగానికే పరిమితం కాకుండా,స్థిరమైన.నికర లాభాలతో కూడిన వాణిజ వ్యవ్యవస్థగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక మార్ ్గదర్శకాలు చేసారు,ఆ దిశలో వారిని సన్నద్ధం చేస్తున్నారు.గ్రామీణ ఆర్ధిక లావాదేవిల్లో వాణిజ్యబ్యాంకులకు దీటుగా పనిచేసిన సహకారబ్యాంకులు ప్రస్తుతం ఎందుకు నష్టాల బాటలో ఉన్నాయనే అంశంపై సమ గ్ర విశ్లేషణ జరగాలన్నారు.

## వారం - వర్జ్యం

11-9-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
పాడ్యమి మ.1-56; పూర్వాభాద్ర ఉ.9-07
వర్జ్యం రా.7-00 ల 8-33
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. అనుకోని ధన లాభం.

**మిథునం:** వృధా ఖర్చులుంటాయి. ఊహించని సమాచారం తెలుస్తుంది.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి/ స్థాన చలన సూచనలున్నాయి. గృహ ప్రాప్తి.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల:** క్రయ-విక్రయాలు లాభదాయకం. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక చింతన అలవడు తుంది. విద్యార్థులకు శుభ యోగం.

**ధనుస్సు:** కళాకారులకు బాగుంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. మొండి బకాయిలు తీరుస్తారు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహి స్తారు. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 106

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు10:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 106కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,853పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంట లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజు లో 9662మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,81, 447 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,854 మంది కోలుకోగా (99.40శాతం)శనివారం 151 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 888కు చేరింది.శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 55కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# జాతీయ పార్టీ పేర్లు

>> బిజెపి పాలనలో దేశం నాశనమైపో యిందని ఆయన మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో ప్రత్యామ్నా యం అవసరమని చాలా కాలంగా చెపుతున్న కెసిఆర్ చివరకు జాతీయ పార్టీని స్థాపించ డానికి సిద్ధమయ్యారు. జాతీయ పార్టీకి సంబంధించి అధికార ప్రకటనకు కౌంట్ డౌన్ కూడా ప్రారంభమైంది. మరోవైపు జాతీయ పార్టీకి మూడు పేర్లను కెసిఆర్ పరిశీలిస్తున్న ట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. భారత రాష్ట్ర సమితి,భారత నిర్మాణ సమితి,భారత ప్రజా సమితి పేర్లను ఆయన పరిశీలిస్తున్నారు. వీటిలో ఒక పేరును ఆయన ఖరారు చేయను న్నారు. జాతీయ రాజకీయాల్లో భాగంగా ఇటీ వలే బిహార్‌కు వెళ్లిన సిఎం నితీశ్‌కుమార్, డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్‌లను ఆయన కలిసిన సంగతి తెలిసిందే. మరోవైపు, కెసిఆర్‌ను కలిసేందుకు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ఆదివారంనాడు హైదరాబాద్‌కు వస్తున్నారు.

# కింగ్ ఛార్లెస్-3

>> ఛార్లెస్‌ను రాజుగా ప్రకటించింది. ప్రిన్స్ ఛార్లెస్ పిలిప్ ఆర్థర్ జార్జి ఇకపైనుంచి బ్రిటన్ సార్వభౌమ రాజుగా వ్యవహరిస్తారని కింగ్ ఛార్లెస్3గా కొనసాగుతారని ప్యాలెస్ అధికారి ప్రకటించారు.

ఆ భగవంతుడు రాజును రక్షించుగాక అని చదవడంతో అక్కడ ఉన్న ప్రతినిధులు, కౌన్సిలర్లు అందరూ కూడా భగవంతుడు రాజును కాపాడుగాక అంటూ గౌరవంగా ప్రవచించారు. ఛార్లెస్ సింహాసనం అధిష్టఇంచిన అంశాన్ని బహిరంగంగా బకింగ్‌హామ్ ప్యాలెస్ బాల్కనీనుంచి ప్రకటించారు.



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిలో ఆమె విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు, తదితరులు



ఐలమ్మ విగ్రహంవద్ద నివాళులు అర్పిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



వేలంలో అత్యధిక ధర రూ.45,99,999లు పలికిన ఆల్వాల్‌లోని శ్రీలక్ష్మిగణపతి లడ్డూ

# బ్రిటీష్ రాణి మృతికి నేడు తెలంగాణలో సంతాప దినం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు10:** బ్రిటీష్ రాణి క్వీన్ ఎలిజబెత్-2 అస్తమయం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు సంతాప దినాలను పాటిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఎలిజబెత్ రాణి గౌరవార్థం ఒక రోజు సంతాప దినాన్ని పాటించాలని నిర్ణయించింది. బ్రిటీష్ రాణి మరణం నేపథ్యంలో ఈనెల 11న సంతాపదినంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా ఆదివారంనాడు సంతాప దినాన్ని పాటించనున్నట్లు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వకార్యాలయాల్లో జాతీయ పతాకాన్నిసగం వరకు కిందకు దించాలని ఆదేశించారు.ఆదివారం ఎలాంటి వేడుకలను నిర్వహించకూడదని ఆదేశాలను జారీ చేశారు.

# ఆటిజం నివారణలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం

## వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌తో పిన్నాకిల్ బ్లూమ్స్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ప్రపంచానికి పెను సవాలుగా మారిన ఆటిజం నివారణలో ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు పిన్నాకిల్ బ్లూమ్స్ ప్రతినిధి బృందం స్పష్టం చేసింది. 100 సెంటర్ల ద్వారా 18 లక్షలకు పైగా బాధితుల్ని 97 శాతం రిజల్ట్స్‌తో థెరపీలను అందిస్తున్నట్టు ప్రతినిధి బృందం హార్వేస్ట్ ఆఫీసర్ శివ సతీష్ వేముల, ఎగ్జిక్యూటీవ్ అడ్వైజర్ జయవీర్, మూసారెడ్డి, ఎం మహేశ్వరి తదితరులు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు శనివారం మంత్రి నివాసంలో కలిసి వివరించారు. ఈ సందర్భంగా ఆటిజం నివారణకు సంస్థ చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. గతంలో 10వేల మందికి ఒకరు ఆటిజంతో బాధపడుతుంటే.. ప్రస్తుతం 32 మందిలో ఒకరు సెన్సోరియల్ డిజార్డర్స్‌తో ఇబ్బందులు పడుతున్నారని సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. వీరికి సంపూర్ణ చికిత్స లేకున్నా.. ఎన్నో శాస్త్రీయ అధ్యయనాలతో సైంటిఫిక్ థెరపీలను రూపొందించిన పిన్నాకిల్ బ్లూమ్స్ 100కు పైగా సెంటర్ల ద్వారా నిష్ణాతులైన శిక్షకులతో దాదాపు 18 లక్షల మందికి 1:1 మెథడ్లో 97 శాతం ఖచ్చితత్వంతో నివారణ కల్పించిందని సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. చిన్న వయస్సులో సమస్యను గుర్తించి చికిత్సను అందించడంత ద్వారా గణనీయమైన మార్పు కనిపిస్తుందన్నారు. అలాగే సేవా ఫౌండేషన్ పేరుతో ఎంతో మందికి ఉచితంగా ఓటీ, బీటీ, ఎస్‌టీ వంటి ఆటిజం సర్వీసులను అందిస్తుందని.. భవిష్యత్‌లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి ఆటిజంపైపోరు సలపడానికి మంత్రికి ప్రణాళిక్ను వివరించారు. సమాజానికి మంచి చేస్తున్న పిన్నాకిల్ బ్లూమ్స్ నెట్‌వర్క్ ప్రతిపాదనలపై మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించారని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మునుగోడు కాంగ్రెస్‌దే

## మండలాల వారీగా ఇంఛార్జీలు: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** బిజెపికి ఓటు అడిగే హక్కులేదని, టిఆర్ఎస్ పార్టీని ఉరివేసిన తప్పులేదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి శనివారం గాంధీ భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడులో అనుసరించాల్సిన తీరుపై చర్చించారు. అనంతరం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి బోసురాజు, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, సీనియర్ నేతలు మాజీ మంత్రి బలరాంనాయక్, మల్లు రవి, ఆర్. దామో దరరెడ్డి, చెరుకు సుధాకర్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సేవలను పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ గుర్తుంచుకున్నా రన్నారు. అందుకే ఆయన కూతురు స్రవంతిని మునుగోడు అభ్యర్థిగా ఎంపిక చేశారన్నారు. అన్ని పార్టీల కంటే ముందు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించిం దన్నారు. అభ్యర్థులను ప్రకటించుకోలేని స్థితిలో టిఆర్ఎస్, బిజెపిలు ఉన్నాయన్నారు. భయంతోనే ఆ పార్టీఉ అభ్యర్థులను ప్రకటించడంలో వెనకా డుతున్నాయన్నారు నియోజకవర్గంలో మండలాల వారీగా సీనియర్ నేతల బాధ్యతలు అప్పగించామన్నారు. నారాయణపూర్ బాధ్యతలు నేను తీసుకుంటానన్నారు. ముఖ్యనాయకులందరినీ నియోజకవర్గంలో ప్రచారానికి ఉపయోగించుకోవాలని నిర్ణయించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళాతాం అన్నారు. సెప్టెంబరు 18 నుంచి ప్రణాళిక బద్ధంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు.

బిజెపికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలన్నారు. గుజరాత్‌కు బులెట్ ట్రైన్ ఇచ్చుకున్నారు, కానీ హైదరాబాద్‌కు ఇవ్వలేదన్నారు. బిజెపికి ఓటు అడిగే హక్కులేదన్నారు. గిరిజనుల భూములను ప్రభుత్వం గుంజుకుందన్నారు. నిరుద్యోగుల చావుకు టిఆర్ఎస్ కారణం అన్నారు. రాష్ట్ర శవాల కుప్పలుగా మారడానికి కెసిఆర్ కారణం అన్నారు. మునుగోడులో ఆరెండు పార్టీలకు బుద్ధి చెప్పడానికి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఒక్క దెబ్బకు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. కమ్యునిస్టులు ఆత్మప్రబోధానుసారం కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. టికెట్ ఆశించిన కృష్ణారెడ్డి, పల్లెరవి, కైలాష్‌లకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కెసిఆర్ కుటుంబం నిర్వహిస్తున్న శాఖలు దిక్కు మాలిన పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యంలో చేస్తున్నారన్నారు. బిజెపితో కలిసి ఉన్న పార్టీలను ఇప్పటి వరకు కెసిఆర్ కలవడన్నారు. బిజెపిని బలహీనపరచదు అన్నారు. యుపిఏ భాగస్వాములను చీల్చి పరోక్షంగా బిజెపి బలం పెంచుకోవాలనుకుంటుందన్నారు. కెసిఆర్ చంద్రమండలంలో కూడా పార్టీ పెట్టుకోవచ్చునని, కెసిఆర్ పక్కనున్న జగన్‌ను కలవడని, కెసిఆర్ రద్దయిన వెయ్యి రూపాయల లాంటి వాడు అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు టిఆర్ఎస్, బిజెపి కలిసి డ్రామాలు ఆడుతున్నాయన్నారు.

లిక్కర్ స్కాంపై బిజెపి బుద్ధి లేని ప్రచారం చేస్తుందన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు పదేపదే ఈ అంవంపై మాట్లాడుతున్నారన్నారు. సూదిన సృజన్ ఎవరితో కలిసి విచారణ చేస్తున్నారో విచారణ చేయాలన్నారు. ఆయనకు ఎవరితో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయో తీయాలన్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా విచారణకు తాను సిద్ధమాన్నరు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత ఇల్లు ఇప్పటి వరకు సోదా చేయలేదన్నారు.

| సం. | మండలం | ఇంచార్జ్ |
|---|---|---|
| 1. | నారపల్లి | దామోదర రాజనర్సింహ |
| 2. | చౌటప్పల్ | ఉత్తమ్‌కుమార్‌రెడ్డి |
| 3. | మునుగోడు | భట్టి విక్రమార్క |
| 4. | మర్రిగూడ | శ్రీధర్‌బాబు |
| 5. | చెండూర్ | షబ్బీర్ అలీ |
| 6. | చౌటప్పల్ | వి.హనుమంతరావు |
| 7. | నారాయణపూర్ | రేవంత్‌రెడ్డి |
| 8. | చౌటప్పల్ మున్సిపాలిటీ | గీతారెడ్డి |

# ఇక అన్ని డిగ్రీలు సమానమే

## పబ్లిక్ నోటీస్ జారీ చేసిన యూజీసీ

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** దేశంలో ఇకపై ఓపెన్, డిస్టెన్స్, ఆన్‌లైన్ డిగ్రీలు కూడా సమానమేనని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించి యూజీసీ పబ్లిక్ నోటీస్ జారీ చేసింది. యూజీసీలోని రెగ్యులేషన్ 22 ప్రకారం ఓపెన్, డిస్టెన్స్ ద్వారా చేసిన డిగ్రీ, పీజీ కోర్సులతోపాటు ఆన్‌లైన్ ద్వారా చేసిన డిగ్రీ, పీజీ కోర్సులకు కూడా సాధారణ డిగ్రీ కోర్సులతో సమానంగానే భావించనున్నట్టు యూజీసీ ప్రకటించింది. యూజీసీచే గుర్తింపు పొందిన ఉన్నత విద్యా సంస్థల నుంచి పొందిన ఓపెన్, డిస్టెన్స్, ఆన్ఐన్ డిగ్రీ, పీజీ, పీజీ డిప్లమా కోర్సులను కూడా సాధారణ డిగ్రీ కోర్సులతో సమానమైనవేనని యూజీసీ పబ్లిక్ నోటీస్ ద్వారా ప్రకటించింది.

# అనురాగ్ వర్సిటీ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో చీరతో ఉరి వేసుకొని ఓవిద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన ధర్మపురి అనే వ్యక్తి కూతురు పబ్బుషాలిని (21) శుక్రవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా 100 డయల్ ద్వారా ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ జోడిమెట్ల కార్తీకేయ ఎన్ క్లేవ్ 3-డి/109ఇంట్లో శాలిని స్నేహితురాళ్లతో కలిసి అద్దెకు ఉంటూ వెంకటాపూర్ లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్నది. స్నేహితురాళ్ల మధ్య గొడవ జరగడంతోనే శాలిని తీవ్ర మనస్థాపం చెంది ఉరి వేసుకొని ఆత్మహత్యకుపాల్పడినట్లు తెలుస్తోంది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రబాబు తెలిపారు.

# రెండో రోజుకు చేరుకున్న సింగరేణి సమ్మె

## సమస్యలు పరిష్కరించేంత వరకూ విరమించం: జెఎసి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తలపెట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను పరిష్కరించేంత వరకూ సమ్మెను విరమింప చేసేది లేదని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు స్పష్టం చేస్తున్నారు. విధులు బహిష్కరించిన కాంట్రాక్టు కార్మికులు ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తూ తమ నిరసన, ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారు. సింగరేణి పరిధిలోని మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్ ప్రాంతాలోలన 24 డిపార్టు మెంట్లకు చెందిన 8 వేల మంది కార్మికులు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. శ్రీరామకృష్ణాపూర్‌లోని సింగరేణి సివిల్ కార్యాలయం నుండి వారాంతపు సంతలోని అంబేద్కర్ విగ్రహం వరకూ, మందమర్రిలోని సింగరేణి హైస్కూలు గ్రౌండ్‌నుండి ర్యాలీలు నిర్వహించి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. బెల్లంపల్లిలో సిం గరేణి సివిక్ కార్యాలయం ముందు సింగరేణి యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సమ్మెలో సింగరేణివ్యాప్తంగా దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొంటున్నారు. హైపవర్ కమిటీ వేతనాల ఎరియర్స్‌ను చెల్లించా లని, సంస్థ లాభాల్లో కాంట్రాక్టుకార్మికులకు బోనస్‌ఇవ్వాలని, సమానపనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని, కాంట్రాక్టుకార్మికులను పర్మినెంట్ చేయాలని, వీటిని పరిష్కరించేంతవరకూ సమ్మెను విరమించబోమని జెఎసి నేతలు స్పష్టం చేశారు.

# ఎపికి విద్యుత్ బకాయిలు చెల్లించాల్సిందే

## విద్యుత్ రాయితీలు ఇచ్చుకునే స్వేచ్ఛ రాష్ట్రాలదే

## సాగు మోటార్లకు మీటర్ల ఒత్తిడిలో నిజం లేదు

## స్పష్టం చేసిన కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిలను తెలంగాణ చెల్లించాల్సిందేనని కేంద్ర విద్యుత్, ఇంధన వనరుల శాఖ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు బాకీ ఉన్న 12,970 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉందన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర విద్యుత్ శాఖ ఉత్తర్వుల ప్రకారం సరఫరా చేసిన విద్యుత్ అంశమే తమ పరిధిలోకి వస్తుందని చెప్పారు. విభజన తర్వాత తెలంగాణకు విద్యుత్ సరఫరా చేయబోమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పట్లోనే చెప్పిందని వివరించారు. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన చార్జీలను చెల్లించమని తెలంగాణను ఆదేశించే హక్కు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని నిబంధనల ప్రకారం కేంద్రానికి ఉందని తేల్చిచెప్పారు. తెలంగాణ తప్పనిసరిగా విద్యుత్ బకాయిలను చెల్లించక తప్పదని పేర్కొన్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ చట్ట సవరణ బిల్లుతో రైతాంగానికి ఎలాంటి నష్టం ఉండదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ సవరణ బిల్లులో రైతుకు వ్యతిరేకంగా ఒక్క పదం కూడా లేదని వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ విషయంలో ఎన్ని రాయితీలు అయినా ఇచ్చుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. ఏ వర్గాలకు ఎంతెంత రాయితీని ఇచ్చుకోవాలనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకుంటాయని, అందులో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి చేస్తోందంటూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవని ఖండించారు. మీటర్లు పెట్టాలనే దానిపై ఎవరి వత్తిళ్లు ఏ రాష్ట్రంపైనా ఉండవని పునరుద్ఘాటించారు. బాధ్య లేని రాజకీయ నాయకులంతా అధికారంలోకి రావడానికి ఉచితాలను ప్రకటిస్తున్నారని కేంద్ర మంత్రి ఆర్కే విమర్శించారు.

# నేటి నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

## ముగ్ధూమ్ మొహిద్దీన్ విగ్రహానికి పూలమాలతో ప్రారంభం

## 17న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

## గవర్నర్ తన పరిధికి మించి వ్యవహరిస్తున్నారు

## సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నేటి నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఉత్సవాల ప్రారంభ సూచికగా ట్యాంక్‌బండ్‌పై గల ముగ్ధూమ్ మొహిద్దీన్ విగ్రహానికి పూలమాల వేసి వారోత్సవాలను ప్రారంభించనున్నట్టు చెప్పారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా 17న నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్టు స్పష్టం చేశారు. రాష్ట్ర గవర్నర్ తన పరిధికి మించి వ్యవహారిస్తారని.. ఇది సరైంది కాదన్నారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్ పాషాతోపాటు రాష్ట్ర నాయకులు పశ్యపద్మ, బాలమల్లేష్, ఈటీ నర్సింహ్, బాల నర్సింహతో కలిసి కూనంనేని శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలో గవర్నర్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తన పరిధికి మించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ ఎంతమేరకు ఉండాలో అంత మేరకే ఉండాలన్నారు. గవర్నర్ వ్యవస్థ ప్రజలకు ఉపయోగం లేనిదన్నారు. సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా పాటించాలని గవర్నర్ తమిళిసై అనడాన్ని కూనంనేని తప్పుపట్టారు. విమోచనమా? విలీనమా? అనే అంశం గవర్నర్‌కు ఎందుకని ప్రశ్నించారు. గవర్నర్ తనపని తాను చూసుకోవాలని సూచించారు. గవర్నర్ వ్యవస్థ పరిధిలోనే తాను పనిచేయాలన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరిక భూస్వామ్య వ్యవస్థ కొనసాగిందని కూనంనేని గుర్తు చేశారు. అప్పటికే కమ్యూనిస్టుల అధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం గ్రామాల్లో పోరాటాలు చేశారని.. రజాకార్ల అరాచకాలు పరాకాష్టకు చేరుకోవడంతో 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు యోధులు రావి నారాయణరెడ్డి, ముగ్ధూం మొహిద్దీన్, బద్దం ఎల్లారెడ్డిలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని.. 3 వేలకుపైగా గ్రామాలు విముక్తి అయ్యాయని చెప్పారు. 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందన్నారు. చివరకు నిజాం నవాబు 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలోనే సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన సెప్టెంబర్ 11న నుంచి భారత యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం విలీనమైన సెప్టెంబర్ 17 తేదిలను ప్రతి ఏటా కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సెప్టెంబర్ 17పై ఎటువంటి సంబంధంలేని ఆర్ఎస్ఎస్ వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 17ను ముస్లిం రాజు నుంచి విమోచన పొందిన రోజుగా ఆర్ఎస్ఎస్, బీజేపీలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తూ.. మతం రంగు పులుముతున్నాయని కూనంనేని మండిపడ్డారు. అది ముస్లిం వ్యతిరేక పోరాటం కాదని.. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో చాలా మంది ముస్లింలు ఉన్నారని.. పాలించిన రాజు ముస్లిం అయినప్పటికీ గ్రామాల్లో పాలన కొనసాగిన వారిలో 90 శాతం మంది ముస్లింమేతరులేనని చెప్పారు. నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించాలన్నారు. సెప్టెంబర్ 17ను దేశ సమైక్యతా దినోత్సవం అని పేరు పెట్టడ పట్ల కూనంనేని అభ్యంతరం వ్యక్తం చేసిన కూనంనేని సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా నిర్వహించాలన్నారు.

ఐలమ్మకు ఘన నివాళి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా శనివారం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణ హరితహారం అద్భుతం: యుపీ అటవీ మంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు10:** తెలంగాణలో పర్యటిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బృందం తెలంగాణకు హరితహారం పనులను పరిశీలించడంతో పాటు వివిధ జిల్లాల్లో పర్యటించి హరితహారం ఫలాలను స్వయంగా పరిశీలించింది. ఉత్తరప్రదేశ్ అటవీశాఖ మంత్రి అరుణ్‌కుమార్ నేతృత్వంలోని బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి,సిద్దిపేట జిల్లాల్లో పర్యటించారు. అటవీ పునరుద్దరణ,పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ ఫారెస్ట్ పార్క్(కండ్లకోయ ఆక్సీజన్ పార్క్),ఔటర్ రింగ్ రోడ్‌లో పచ్చదనం యూపీ బృందం పరిశీలించింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్,జప్తి సింగాయిపల్లి నర్సరీ,ములుగు నర్సరీ,పల్లె ప్రకృతి వనాలను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ మినిస్టర్ అరుణ్‌కుమార్, తెలంగాణ అటవీశాఖ అధికారులు,పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్,సలహాదారు ఆర్ శోభతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అడవుల పెంపుదల, నర్సరీ,పల్లె ప్రకృతి వనాలు చాలా బాగున్నాయని అన్నారు. పచ్చదనం పెంపుదలలో పంచయతీ,ప్రజలు భాగస్వామయ్యారని పేర్కొన్నారు. అందుకే ఎక్కడ చూసినా పచ్చదనం కనిపిస్తోందన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్కులు,పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి చాలా ప్రశంసనీయమని అన్నారు. పర్యటనలో అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపుదలపై చాలా విషయాలు గ్రహించినట్లు అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆశ,డిఎఫ్‌వో శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆశీస్సులతో మునుగోడు ఎన్నికల్లో..

## యుగతులసీ ఛైర్మన్ శివకుమార్

**తిరుమల, సెప్టెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం మునుగోడులో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో మునుగోడుకు 30హామీల పేరుతో మేనిఫెస్టోను విడుదల చేశారు. యుగ తులసీ ఫౌండేషన్ ఛైర్మన్ ,యుగతులసీ పార్టీ నేత కె.శివకుమార్ అనుచరులతో కలసి శనివారం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శ నంలో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎన్నికల్లో ఆ ప్రాంత ప్రజలకు మా పార్టీ గెలిస్తే అమలుచేయ నున్న మంచి పథకాలు, సమగ్ర అభివృద్ధికి చేపట్టనున్న కార్యాచరణ, గోమాత విశిష్టత గురించి వివరించేలా మేనిఫెస్టోను ఆలయం ముందు విడుదల చేశారు.

# మైకు లాగిన టిఆర్ఎస్ నేతపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు10:** హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం సందర్భంగా అసోం ముఖ్యమంత్రి మాట్లాడు తుండగా మైక్ లాగిన టిఆర్ఎస్ నేత నందకిషోర్ బిలాల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకున్న పోలీసులు ఐపీసీ 352,341 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భగవంతరావుపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనపై 504,352,341 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా,అసోం డిజిపి భాస్కర్ జ్యోతి మహంత తెలంగాణ డిజిపి మహేందర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సిఎం హిమంతకు జరిగిన ఉదంతంపై వాకబు చేశారని డిజీపీ కార్యాలయం తెలిపింది. అస్సాం సిఎం భద్రతకు బాధ్యులైన సంబంధిత పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తలు వాస్తవం కాదని పేర్కొంది. గణేష్ నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్‌కు అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ వచ్చారు. మొంజాహీ మార్కెట్‌లో వేదికపై మాట్లాడుతుండగా స్థానిక టిఆర్ఎస్ నేత నందకిశోర్ స్టేజీ పైకి వచ్చి మైకును లాక్కున్నారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది, ఆ ఘటన జరిగిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని నందకిశోర్‌ను ఆబిడ్స్ పీఎస్‌కు తరలించారు.

**నాపై దాడికి యత్నం...అతిథి దేవోభవ సంస్కృతికి విరుద్ధం: అసోం సిఎం:** గణేశ్ శోభాయాత్రలో హైదరాబాద్‌లోని మొజంజాహీ మార్కెట్ వద్ద జరిగిన ఘటనపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ స్పందించారు. తనపై దాడి చేసేందుకు యత్నించారని, ఒక పార్టీ కార్యకర్తగా ఉండి ఇలా చేయడం సరికాదన్నారు. నిందితుడిపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'నాపై దాడి యత్నం... అతిథి దేవోభవ అనే మన సంస్కృతికి విరుద్ధం' అని హిమంత పేర్కొన్నారు.

# తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిఒడికి

**తిరుమల, సెప్టెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఉత్తరభారత దేశానికి చెందిన కుటుంబంనుంచి బాలుడు తప్పిపోయాడు. తిరుమలలోని ఏఎన్‌సి ప్రాంతంలో ఒంటరిగా తిరుగుతుండటంతో అక్కడి స్వీపర్ లత శనివారం గమనించారు. బాబు విషయాన్ని ఏఎన్‌సి విచారణ కార్యాలయం సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి తెలిపారు. ఈ విషయాన్ని ప్రసార సాధనాల ద్వారా తెలియజేయడంతో తల్లిదండ్రులు బాబు ఆధారాలు చెప్పి, ఫోటో చూపడంతో బాబును సురక్షితంగా అప్పగించారు. బాబుకు మతిస్థిమితం లేదని, బాబుకు జబ్బు నయం కావాలనే తల్లిదండ్రులు వెంకన్న దర్శనానికి వచ్చారని చెప్పారు. బాబును అప్పగించిన టిటిడి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన,ఆదివాసీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సత్యవతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు10:** జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 17న ఆదివాసీ,బంజారా ఆత్మగౌరవ భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమాల నిర్వహణపై మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. గిరిజన,ఆదివాసీ,ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,సభ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఈనెల 17న పీపుల్స్ ప్లాజా నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన,ఆదివాసీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గిరిజన,ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

# విమోచన అమృత మహోత్సవాలకు బిజెపి విస్తృత ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు10:** విమోచన అమృత మహోత్సవాలకు బిజెపి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 17న నిర్వహించే కార్యక్రమాల కోసం 19 కమిటీలను నియమించారు. 8వేల మంది విద్యార్థులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు పరేడ్ గ్రౌండ్స్‌కు తరలించాలన్నది బిజెపి యోచన.పరేడ్ గ్రౌండ్స్‌కు 30వేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. పరేడ్‌లో మహారాష్ట్ర,కర్ణాటక,తెలంగాణ బలగాలు పాల్గొననున్నారు. మహోత్సవాలకు అయ్యే ఖర్చును పూర్తిగా కేంద్రమే భరించనుంది. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన అమృత మహోత్సవాలకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా హాజరు కానున్నారు.

ఫైల్ నెం.CCRT/27015/20/2022/(AKAM) 10.09.2022

**సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ సాంస్కృతిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము**

ప్లాట్ నెం.15A, సెక్టార్-7, ద్వారక, న్యూఢిల్లీ-110075

**ప్రతిపాదనల కొరకు అభ్యర్థన (RFP)**

భారత ప్రభుత్వపు సాంస్కృతిక మంత్రిత్వశాఖ యొక్క స్వయంప్రతిపత్తి గల సంస్థ సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (CCRT), ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా, 15 నుండి 17 సెప్టెంబరు, 2022 వరకు హైదరాబాద్ (తెలంగాణ) యందు హైదరాబాద్ విమోచన దినం నిర్వహణకు సంబంధించి వివిధ ప్రచార కార్యక్రమములను కవర్ చేయుట మరియు మీడియా మేనేజింగ్ కోసం అర్హత గల అడ్వర్టయిజింగ్ మరియు మీడియా మేనేజ్‌మెంట్ సంస్థల నుండి తాజా ప్రతిపాదనలు/బిడ్‌లను ఆహ్వానించుచున్నది. ఆసక్తిగల ఏజెన్సీలు తమ ప్రతిపాదనలను CCRT వెబ్‌సైట్- www,ccrtindia.gov.in యందు సవివరమైన RFP యందు తెలుపబడిన విధంగా 13.09.2022 వరకు తమ ప్రతిపాదనలు/బిడ్‌లను సమర్పించవచ్చును. ప్రతిపాదనలు/బిడ్ (సాంకేతిక మరియు ఆర్థిక)లు సీల్డు కవరు యందు CCRT, న్యూఢిల్లీ వారికి 13.09.2022న ఉ.9.30 గం.లకు ముందుగా చేరునట్లుగా పంపవలెను. ఆలస్యంగా చేరిన బిడ్లు పరిశీలించబడవు.

డైరెక్టరు, CCRT అన్ని ప్రతిపాదనలు/బిడ్‌లను ఏకమొత్తంగా లేదా ఏవేని పార్టులను ఎటువంటి కారణము చూపకుండా అంగీకరించు లేదా తిరస్కరించు అధికారాన్ని కలిగి ఉన్నారు.

ఏదేని సవరణ/చేర్పులు ఉన్నట్లయితే, వాటిని CCRT వెబ్‌సైటు యందు మాత్రమే అప్‌లోడ్ చేయబడును.

డైరెక్టరు, CCRT

# వర్షాలు, ఎండలతో అతలాకుతలం

దేశ వ్యాప్తంగా ఈ ఏడాది భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అతివృష్టి, అనావృష్టి వంటి విభిన్నమైన పరిస్థితులతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షం అనే మాట వింటేనే భయపడే పరిస్థితి నెలకొంది. మరికొన్ని చోట్ల వర్షాలు లేక ప్రజలు, పశువులు అల్లాడుతున్నాయి. దేశంలోని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలతో ఉధృతమైన వరదలతో కకావికలమైపోతున్నాయి. లక్షలాది మంది వరదల కారణంగా నిరాశ్రయులవుతున్నారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజనులో కొన్నిచోట్ల ఎక్కువగాను, మరికొన్నిచోట్ల తక్కువగాను వర్షాలుకురుస్తూ వాతావరణంలో అనూహ్యామైన మార్పులు సంభవిస్తున్నాయి. హఠాత్తుగా కుంభవృష్టి పడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగుళూరు, బొంబాయి వంటినగరాల్లో వర్షాలు అంటేనే ప్రజలు వణికిపోతున్నారు. చాలా ప్రాంతాలు ఒక్క రోజులోనే నీట మునుగుతున్నాయి. హైదరాబాద్‌లో అయితే చిన్నపాటి వర్షం వచ్చినా చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ఈ పరిస్థితుల్లో మరోసారి వర్షాలు పలు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా వివిధ నగరాలు, ప్రాంతాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఇంకొన్ని ప్రాంతాల్లో మబ్బులన్నీ ఆవిరై వర్షాల కోసం ఆకాశం వంక ఎదురుచూస్తున్నారు. వీటి ప్రభావం వ్యవసాయరంగంపై తీవ్రంగా చూపుతోంది. నాట్లు పడక సాగు విస్తీర్ణం తగ్గింది. ఇందువల్ల ప్రధానంగా వరి, గోధుమ వంటి ఆహార ధాన్యాల ఉత్పత్తికి తీవ్రఆటంకం ఏర్పడి వాటికి కొరత ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమైంది. ఈ నేపథ్యంలో గోధుమలు, నూకల ఎగుమతిని కేంద్రం నిలిపివేసింది. ఇక ఆసియా దేశాల పరిస్థితి చూస్తే వందేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో వరదలు విరుచుకుపడుతున్నాయి. ఇంకో వైపు విపరీతమైనవేడి గాలులు జీవనదులను ఆవిరి చేసి నీళ్లనుమాయం చేయడంతోభూమిఅంతటా బీటలువారాయి. ఈ విపరీత ధోరణులకు కారణం వాతావరణంలోని అనూహ్యామార్పులే.

**సిహెచ్ వి వి రఘుబాబు**

జూన్ నెలలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు కొన్ని రాష్ట్రాల్లో అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో దాని ప్రభావం కనపించ లేదు. నైరుతి రుతుపవనాలు ఈ నెలలో తిరోగమనం ప్రారంభిస్తుండగా, ఈశాన్య రుతుపవనాల సీజన్ మొదలు కానుంది. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందే తిరోగమనించే అవకాశాలు ఉన్నాయనేది భారత వాతావరణ శాఖ అంచనా. ఈ నైరుతి రుతుపవనాల సీజనులో ఇప్పటి వరకూ వర్షపాతం భారీ లోటును నమోదు చేసింది. ఇది దీర్ఘకాలిక సగటు కంటే 24శాతం తక్కువ. 12 ఏళ్లలో ఇదే అత్యల్పం కావడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇదే అత్యల్పం. నైరుతి రుతుపవనాల సీజన్ జూన్ 1 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకూ ఉంటుంది. ఈ నేపథ్యంలో జూన్ నెలలో 10 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైనా, తదుపరి జూలై, ఆగస్టు నెలల్లో వరుసగా 7.24 శాతం లోటును నమోదు చేసింది. దేశంలోనే మణిపూర్, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, బీహార్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షపాతంలో భారీ లోటు ఏర్పడింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, మిజోరం, సిక్కిం, ఒడిస్సా, ఉత్తరాఖండ్, పంజాబ్, జమ్మూకశ్మీర్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో లోటు వర్షపాతం ఏర్పడింది. ఫలితంగా నైరుతి రుతుపవనాలలో ఇప్పటివరకూ అత్యధిక అసమాన వర్షపాతం వరి, ఇతర పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో వరిసాగు విస్తీర్ణం 38 లక్షల హెక్టార్లకు తగ్గిందనేది కేంద్ర గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఖరీఫ్ సీజనులోనే భారతదేశంలో ఎక్కువ వరి ఉత్పత్తి అవుతుంది. 80శాతం వరి ఉత్పత్తి ఒక్క ఖరీఫ్ సీజను నుంచే వస్తుంది. అయితే ఈ సీజనులో కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు ప్రజలను ముప్పుతిప్పలు పెడుతుండగా, మరికొన్ని రాష్ట్రాల్లో భారీగా లోటు ఏర్పడి చాలా అధ్వాన్న పరిస్థితులు ఏర్పడటంతో బియ్యం ఉత్పత్తి నష్టం 10 మిలియన్ టన్నులు వరకూ ఉండవచ్చని అంచనా. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో వరినాట్లు 25 లక్షల హెక్టార్లు తక్కువగా పడ్డాయి.

వర్షాల కారణంగా గత ఆరేళ్లుగా దేశంలో పంటల దిగుబడి చాలా బాగుంది. అయితే ప్రస్తుతం ఏర్పడిన వాతావరణ పరిస్థితులు ఈ ఏడాది ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే మే నెలలో ఉష్ణోగ్రతల కారణంగా గోధుమ పంటపై ప్రభావం చూపింది. గోధుమలను ఇతర దేశాలకు ఎగుమతి చేయడాన్ని బ్యాన్ చేసిన కేంద్రం తాజాగా నూకల ఎగుమతులను కూడా నిషేధించింది. మరోపక్క తూర్పు మధ్య, పశ్చిమ మధ్య



బంగాళా ఖాతంలో అల్పపీడనం దేశంలోని వివిధ రాష్ట్రాలను బెంబేలెత్తిస్తోంది. ఐటీ నగరం బెంగుళూరును ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు నగరం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ఒక్కసారిగా కుండపోత వానలు కురవడంతో ఇప్పుడు బెంగుళూరు మహానగరం పరిస్థితి తేరుకోలేని దెబ్బతింది. ప్రశాంతంగా ఉండే మహానగరం ఇప్పుడు భయానక పరిస్థితులు ఏర్పడి ఇది ఐటీ సిటీనేనా అని అందరూ ప్రశ్నించేలా మారిపోయింది. కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు పోటెత్తుతుండటంతో జనజీవనం అతలాకుతలమైంది. గత కొన్ని రోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండడంతో ప్రాణ, ఆస్తినష్టం సంభవించింది. దీనికి తగినట్లుగా వరదలు ముంచెత్తడంతో బెంగుళూరు హోటళ్లలో గదుల టారిఫ్‌లు అమాంతం ఆకాశాన్నంటుతున్నాయి. ఐటీ హబ్‌లో వరదలు, నీటి ఎద్దడి కారణంగా అనేక కుటుంబాలు హోటళ్లకు మకాం మార్చడమే ఈ డిమాండ్‌కు కారణం. అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు నీటి సరఫరా, విద్యుత్ నిలిచిపోవడంతో ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ జలవిలయం నుండి జనం తేరుకునేందుకు మరికొంత కాలం పట్టే అవకాశం ఉంది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇదే సమయంలో దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కూడా అలానే పరిస్థితి ఉంది. వర్షాలతో ట్రాక్‌లపై వరద నీరు చేరడంతో సబర్బన్ రైలు సర్వీసులను సైతం నిలిపివేశారు. భాగ్యనగరం హైదరాబాద్ భారీ వర్షాలతో జలమయం అయింది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరగంట వర్షానికే హైదరాబాద్ మహానగరం అల్లాడుతోంది. రోడ్లపైకి వరద, ఇళ్లలోకి బురద చేరడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో జోరువానలు కురవడంతో రహదారులపైకి వరద నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారుల పైకి వరద నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కారణంగా గణనాథుల నిమజ్జనం తీవ్ర ఆలస్యం అవుతోంది. ఉసాన్మన్ సాగర్, హిమయత్ సాగర్ జంట జలాశయాలకు వరద నీరు భారీగా చేరుతోంది. దీంతో అధికారులు జంట జలాశయాల రెండు గేట్లు ఎత్తి వరద నీటిని మూసీలోకి వదులుతున్నారు. నైరుతి రుతుపవన కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో సాధారణం కంటే మించి 46 శాతం వర్షపాతం ఎక్కువగా రికార్డయింది. రాష్ట్ర సగటుజూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ 638.2మిల్లీ మీటర్ల వర్షపాతానికి గాను 929.8 మిల్లీ మీటర్లు కురిసింది. రాష్ట్రంలోని ఏ జిల్లాల్లోనూ లోటు వర్షపాతం నమోదు కాకపోవడం విశేషం. అత్యధికంగా నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో అత్యధికంగా వర్షపాతం రికార్డయింది. వీటిలో నారాయణ్‌పేట్‌లో సాధారణం మించి 78శాతం అత్యధికవర్షం కురిసింది. రాష్ట్రంలోని ఒకే ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం సాధారణ వర్షపాతం నమోదుకాగా, మిగిలిన 25జిల్లాల్లో సాధారణంమించి వర్షాలు కురిశాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఎక్కువ ప్రాంతాల్లో సంతృప్తికరంగా వర్షాలు కురిసినా, కొన్నిచోట్ల వర్షాభావం నెలకొంది. రాయలసీమలో కొన్నిచోట్ల అతివృష్టి, మరికొన్నిచోట్ల అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరకోస్తాలో కూడా ఎక్కువ ప్రాంతాల్లో వర్షాభావంనెలకొంది. ఈ నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా 306.1 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 429.5 మిల్లీమీటర్లు నమోదైంది. అయితే కృష్ణా, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లోమాత్రం సాధారణం కంటే 3 నుండి 8శాతం లోటు వర్షపాతం నెలకొంది. మొత్తం 679మండలాలకు 108 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం రికార్డయిం ది. 173 మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ, 328 మండ లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మరో 70 మండలాల్లో అతివృష్టి ప్రభావంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నెలకొంది. ●

# ఎదురీత!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

కదలిక మొదలయింది. కాంగ్రెస్ దానికి పెట్టిన పేరు 'భారత్ జోడో'. రాహుల్ గాంధీ నాయకత్వంలో జరుగుతున్న సుదీర్ఘపాదయాత్ర. కన్యాకుమారిలో ప్రారంభమై, 12 రాష్ట్రాలలో కొనసాగి, చివరగా జమ్ము-కాశ్మీర్‌లో పూర్తవుతుంది. వచ్చే జనవరి 30గాంధీ వర్ధంతి రోజున యాత్రను ముగించాలన్నది కాంగ్రెస్ ప్రణాళిక. 150 రోజుల పాటు, 3,750 కిలోమీటర్ల మేర రాహుల్ ఈ పాదయాత్ర చేస్తారన్నమాట. మొత్తం యాత్ర పొడవునా వచ్చేవారు కొందరైతే, ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రంలో యాత్రలో చేరేవారు మరికొందరు. ఇలా ఒక పెద్ద పరివారమే యాత్ర పొడవునా సాగుతూ వెళ్తుంది. పార్టీ ప్రాభవం దాదాపు పతనావస్థకు చేరుకున్న దశలో తిరిగి ఎంతో కొంత పరిస్థితిని మెరుగుపరచడానికి కాంగ్రెస్ ఈ కార్యక్రమం చేపట్టినట్లుగా కనిపిస్తుంది. వచ్చేలోక్‌సభ ఎన్నికలకు పార్టీ సమాయత్తం కావాలంటే, అందుకు కనిపించిన ఆయుధం ఈ పాదయాత్ర అనుకోవచ్చు. నిర్ణీతకాలానికి ఎన్నికలు జరుగుతాయనుకుంటే, 2024ఎన్నికలకు ఇంకా దాదాపు 20 నెలల వ్యవధి ఉంది. ఈయాత్ర సాగేది ఓ ఐదునెలలు మాత్రమే. అంటే ఆ తర్వాత ఇంకా15నెలల వ్యవధి ఉంటుంది. ఆమధ్యలో మరో కార్యక్రమంఏదైనా చేపడతారా, లేక ఈ కార్యక్రమం ఫలితాల కోసం ఎదురుచూస్తారా అనేది ఇంకా తేలవలసి ఉంది. ఏదిఏమైనా జనంలోకి వెళ్లే కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టడమే ఆ పార్టీలో ఓ పెద్ద పరిణామంగా చెప్పవచ్చు. గతవారం ఏడవ తేదీన తమిళనాడులోని శ్రీ పెరంబుదూరులో గల రాజీవ్‌గాంధీ స్మారకం వద్ద తొలుత నివాళులు అర్పించి కన్యాకుమారిలో యాత్రకు శ్రీకారం చుట్టారు రాహుల్‌గాంధీ. సాధారణంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా అనడంనానుడి. కానీ రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా అంటూ కొత్త వరుస చేపట్టారు. ఇందులో ఏమైనాప్రత్యేకత ఉన్నదా? అనేది పరిశీలించవలసి ఉంది. కాంగ్రెస్‌కు మొదటి నుంచి సొంతరాష్ట్రంగా భావించే ఉత్తరప్రదేశ్‌ను కాదని, అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌నూ వదిలేసి తమిళనాడులోని దేశం కొస అయిన కన్యాకుమారి నుంచే ఎందుకు రాహుల్ ఈ యాత్ర ప్రారంభించారన్నది పరిశీలిస్తే కాంగ్రెస్ వ్యూహం అర్థమవుతుంది. ప్రత్యర్థి అయిన అధికార బిజెపి బలహీనంగా ఉన్నది దక్షిణాదిలో గనుక అక్కడ బలపడితే తేలికగా సీట్ల సంఖ్య పెంచుకోవచ్చన్నది కాంగ్రెస్ ఆలోచన అయి ఉండవచ్చు. యాత్ర దక్షిణాదినుంచి ప్రారంభిస్తే, పరిస్థితులు అనుకూలంగా మారవచ్చని కూడా ఆ పార్టీ నేతలు భావించి ఉండవచ్చు. గతంలో చాలా పట్టు ఉన్నదక్షిణాదిలో, కాంగ్రెస్ చాలా బలహీనపడింది. ఒక్కరాష్ట్రంలోను అధికారంలో లేకపోగా, సీట్ల సంఖ్య కూడా బాగా తగ్గిపోయింది. తమిళనాట డిఎంకె మిత్రపక్షంగా ఉండడంవల్ల పరిస్థితి కొంత ఆశాజనకంగాఉన్నా, మిగిలిన నాలుగు రాష్ట్రాలలో కర్ణాటక మినహా పరిస్థితి చాలా విచారకరంగానే కనిపిస్తుంది. అందుకే పాదయాత్ర ప్రారంభానికి రాహుల్ తమిళనాడును ఎంచుకొని ఉండవచ్చు.



రాహుల్‌గాంధీ

అధికార డిఎంకె కాంగ్రెస్‌కు ఎప్పుడూ అనుకూలమే గనుక, లోక్‌సభ ఎన్నికలకు కొత్త ఫ్రంట్ ఏర్పడితే డిఎంకె, కాంగ్రెస్ ప్రధానపాత్ర వహించడానికి కూడా పనికివచ్చే విధంగా తమిళనాడును యాత్ర ప్రారంభానికి వారు ఎంచుకొని ఉండవచ్చు. ఈ రాష్ట్రంలో బిజెపిపరిస్థితి నామమాత్రమే గనుక పటిష్టంగాయాత్ర ప్రారంభించడానికి కూడా కాంగ్రెస్ తమిళనాడును ఎంచుకొని ఉండవచ్చు. ఆంధ్ర తెలంగాణలో కూడా బిజెపి నామమాత్రంగానే ఉన్నది గనుక ఈ రాష్ట్రాలలో మళ్లీబలపడితే అధికారంలోకి వచ్చినా, రాకపోయినా ఎంపిసీట్లు అదనంగా పెంచుకొనే అవకాశమైతే మాత్రం తప్పక కలుగుతుంది. కర్ణాటక, ఏపి, తెలంగాణలో సీట్లు పెరిగితే కాంగ్రెస్‌కు మొత్తంమీద పరిస్థితి మెరుగుపడుతుంది. ఈ అంచనాలతో వారు ప్రణాళిక రూపొందించి ఉండవచ్చు. 1984లో రాజీవ్ గాంధీ అఖండ విజయం సాధించడమే కాంగ్రెస్‌కు పూర్తి సంతృప్తికరమైన ఎన్నికలు. తర్వాత యుపిఏ కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చినా అది ముళ్ళపై నడకగానే సాగింది. చివరికి అధికారం బిజెపి చేతుల్లోకి వెళ్లింది. అప్పటినుంచి నానాటికి తీసికట్టు తరహాలో కాంగ్రెస్ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటోంది. కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌ను పోగొట్టుకున్న తర్వాత గతమూడు దశాబ్దాలలో కాంగ్రెస్ దేశంలోని అన్ని రాష్ట్రాలను జారవిడుచుకొని ప్రస్తుతం రెండు రాష్ట్రాలలో మాత్రమే సిఎంలను కలిగిఉంది. లోక్‌సభలో కనీసం ప్రతిపక్షహోదాను కూడా కాంగ్రెస్ సాధించలేకపోయిందంటే ఎంత బలహీనపడిందో అర్థమవుతుంది. ఆ మేరకు బిజెపి బాగా పుంజుకొంది. తన పాత రాష్ట్రాలను కాంగ్రెస్ తిరిగి సాధించాలనుకొన్నా అది చాలాకష్టమైన ప్రయత్నమే అవుతుంది. అందుకు ఈ పాదయాత్ర ఎంతవరకు ఉపయోగపడుతుందో చూడాలి. దేశాన్ని సమైక్యం చేసేయాత్ర(భారత్‌జోడో)గా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నామకరణంచేసింది గనుక ప్రజలందరిని సమైక్యపరచే కృషిచేస్తుందనే భావించాలి. పార్టీలోంచి సీనియర్ నాయకులు ఇప్పటికే చాలా మంది జారిపోయారు. 'వెటరన్' నాయకులు మాత్రమే ఎక్కువగా కనిపిస్తారు. వారికి ఇలాంటి పాదయాత్రలు చేసే శక్తి తక్కువ. అందువల్ల జాతీయస్థాయిలో తానే నడుంబిగించి పాదయాత్రకు సిద్ధమయ్యారు రాహుల్. ఇదిఎన్నికల కోసమే ఆయన ప్రారంభించారన్నది తెలుస్తోంది గనుక ప్రజలు ఎంతవరకు పార్టీని అక్కున చేర్చుకొంటారనే సందేహం కూడా వినిపిస్తోంది. వాలు ఉత్తరాది నుంచి దక్షిణాదికే. కానీ దక్షిణాది నుంచి ఉత్తరాదికి ఈదడం ఎదురీతే అవుతుంది. పార్టీని అట్టడుగు నుంచి రిపేరు చేయడం, బిజెపిని ఎదుర్కోవడం కూడా ఎదురీతే అని చెప్పాలి. ఈ ఎదురీతలో రాహుల్ ఎంతవరకు గట్టెక్కగలరనేది వేచి చూడాలి. ●

# రాజరిక వ్యవస్థకు మరో రారాజు!

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ రాజరిక వ్యవస్థలో ఒకశకం ముగిసింది. మరో శకం ప్రారంభం అయింది. 70 ఏళ్లపాటు బ్రిటన్ రాజరికవ్యవస్థకు ప్రతినిధిగా కొనసాగిన క్వీన్ ఎలిజబెత్2 పరమపదించడంతో ఇపుడు బ్రిటన్ కొత్త రాజుగా ఎలిజబెత్ పెద్దకుమారుడు ఇప్పటివరకూ యువరాజుగా ఉన్న ప్రిన్స్ ఛార్లెస్ ఇకపై కింగ్ ఛార్లెస్3గా కొనసాగుతున్నారు. బాధ్యతలు చేపట్టినప్పటికీ అధికారికంగా ఒక ప్రత్యేక వేడుకగా నిర్వహించేందుకు కొంత వ్యవధి పడుతుంది. కొత్తగా పాలన పగ్గాలుచేపట్టిన బ్రిటన్‌రాజుకు ఇపుడు బ్రిటన్ సార్వభౌమత్వాన్ని పరిరక్షించడంతోపాటు ప్రపంచ దేశాలతో కొనసాగించే సంబంధాలు కీలకం అవుతాయి. రాజరికవ్యవస్థలో ఇప్పటివరకూ పెల్లుబుకిన ఆరోపణలు, కుంభకోణాలు, మంచి చెడులు కింగ్ ఛార్లెస్‌కు అనుభవైక వేద్యం అని చెప్పవచ్చు. బ్రిటన్‌లో రాజరిక వ్యవస్థ రాజ్యాంగ బద్ధం. రాణిలేదా రాజును అధినేతగా పరిగణించి పార్లమెంటులో నిర్ణయాలు ఆమె ఆమోదంతోనే అమలవుతుంటాయి. భారత్‌లో రాజులు, చక్రవర్తుల మాటలకు ఎలా విలువలుండేవో వందల ఏళ్లనుంచి బ్రిటన్‌లో రాణి లేదా రాజు మాటలే వేదవాక్కు. వారి మాటలే చట్టబద్ధ శాసనంగా అమలయ్యేవి. మనకు రాష్ట్రపతి ఎలా ఉంటారో అక్కడ బ్రిటన్‌రాజు లేదా రాణి కూడా అంతే. అయితే ఇపుడు బ్రిటన్‌లో కూడా ఈ పదవులు ఒక గౌరవప్రదమైన పదవులుగాను, అలంకార ప్రాయంగాను మారిపోయాయనడంలో సందేహం లేదు. 1707 సంవత్సరంలో రాజరిక వ్యవస్థ పాలన అమలులోకి వచ్చింది. ఇంగ్లండ్ స్కాట్లాండ్ రాజ్యాలుగా ఏర్పడి తర్వాత రెండూ కూడా గ్రేట్‌బ్రిటన్‌గా విలీనం అయ్యాయి .1801 నుంచి కూడా ఐర్లాండ్ రాజ్యం కూడా యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్ గ్రేట్‌బ్రిటన్ అండ్ ఐర్లాండ్‌గా రూపాంతరం చెందింది. కింగ్ జార్జ్2 ఈ విలీనం జరిగిన తర్వాత రారాజుగా వెలుగొందారు. అప్పటినుంచి ప్రపంచదేశాలను ఏలుతూ వచ్చిన బ్రిటన్ రాజరిక వ్యవస్థనుంచి కొన్ని దేశాలు స్వతంత్ర ప్రతిపత్తి దేశాలుగా ప్రకటించుకున్నాయి. కొన్నింటికి స్వేచ్ఛావాయువులు రాజరిక పాలకులే ప్రకటించారు. అటువంటి వాటిలో భారత్‌కూడా ఉంది. ఇపుడు 36కిపైగా ఉన్న కామన్‌వెల్త్‌దేశాల్లో ఐదింటికి చక్రవర్తులు విభిన్న రాయల్ భవనాలున్నాయి. సుమారుగా మిగిలిన వాటన్నింటికీ కూడా ఇపుడు కింగ్ ఛార్లెస్3 రారాజుగా వ్యవహరిస్తారు. కామన్వెల్త్ దేశాలకుసైతం ఆయనే అధిపతిగా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో రాజరిక వ్యవస్థకే సర్వాధికారాలున్నాయి. రాజు అయినా రాణి అయినా వారు చెప్పిందే వేదంగా నడిచేది. ఇప్పటికి కూడా ప్రజాసామ్యబద్ధంగా ఎన్నికలు జరిగినా సుదీర్ఘ ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించుకున్నా ప్రస్తుతప్రధాని లిజ్‌ట్రస్‌కు బ్రిటన్‌రాణి ఆమోద ముద్ర పడినతర్వాతనే అమలుకు వచ్చింది. ప్రస్తుతం 15 దేశాలు కామన్వెల్త్‌దేశాలుగా కొనసాగుతున్నాయి. మొత్తం 15 మంది ప్రధానులను నియమించి, ఏడు దశాబ్దాలపాటు రాజరిక వ్యవస్థకు అన్నీతానై నడిపించిన క్వీన్ ఎలిజబెత్ స్థానంలో ఇపుడు బ్రిటన్‌రాజుగా కింగ్ ఛార్లెస్3 వచ్చారు. ఇక బ్రిటన్‌లో మారనున్న కరెన్సీ, ముద్రిత నాణేలు, పోస్టల్ స్టాంపులు మొత్తం మారతాయి. ఇకపై ఛార్లెస్ ముఖచిత్రంతో నాణేలు, కరెన్సీనోట్లు ముద్రిస్తారు.



కింగ్ ఛార్లెస్3

1952లో రాణిగా ఎలిజబెత్ పట్టాభిషేకం తర్వాత బ్రిటన్, కామెన్వెల్త్‌దేశాల్లో ఆమె చిత్రంతోనే నాణేలు కరెన్సీ నోట్లను విడుదలచేసారు. ప్రతి పదేళ్లకు ఒక పర్యాయం వీటిని విడుదల చేస్తుంటారు. 300ఏళ్లుగా వస్తున్న ఈసాంప్రదాయం అదేరీతిలో కొనసాగుతోంది. 1956నుంచి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ విడుదలచేసే అన్ని కరెన్సీ నోట్లు ఎలిజబెత్‌రాణి ముఖచిత్రాలతోనే వస్తుంటాయి. బ్రిటన్‌రాణి అంత్యక్రియలు ముగిసిన 19వ తేదీ తర్వాతనుంచి ఇకపై బ్రిటన్‌లో కింగ్ ఛార్లెస్ రాజరిక వ్యవస్థ అమలులోకి వస్తుంది. బ్రిటన్ రాజరిక వ్యవస్థను ఆదేశ పౌరులు ఎంతో గౌరవ ప్రపత్తులతో చూసుకుంటుంటారు. రాణివాసం నుంచి మొత్తం ఏ కార్యక్రమం జరిగినా వందలాది మంది వీక్షించేందుకు వస్తారు. దేశంలో నిర్వహించిన సర్వేల్లో కూడా రాజరిక వ్యవస్థ కొనసాగాలన్నదే 96శాతం మంది తమ అభిప్రాయం చెప్పారంటే రాజరిక వ్యవస్థపై బ్రిటన్‌వాసులకు ఎంత నమ్మకం ఉందో అవగతం అవుతుంది. కొత్తగా బాధ్యతలుచేపట్టిన కింగ్ ఛార్లెస్ తన తల్లి వారసత్వం కొనసాగించడంలో ముందుముందు సవాళ్లనే ఎదుర్కొనాల్సి ఉంటుంది. శతృదేశాల్లో సైతం పర్యటించి ఆమె అక్కడి దేశవాసుల ఆదరాభిమానాలు పొందిన రాణిగా ఎలిజబెత్‌కు పేరుంది. భారత్‌లో బ్రిటిష్ వలసవాదుల పాలనలో జలియన్‌వాలాబాగ్ అరాచకానికి ప్రతీకగా నిలిచిన ప్రాంతాన్ని సందర్శించి అక్కడి ప్రజలకు ఆరోజు బ్రిటన్ చేసిన తప్పులను ఒప్పుకుని తన పెద్దమనసును చాటుకున్నారు. అదేవిధంగా ఇతర దేశాల్లోసైతం బ్రిటన్ వలసరాజ్యాలకు పూర్తిగా కాకపోయినా పాక్షికంగా అయినా స్వేచ్ఛను ప్రసాదించారు. ఇపుడు ఉన్న కామన్‌వెల్త్ దేశాల్లో కూడా కింగ్ ఛార్లెస్ పాలన వైఖరి ఎలా ఉంటుందన్నదే చర్చనీయాంశంగా మారింది. బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో నెలకొన్న ఉదంతాలు అందరికీ తెలిసిందే. రాజరిక వ్యవస్థ వద్దని వెళ్లిన యువరాజు రాణిలున్నారు. మరో యువరాణి అయితే విదేశాల్లో అంతుబట్టని రీతిలో మరణించారు. వీటన్నింటినుంచి రాజరిక కోటకు మచ్చలేకుండా జాగ్రత్తలు తీసుకున్న బ్రిటన్ రాణి అనంతరం ఇపుడు చార్లెస్ సింహాసనం అధిష్ఠించారు. పాలనలో తనకంటూ ఒక ప్రత్యేకత ను చాటుకున్న క్వీన్ ఎలిజబెత్2 స్థానంలో వచ్చిన కింగ్ ఛార్లెస్3 రానురాను ప్రపంచదేశాలతో కొనసాగించే సంబంధాలపరంగా సవాళ్లే ఎదురవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# ఆత్మహత్యల నివారణకు చర్యలేవి?



రుద్రరాజు

**రుద్రరాజు**

ఈ సృష్టిలో గల సకల కోటి జీవరాశిలో జ్ఞానం తెలిసిన, భాష తెలిసిన, మాట్లాడగలిగిన, ఆలోచించగలిగే జీవి ఒక్క మనిషిమాత్రమే. కానీ దురదృష్టం ఏమిటంటే ఈ సృష్టి అంతటిలో ఒక్క మనిషి తప్ప మిగిలిన ఏజీవికూడా ఆత్మహత్యకు సిద్ధపడదు. ఒక బలహీన క్షణంలో మనిషి తీసుకునే అవివేకమైన చర్యే ఆత్మహత్యగా అర్థం చేసుకోవచ్చు. అయితే మానవులలో కూడా బలవంతాన ప్రాణం తీసుకోవడం అనేది చిన్న విషయం కాదు. ఎంతో మొండి ధైర్యం ఉంటే తప్ప ఆ పనికి పూనుకోలేరు. మొండి ధైర్యంతో తీసుకునే ఆ నిర్ణయంకూడా క్షణికం ఎంతో సేపుఉండదు. అటువంటి కీలక సమయంలో ఆవేశంలో ఉన్నవారితో మాట్లాడగలిగితే చాలు ఆత్మహత్య నిర్ణయం నిలచిపోతుంది. ఒక నిండైన జీవితం నిలబడుతుంది. క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాల వలన ఏర్పడే బలవన్మరణాలు ఎన్నో బతుకులను బుగ్గిపాలు చేస్తున్నాయి. ఆ ఒక్క క్షణం ఆగిఆలోచిస్తే నెగెటివ్ అంశాలెన్నో పాజిటివ్‌గా మారిపోయి మరోమలుపు తిరిగి జీవితంలో అద్భుతాలు సాధించిన వారు ఎందరో ఉన్నారు. పరీక్షలు తప్పడం, ర్యాంకులు రాకపోవడం ప్రేమవైఫల్యం ప్రాణంగా భావించే ఆత్మీయులు మరణించడం, కుటుంబాల మధ్యతగాదాలు, వైవాహిక సమస్యలు అత్యాచారానికి గురికావడం, అవాంఛిత గర్భం ధరించడం, మాదక ద్రవ్యాలకు బానిసకావడం, వరకట్న వేధింపులు, ఉద్యోగాన్ని కోల్పోవడం, ఒంటరితనం, చికిత్సలేదు అనే జబ్బులు, రుణాల భారం అధికం కావడం బహిరంగంగా అవమానం జరగడం, భార్యాభర్తల మధ్య విబేధాలు సున్నితత్వం, ఉద్యోగంలో పై అధికారి చులకనగా మాట్లాడడం మానసిక స్థిరత్వం లేకపోవడం, జూదంలో ఆస్తులన్నీ పోగొట్టుకోవడం, జన్యుపరమైన లోపాలు. అప్పులకు మించిన ఆస్తులున్నా, అప్పులిచ్చినవారి ఒత్తిడి భరించలేక అవమానంగా భావించిన అభాగ్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు నేడు నిత్యకృత్యమైనాయి. ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్‌లో రుణాలు తీసుకున్నవారు వాళ్ల పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిని మనం ప్రతీ నిత్యం వార్తల్లో చూస్తున్నాం. ఇంతేకాకుండా నచ్చిన కూర వండలేదనో, పండుగకు పుట్టింటికి పంపించలేదనో, సినిమాకు వద్దన్నారనో, చీరలు, నగలు కొనివ్వలేదనో, చివరకు పెళ్లికాలేదనో, తల్లిదండ్రులు ఫోన్ కొనివ్వలేదనో చిన్నచిన్న కారణాలకు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తుంది. దీనిని బట్టి వరుస దెబ్బలతో నిరాశానిస్పృహల్లోకి కూరుకుపోయిన వాళ్లే ఆత్మహత్యలకు పాల్పడతారనే అభిప్రాయం సరైందికాదు. సెన్సిటివ్ బిహేవియర్ ఉన్నవాళ్లు అప్పటిదాకా ధైర్యంగా ఉన్నప్పటికీ పైన చెప్పిన చిన్న చిన్న సంఘటనలకు కూడా కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడే అవకాశాలు ఉంటాయని తెలుస్తుంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం చూస్తే ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేటా ఎనిమిది లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని యుద్ధంలో చనిపోతున్న వాళ్లకంటే, హత్యల్లో చనిపోతున్నవాళ్లకంటే, బ్రెస్ట్ కేన్సర్‌తో చనిపోతున్నవాళ్ల కంటే ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది. అంతేకాదు ఆత్మహత్యలో సఫలీకృతులైన వారి కన్నా యత్నించి విఫలమైనవారి సంఖ్య అందుకు ఇరవై రెట్లు. అంటే ప్రతి మూడు సెకండ్లకు ఒక ఆత్మహత్యయత్నం ఈ భూమండలం మీద ఏదో ఒకమూలన అనునిత్యం జరుగుతూనే ఉందనే ఆందోళనకర విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ బయటపెట్టింది. విచిత్రం ఏమిటంటే ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారిలో అత్యధికులు కేవలం 15 నుంచి 24సంవత్సరాల మధ్య వయస్సున్నవారు కావడం విచారకర పరిణామం. మనదేశంలో 2021లో లక్షా 64వేలమంది బలవన్మరణాలకు పాల్పడగా, అందులో 22వేల మరణాలు మహారాష్ట్రలోనే నమోదు కావడం విశేషం. తరువాత స్థానాలలో తమిళనాడు, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. మొత్తం మీద ఈ ఐదు రాష్ట్రాల్లో ఆత్మహత్యలు చేసుకున్నవారి సంఖ్య 50.4 శాతంగాఉన్నాయి. మిగతా 49.5శాతం ఆత్మహత్యలు మిగిలిన 23 రాష్ట్రాలు, ఎనిమిదికేంద్రపాలిత ప్రాంతాల్లో చోటు చేసుకోవడం విశేషం.



చిత్రం ఏమిటంటే అక్షరాస్యత, జీవన ప్రమాణాల పరంగా ముందంజ వేసిన కేరళలోనూ ఆత్మహత్యలు విరివిగా నమోదవుతున్నాయి. జీవితాన్ని నిలబెట్టేది చదువు, కూలదోసేది కాదంటూ మరమ్మతులు అవశ్యకత ఎక్కడుందో ఈ పరిణామాలు మనకు విశదీకరిస్తున్నాయి. ఎవరి సమస్య వారికి పెద్దదిగా కనిపించడం సహజమే. అయితే గోళీకాయను కంటికిదగ్గరగాపెట్టుకుని చూస్తే చాలా పెద్దదిగా కనిపిస్తుంది. కంటి పరిధిని తగ్గిస్తుంది. అదేకాస్త దూరంగా పెట్టి చూస్తే సమస్య చిన్నదవుతుంది. ప్రపంచం విశాలంగా కనిపిస్తుంది. విశాల ప్రపంచంలో సమస్యలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ప్రాణంపోతే తిరిగి రాదు. ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు. వీటిని అధిగమించడం అసాధ్యం కూడాకాదు. దానికి ఒంటరితనం నుంచి బయటపడాలి. ఒంటరిగా ఉండే వాళ్లలో ఈ తరహా బలవన్మరణాలు ఎక్కువగా సంభవిస్తూ ఉంటాయి. ఎందుకంటే వారు తమ ఒత్తిడులు ఇతరులతో పంచుకోలేక తమలో తాము కుమిలిపోతూ ఉంటారు. కష్ట సుఖాలను పంచుకోలేని స్నేహితులు లేని వాళ్లు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు అనేది వాస్తవం. మంచి స్నేహితులు ఉన్నవారు ఎప్పటికి డిప్రెషన్‌కు లోనుకారు. అంటే మన సమస్యను తెలియచేసి దాని నుండి బయటపడడానికి, ధైర్యాన్ని అందించే అనేకమంది మానసిక వైద్యులు ఉన్నారు. వారితో సంప్రదిస్తే ఖచ్చితంగా మనకు జీవితంపై ఆశ చిగురిస్తుంది. ఒక నిండుప్రాణం నిలబడుతుంది. ప్రతీ విజేత ఒకనాడు ఓటమి చూసిన వాడే. మనం చూసే ప్రతీ ప్రయత్నం విజయం కోసమే అయితే అన్నిసార్లు విజయం సాధిస్తాం అని చెప్పలేం అయితే ఏదో ఒక రోజు విజయం మన పరం అవుతుంది. ఈ లోపు మనంనిరాశతో నిండు ప్రాణాన్ని బలితీసుకోవడం అవివేకం అవుతుంది. సమాజంలో అట్టడుగుస్థాయికి దిగజారి కూడా పోరాడి అత్యున్నత శిఖరాలు అందుకున్న స్ఫూర్తిదాతలు గురించి చదివితే మనంలో అద్భుతమైన ఆత్మస్థైర్యం మనపరం అవుతుంది. చాలా విషయాలను ఒత్తిడులను కుటుంబ సభ్యులతో కూడా పంచుకోలేం. అటువంటి సందర్భంలో పంచుకునే ఆత్మీయులు లేనివారే ఒత్తిడి తీవ్రమై ఇటువంటి వాటి అఘాయిత్యాలకు సిద్ధపడతారు. కుంగిన హృదయాల్ని స్వాంతన వచనాలతో సేదతీర్చే ఆత్మీయులైన సహోద్యోగులు బంధువులు స్నేహితులు కలిగి ఉన్నవాళ్లు ఎప్పటికి ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడరు. సకాలంలో వీరికి ఉపశమనం ఇవ్వగలిగితే దాదాపు 90శాతం ఆత్మహత్యలను నివారించవచ్చునని మానసిక వైద్యులు చెబుతున్నారు. దీనికి ఆ తరహా ఆలోచనలు వచ్చినవారిని గుర్తించాలి. ఆత్మహత్య చేసుకోవాలి అనేఆలోచన వచ్చిన వారి లక్షణాలు భిన్నంగా ఉంటాయి. నలుగురికీ దూరంగా కాలక్షేపం చేయడం, గదిలో ఒంటరిగా తలుపులు వేసుకుని కూర్చోవడం, చావుగురించో, ఆత్మహత్య ప్రయత్నాల గురించో మాట్లాడడం, ఇంకేమీ లేదనే నిరాశావాదం, మత్తుపదార్థాలకు బానిస కావడం, చేస్తున్న వృత్తి, ఉద్యోగాల్లో ఆసక్తి తగ్గిపోవడం, ఇవన్నీ ఆత్మహత్య చేసుకోవాలనుకునే వ్యక్తుల లక్షణాలు కాకపోయినా వీటిలో కొన్నింటినైనా ప్రదర్శించడం అలాంటి వాళ్ల సహజ లక్షణం. నాకు బతకాలని లేదు. చస్తే తప్ప నా సమస్యకు పరిష్కారం లేదనుకునే వాళ్లు ఏదో సందర్భంలో మాటలు, తమ చేతల ద్వారా వాళ్ల ఆలోచనను బయటపెడుతుంటారు. ఆత్మీయులు వీటిని పసిగట్టాలి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవాలి. మేమున్నామన్న భరోసా వారికి ఇవ్వగలిగిన నాడు తప్పక బలవన్మరణాలను ఆపవచ్చు. అవగాహన బలమైన ఆయుధం. ఆత్మహత్యల నివారణకు వాటిపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ఒక్కటే బలమైన ఆయుధం. నేడు పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సామాజిక జీవనం విలువలు గురించి బోధించే అవకాశమే లేకుండాపోయింది. డిప్రెషన్ ఎదురైనప్పుడు దానిని ఏ విధంగా ఎదుర్కోవాలి అని విశ్లేషించే పాఠ్యాంశాలను తప్పనిసరిగా బోధనలో చేర్చాలి. మానసిక వ్యాధులు, వాటికి కారణాలు నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించాలి. అప్పుడే ఆత్మహత్యలను చాలా వరకు అరికట్టవచ్చు. మానసిక సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున మద్దతు కావాల్సి ఉన్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యరంగానికి చేసే ఖర్చులో 2.1 శాతం మాత్రమే ఇందుకోసం కేటాయిస్తున్నాయి. కొన్ని పేద దేశాలు ఒక్కో వ్యక్తి కోసం రూ.75 కంటే తక్కువ మొత్తం ఖర్చు చేస్తున్నాయి. ఆర్థిక సమస్యలు, బంధాలు ఇబ్బందులు, వైఫల్య భారాలు వైకల్యాలు, రుగ్మతలు, ఏవైనాసరే, సమస్య అనేవృత్తంలో ఒక శాతమే. మిగతా తొంభైతొమ్మిది శాతాన్ని భయమే ఆక్రమిస్తుంది. ఆ భ్రమల అద్దాల్ని బద్దలుకొడితే చాలు కొండంత సమస్య గోరంత అయిపోతుంది. సమస్య చిటికెలో పరిష్కారం అయిపోతుంది. డిప్రెషన్ పారిపోతుంది. ●

# భయపెడుతున్న మహమ్మారి కరోనా

## 61.32 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు - 65.15 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, సెప్టెంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సగటున ప్రతి పదిలక్షల జనాభాలో వైరస్ సోకుతున్న ప్రజానీకం కూడా పెరుగుతున్నారు. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 61.32కోట్లమందికి వైరస్‌సోకి 65.15 లక్షలమంది చనిపోయారు. మరో 41,907 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.15 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.51 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.08 లక్షలమంది చనిపోయారు. మరో 9057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.73 కోట్లకుపైగానమోదుకాగా మరో 39.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.51 కోట్లకు కరోనాకేసులుపెరిగాయి. వాటిలో 15.29 లక్షలవరకూ మరణాలున్నాయి. రికవరీలు 10.91 కోట్లకుపెరిగితే మరో 44.53 లక్షలకేసులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి. ఆసియా దేశాల్లో మొత్తం 18.62 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.72 లక్షలమంది చనిపోయారు. మరో 12,093 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.91కోట్లవరకూ నమోదుకాగామరో 56.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.27 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.19 కోట్లకుపైగా ఉంటే మరో 5.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి.

20,030 వరకూ మరణాలుసంభవించాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,65,255 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## దేశం ఎదుగుదలను చూసి గర్వపడుతున్నా



### ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: దేశంల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో రెండు రోజుల సెంటర్–స్టేట్స్ సైన్స్ క్లాన్ కేవ్‌ను విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 46వ స్థానానికి ఎదిగిందని, 2015లో 81వ స్థానంలో ఉండగా, అతి తక్కువ కాలంలో 25 స్థానాలు ఎగబాకిందని గుర్తుచేశారు. అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతున్న తీరు చూసి ఎంతో గర్వపడుతున్నాలన్నారు. శాస్త్రవేత్తలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని, రాష్ట్రాల్లో అవసరం మేరకు సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లను నిర్మించడంలో రాష్ట్రాలు తమ వంతు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరారు. రాష్ట్రాల్లోని ఉన్నత విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్ ల్యాబ్‌ల సంఖ్యను పెంచాలన్నారు. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక సమస్యలకు సైన్స్ ఆధారిత పరిష్కారాలను కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో గణనీయంగా పెట్టుబడులు పెరిగాయన్నారు. అన్ని రంగాల్లో భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో గృహాలు, వ్యవసాయం, ఆర్థిక వృద్ధికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించాలన్నారు. జై జవాన్, జై కిషణన, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదంతో నేటి నయా భారత్ ముందుకు సాగుతుందన్నారు. నేడు భారత్ నాల్గవ పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వస్తోందన్నారు. మన శాస్త్రవేత్తల విజయాలను పండుగగా జరుపుతకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు.

## పాములతో బెదిరిపోతున్న బెంగళూరు వాసులు

**బెంగళూరు, సెప్టెంబరు 10:** భారీ వర్షాలకు డ్రైనేజీలే పొంగిపొర్లి, ముంపునకు గురైన బెంగళూరు వాసులు ఇప్పుడు పాములతో హడలిపోతున్నారు. ఇళ్లను శుభ్రం చేసుకునే క్రమంలో పాములు, ఎలుకలు బయటపడుతున్నాయి. వాటిని బయటకు పంపించేందుకు ఇరుగుపొరుగు, నిపుణుల సాయం కోరుతున్నారు. గత రెండు రోజుల్లోనే నగర వ్యాప్తంగా పాము కాట్ల కేసులు వందల సంఖ్యలో వెలుగు చేసినట్లు బెంగళూరు మిర్రర్ తెలిపింది. బెంగళూరులోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ స్నేక్ వీనమ్ సెరమ్ ఇంజెక్షన్ల నిల్వలు కూడా అయిపోయాయి. ఒకేసారి భారీ సంఖ్యలో పాము కాటు కేసులు రావడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. బాప్టిస్ట్, బౌరింగ్, సెంట్ జాన్స్ హాస్పిటల్స్‌లో యాంటీ స్నేక్ వీనమ్ ఇంజెక్షన్ల నిల్వలు ఎక్కువగా ఉంటుంటాయి. ఈ ఆసుపత్రులు ఎక్కువగా పాము కాటు కేసులను ట్రీట్ చేస్తుంటాయి. ఇక్కడ కూడా ఇంజెక్షన్లు అందుబాటులో లేకుండా పోయాయి. రక్త పింజర, కోబ్రా, కట్ల పాము, కామన్ క్రైట్ రకాలు ఎక్కువగా బెంగళూరులో కనిపిస్తుంటాయి. వర్షపు నీటికి చాలా వరకు కొట్టుకుపోగా, మిగిలిన పాములు, ఎలుకలు ఇళ్లల్లోకి చేరిపోయాయి. కొన్ని రోజులుగా ఆహారం లేకపోవడంతో ఇవి దాడి చేసే గుణంతో ఉంటాయని నిపుణులు అంటున్నారు.



## బ్రిటన్ మహారాణి ఎలిజబెత్-2 నాటి పర్యటనతో చరిత్రలో నిలిచిన దేవరయాంజాల్ గ్రామం

**సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** గత 38సంవత్సరాల క్రితం దేవరయాంజాల్ గ్రామానికి బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ రెండవ మహారాణి విచ్చేయటం, ఆ గ్రామం చరిత్రలో నిలిచిందని చెప్పవచ్చు. ఆమె దేవరయాంజాల్‌లో 20నవంబరు1983సంవత్సరంలో బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంను సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకుని ఆమె పూజలు చేశారు. అయితే గురువారం రాత్రి బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ పరమపదించారని ఈ విషయం తెలుసుకున్న దేవరయాంజాల్ గ్రామస్తులు కలత చెందారు. నాడు ఆమె పర్యటించిన స్మృతులను, జ్ఞాపకాలను గ్రామస్తులు, నాయకులు స్మరించుకున్నారు. ఆమె మరణం పట్ల దేవరయాంజాల్ గ్రామం పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నాడు బ్రిటన్ ఎలిజబెత్ రెండవ మహారాణి దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించి దేశంలోనే దేవరయాంజాల్ గ్రామాన్ని చరిత్రకు ఎక్కించారని అప్పటి గ్రామ సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపి ఆత్మకుశాంతి కల్గించాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అయితే భారతదేశంలో 10రోజుల పర్యటనలో భాగంగ ఆమె దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించారు. అయితే దేశంలో హైదరాబాద్ చేరువలో ఒక గ్రామంలో పర్యటించనున్నట్లు నెల రోజుల ముందుగా ఆమె తెలుపటంతో హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న నాటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ గ్రామాన్ని ప్రభుత్వం ఎంపిక చేయటం జరిగింది. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావును కలిసి దేవరయాంజాల్ గ్రామానికి బ్రిటన్ ఎలిజబెత్ రెండవ మహారాణి విచ్చేస్తున్నారని గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వాలని కలిసి కోరగా 10లక్షల రూపాయలు మంజూరు ఇచ్చారని దేవరయాంజాల్ గ్రామ అప్పటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దేవరయాంజాల్ గ్రామంతో మాజీ సిఎం ఎన్‌టి రామారావుకు సినిమాషూటింగ్‌లతో సంబంధం ఉండి గ్రామానికి కూడ ప్రాధాన్యత ఇచ్చినట్లు కూడ తెలిపారు. వెంటనే గ్రామాన్ని నాటి సిఎస్, జిల్లా కలెక్టర్ గ్రామాన్ని పర్యటించి పనులు వేగవంతంగ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవటం జరిగిందని చెప్పవచ్చు. ఆమె 20నవంబరు 1983లో దేవరయాంజాల్ గ్రామాన్ని క్వీన్ ఎలిజబెత్ రెండవ మహారాణి పర్యటించి గ్రామంలో నిర్మాణాలు జరిగిన వీకర్‌సెక్షన్ కాలనీని, షాపింగ్ కాంప్లెక్స్‌ను, ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. అదే విధంగ గోబర్‌గ్యాస్‌ను, బయోగ్యాస్‌ను ఎలిజబెత్ రెండవ మహారాణి ప్రారంభించారు. దేవరయాంజాల్ గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాల శిలాఫలకాలు ఉండి ఆమె పర్యటన గుర్తింపును ఇప్పటికీ ఇస్తున్నాయి. సుమారు 70ఏళ్ల పాటు ఎలిజబెత్ 2 మహారాణి పాలన కొనసాగటం, ఆమె హయాంలో 1983నవంబరు 20వ తేదీన శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌ను సందర్శించటం చారిత్రాత్మకమని స్థానికులు భావిస్తున్నారు. అయితే దేవరయాంజాల్ గ్రామంలో బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని నాటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, మాజీ ఉసర్పంచు టి.శంకర్‌గౌడ్, నాయకులు పి.లక్ష్మినారాయణ, హరిగోపాల్, పలువురు తెలియజేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5552, మృతులు,16

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,87,703

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5552కేసులు నమోదయ్యాయి. 16మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,87,703కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,13,294మంది కోలుకోగా 46,270మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందారు.

## పోలీస్‌స్టేషన్‌లోనే సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎఎస్ఐ ఆత్మహత్య

**చండీఘర్, సెప్టెంబరు 10:** పోలీస్‌స్టేషన్‌లోనే ఒక ఎఎస్ఐ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. పైగా తన చావుకు కారణం తనపై అధికారి మాత్రమేనని ఒక విడియోరికార్డుచేసి అనంతరం కాల్చుకుని చనిపోయినట్లు తేలింది. సతీష్‌కుమార్ అనే ఈ ఎఎస్ఐ హోషియార్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ పొందారు. తాండా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ ఓంకార్‌సింగ్ ఒక తనిఖీ సందర్భంగా తనను దూషించినట్లు ఆ విడియోలో వెల్లడించాడు. తనను అలా దూషించి అవమానించడం కంటే తనను ఒక్కసారిగా కాల్చి చంపాలని కూడా చెప్పానని విడియోలో చనిపోయేముందు ఎఎస్ఐ వెల్ల డించాడు. ఎస్‌హెచ్‌ఒ తాను ఇచ్చిన జవాబు లతో సంతృప్తి చెందకపోవడం వల్లనే ఇలా జరిగిందని స్టేషన్ సిబ్బంది పేర్కొన్నారు. పంజాబ్ హర్యానా హైకోర్టులో ఉన్న కేసుల వివరాలను ఎస్‌హెచ్‌ఒ కోరారు. తాను వెంటనే ఒక్కకేసు మాత్రమే ఉందని, అంతేకాకుండా ఇతర కేసుల వివరాలను సంబంధిత దర్యాప్తు అధికారులనుంచి తీసుకుంటున్నట్లు చెప్పానన్నాడు. దీనితో వెంటనే తనపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ దూషించాడని, అంతేకాకుండా తనపై రికార్డు బుక్‌లో ఫిర్యాదును నమోదుచేసాడని అన్నాడు. ఈసంఘటనతోనే తాను ఇక చనిపోవాలని భావించానన్నాడు. ఈ సంఘటనతో ఎస్‌హెచ్‌ఒను దర్యాప్తు నిమిత్తం మరొక పోలీస్‌స్టేషన్‌కు బదలీ చేసారు.

## రాహుల్ ది భారత్ తోడో యాత్ర: బిజెపి ఫైర్

### క్రైస్తవ మతగురువు వ్యాఖ్యలే నిదర్శనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ బిజెపి సాగిస్తున్న విద్వేష రాకీయాలకు నిరసనగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రపై అధికార పార్టీ విమర్శల దాడి సాగిస్తోంది. తమిళనడులో రాహుల్ యాత్రలో భాగంగా ఓ క్రైస్తవ మతగురువు చెప్పిన మాటల్ని లక్ష్యంగా చేసుకుని బిజెపి ఆయన్ను టార్గెట్ చేస్తోంది. భారత్ జోడో యాత్రలో వివాదాస్పద క్రైస్తవ మతగురువు జార్జ్ పొన్నయ్యతో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సమావేశం కావడంపై బిజెపి విమర్శలు మొదలుపెట్టింది. దీనిపై కాంగ్రెస్ కూడా తీవ్రస్థాయిలో మండిపడుతోంది. విడియోలో క్రైస్తవ గురువు 'యేసు నిజమైన దేవుడు..శక్తిలా కాదు' అంటున్న విడియో వైరల్ అవుతోంది. దీంతో బిజెపి విమర్శలు సాగిస్తోంది. రాహుల్ గాంధీ, జార్జ్ పొన్నయ్య టెట్-ఎ-టెట్ విడియోను ట్విట్టర్‌లో షేర్ చేస్తూ బిజెపి అధికార ప్రతినిధి షెహజాద్ పునావాలా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీని కలిసిన జార్జ్ పొన్నయ్య శక్తే కాదు ఇతర దేవుళ్లెవరూ లేరు ఏసు ఒక్కరే దేవుడు' అని చెప్పారు. ఈ వ్యక్తి హిందూ ద్వేషంతో ఇంతకుముందు అసెరెస్టయ్యాడని బిజెపి ఆరోపిస్తోంది. భారత మాత యొక్క మలినాలు మనల్ని కలుషితం చేయకూడదు కాబట్టి నేను బూట్లు ధరిస్తాను. భారత్ టోడో చిహ్నాలతో భారత్ జోడో? అంటూ పూనావాలా సెటైర్లు వేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్, ఉద్దేశపూర్వకంగా ఈ విడియోల బిజెపిని తిడుతూ ఆడియో మార్ఫింగ్ చేశారని పేర్కొంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర విజయవంతమవుతుందని భయపడి కాషాయ పార్టీ 'ద్వేషపూరిత కర్మాగారం' 'అపచారం' లో మునిగిపోయిందని ఆరోపించింది. బిజెపి ద్వేషపూరిత కర్మాగారం నుంచి ఒక దారుణమైన ట్వీట్ హాల్ చల్ చేస్తోంది. ఆడియోలో రికార్డయిన దానికి ఎలాంటి సంబంధం లేదు. భారత్ జోడో యాత్ర విజయవంతంగా ప్రారంభించిన తర్వాత ఇంత భారీ స్పందన వచ్చిన తర్వాత మరింత నిరాశాజనకంగా మారిన విలక్షణమైన బిజెపి అల్లరి ఇది అని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ ట్వీట్ చేశారు.



# మహిళాపోలీస్‌పై కమిషన్ ఛైర్‌పర్సన్ ఆగ్రహం



**ఛండీఘర్, సెప్టెంబరు 10:** భార్యాభర్తలమధ్య జరిగిన వివాదంపరిష్కారంలో పోలీస్ చర్యలపట్ల తీవ్ర అసంతృప్తిచెందిన హర్యానా మహిళా కమిషన్ ఛైర్మన్ రేణుభాటియా ఒక మహిళా పోలీస్ అధికారిపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆ అధికారి తన నివేదికను వినిపించబోతుండగా బయటికిపో అంటూతీవ్ర స్వరంతో హెచ్చరించడంతో మహిళా పోలీస్ అధికారి కూడా తామేమీ అవమానం పొందడానికి ఈసమావేశానికి రాలేదని ఎదురుతిరగడంతో పోలీసులు ఆమెను బయటికి పంపించాలంటూ ఆదేశాలు జారీచేసారు. అదే సమావేశానికి హాజరైన కొందరుమహిళా అధికారులు ఆమెకు సర్దిచెప్పి బయటికి పంపించేసారు. అయితే ఈసంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో మహిళా కమిషన్ ఛైర్మన్ వివరణ ఇచ్చుకున్నారు. మీరు ఆతడిని మూడుసార్లు కొట్టారు. ఆ యువతిని మీరు మూడుపర్యాయాలుపరీక్షలుజరిపారు. బయటికిపో ఇకపై నువ్వేమి చెప్పినా నేను వినేదిలేదు అంటూ ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. దీనిపై సంబంధిత పోలీస్ అధికారి తీవ్రనిరసన వ్యక్తంచేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆమెను బయటికి తీసుకెళ్లండి ఆమెపై శాఖాపరమైన విచారణచేయండి అంటూ ఆదేశించారు. భార్యాభర్తల వివాదం పరిష్కరించడంలో మహిళా అధికారి వ్యవహారశైలిపైనే మహిళా కమిషన్‌ఛైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారని తెలుస్తోంది. అఈనంతరం ఆమె మాట్లాడుతూ ఈకేసులోభర్త భార్యపట్ల కమిషన్, పోలీస్‌ల ఎదుటే అనేకసార్లు అసభ్యంగా ప్రవర్తించాడని, ఆతడు భార్యను వదిలించుకోవాలనిచూస్తున్నాడని, ఆరోగ్యంగా లేదని సాకులు చెప్పాడని భాటియా వెల్లడించారు. ఇద్దరికీ వైద్యపరీక్షలునిర్వహించాలనిచూసామని, మహిలకు మూడుసార్లుపరీక్షలుజరిగినా భర్త పరీక్షలకు రాలేదని తెలిపారు.

విచారణ అధికారి కూడా భర్తను తీసుకురావడంలో విఫలం అయ్యారన్నారు. దీనిపై ఆ మహిళా అధికారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించినట్లు రేణుభాటియా తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థలో నూతన శకం

## 12 నుంచి సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు డివిజన్లలో 130 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తనున్న రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ నెల 12 నుంచి నూతన శకం ఆరంభం కానుంది. రైల్వే పరిశోధన సంస్థ అయిన ఆర్‌డిఎస్‌ఓ ప్రమాణాలకు అనుగుణంగా రైలు మార్గాన్ని వంతెనలను, సిగ్నల్, టెలికాం, పటిష్టం చేయడంతోపాటు జరమని దేశపు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో కూడిన కోచింగ్ ( ప్రయాణికుల) రైళ్ల వేగాన్ని గంటకు 130 కిలోమీరట్ల వేగంతో నడిపేందుకు సంబంధించిన ఆదేశాలను ఉన్నతాధికారులు జారీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో.. బల్హార్షా-విజయవాడల మధ్య 451.5 కిలోమీరట్లు, సికింద్రాబాద్-ఖాజీపేటల మధ్య 130.53 కిలోమీటర్లు, విజయవాడ డివిజన్ పరిధిలో గూడూరు-విజయవాడల మధ్య 254.99 కి.మీ., గుత్తి-రేణిగుంటల మధ్య 280.95 కిలోమీటర్ల లోని ఎగువ, దిగువ రైలు మార్గాలపై ఈ నెల 12 సోమవారం నుంచి గంటకు 130 కిలోమీర్ల వేగంతో రైళ్లు పరుగెత్తనున్నాయి. ఇందుకు సంబంధించి రైలు మార్గం, వంతెనలు, సిగ్నల్, టెలికాం, విద్యుదీకరణ విభాగాలలో తీసుకున్న పటిష్టమైన భద్రత చర్యలతో రైల్వే పరిశోధన సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా పటిష్టంగా ఉండటంతో ఈ మార్గాలలో గంటకు 130కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు రైల్వే భద్రతా కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఈ మార్గాలలో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ తొలి సారిగా 130 కిలోమీర్టల వేగంతో రైళ్లను నడుపనుంది. ఇదిలా ఉండగా, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికాం, లోకో రన్నింగ్, ట్రాఫిక్ రన్నింగ్ తదితర విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది విధుల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించేలా తగు చర్యలు తీసుకుంటూ, పర్యవేక్షించాల్సి ఉంది.

## అక్టోబర్‌లో పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం

### - షార్‌ను చేరుకున్న యూకే ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ సీ-54 ఏర్పాట్లు మొదలయ్యాయి. అక్టోబర్‌లో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ఇందులో అమర్చి అంతరిక్ష కక్ష్యకు చేరవేస్తారు. ఇటీవల స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం విఫలమైన నేపథ్యంలో భారత్‌కు ఎంతో కలిసివచ్చిన పీఎస్ఎల్‌వీ రాకెట్‌ను ప్రయోగించి విజయాన్ని దక్కించుకోవాలని శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 34 ఉపగ్రహాలను భద్రత ఏర్పాట్ల మధ్య షార్‌కు తరలించారు.



# సరిహద్దుల్లో చైనాకు భారత్ షాక్

## దేశ సరిహద్దులకు సులభంగా చేరుకోవడానికి నీటిలో అతి పొడవైన వంతెన

**చైనా, సెప్టెంబరు 10:** అరుణాచల్ ప్రదేశ్ తనదేనంటూ పదే పదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనాకు భారత్ ఊహించని షాక్ ఇచ్చింది. 60 టన్నుల బరువుండే భారీ యుద్ధ ట్యాంకులను కూడా తట్టుకొని దేశ సరహద్దులకు సులభంగా చేరుకోవడానికి నీటిలో అతి పొడమైన వంతెనను నిర్మించింది. భారత సైన్యంలో ఉండే టి-72, అర్జున్ లాంటి భారీ యుద్ధ ట్యాంకులను ఈ వంతెన ద్వారా సరిహద్దుల్లోకి సులభంగా తీసుకుపోవచ్చు. కీలకమైన సమయాల్లో సైనికులను తరలించడానికి కూడా ఈ వంతెన ఉపయోగపడుతుంది. మొత్తం 9.15 కిలోమీటర్ల పొడవుంటే ఈ సేతు అస్సాం-అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతోంది. అస్సాంలోని తిన్‌సుకియా జిల్లా దక్షిణ దిక్కులో ఉన్న ధోలా నుంచి ఉత్తర దిక్కులో ఉన్న సాదియా గ్రామాన్ని కలుపుతూ ఈ వంతెనను భారత ప్రభుత్వం నిర్మించింది. బ్రహ్మపుత్ర నదికి ఉపనదిగా ఉన్న లోహిత్‌పై నిర్మించడంలో దీనిని ధోలా సాదియా బ్రిడ్జిగా పిలుస్తారు. నీటిలో స్తంభాలపై నిర్మించిన ఈతి పొడవైన వంతెనగా ఇది రికార్డు సృష్టించింది. దేశ రక్షణకు కీలకంగా ఉండడంతో పాటు రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు సమయాన్ని కుదించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. అస్సాంకు చెందిన రచయిత, నటుడు, నిర్మాత భూపేన్ హాజారికా పేరును ఈ వంతెనకు పెట్టారు. భూపేన్ హాజారికా సేతుగా నామకరణం చేసింది. హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో దీన్ని నిర్మించింది. 2011 నవంబరులో నిర్మాణాన్ని ప్రారంభించి 2017లో పూర్తిచేసింది. ఈ వంతెన వల్ల అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రకృతి దృశ్యాలను వీక్షించడానికి, బౌద్ధారామాలను చూడాలనుకునేవారు ఈ వంతెన మీదగా ప్రయాణం చేయవచ్చు.

తిన్‌సుకియాకి 17 కిలోమీటర్ల దూరంలోని బెల్ టెంపుల్ ఉంది. ఇక్కడ కొలువైన పరమ శివుడికి ఒక గంట బహూకరిస్తే కోర్కెలు నెలవేరతాయన్నది భక్తుల నమ్మకం. ఇక్కడ ఉన్న పెద్ద మర్రిచెట్టుకు గంటను కట్టి భక్తులు తమ కోర్కెలు ఆ భగవంతుడికి విన్నవించుకుంటారు.

## నకిలీ గేమింగ్ యాప్ ప్రమోటర్ల నుండి రూ.17.32 కోట్లు స్వాధీనం

### కోల్‌కతాలో ఇడి బృందాల దాడుల్లో బయటపడిన ఘరానా దోపిడీ



**న్యూఢిల్లీ, కోల్‌కతా, సెప్టెంబరు 10:** మనీలాండరింగ్ విచారణలో భాగంగా కోల్‌కతాకు చెందిన మొబైల్ యాప్ కంపెనీ ప్రమోటర్ల నుండి శనివారం దాదాపు రూ.17.32 కోట్లు స్వాధీనం చేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఒక పడకపై రూ.500 నోట్లకట్టలు, విడిగా ఒక కవర్‌లో రూ.2,000, 200 నోట్లు ఉన్న ఒక ఫొటోను ఫెడరల్ ఏజెన్సీ విడుదల చేసింది. ఇ నగ్గెట్స్ పేరుతో గేమింగ్ యాప్ ఆరు ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందని ఇడి చెప్పింది. అమిర్‌ఖాన్ అనే అతను మరికొంతమందితో కలిసి ప్రమోటర్‌గా గుర్తించబడుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక నివేదికలో పేర్కొంది. వీరి వద్ద చేసిన సోదాల్లో దొరికిన రూ.17.32కోట్ల నగదు ఉందని ఇడి చెప్పింది. 2021 ఫిబ్రవరిలో ఈ కంపెనీ, ప్రమోటర్లపై కోలకతా పోలీసులు మనీలాండరింగ్ కేసు పెట్టితో పాటు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫెడరల్ ఏజెన్సీ అధికారులు కోల్‌కతాలోని కోర్టును ఆశ్రయించే ముందు పార్క్‌స్ట్రీట్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. నెసార్ అహ్మద్ ఖాన్ అనే వ్యక్తి కొడుకు అమీర్‌ఖాన్ నగ్గెట్స్ పేరుతో మొబైల్ గేమింగ్ అప్లికేషన్‌ను రూపొందించాడన్నారు. దీంతోనే అతను పబ్లిక్‌ను మోసం చేశాడని ఏజెన్సీ ఆరోపించింది. ఈ యాప్‌లో చేరిన వినియోగదారులు పెట్టుబడిపై కమిషన్ తీసుకోవచ్చని, అదేవిధంగా విత్‌డ్రా కూడా సులువుగా చేసుకోవచ్చని జనాన్ని నమ్మించారన్నారు.

## కేరళలో ప్రవేశించిన భారత్‌జోడోయాత్ర

### తమిళనాడు, కేరళ సరిహద్దుల్లో రాహుల్‌కు ఘనస్వాగతం

**తిరువనంతపురం, సెప్టెంబరు 10:** తమిళనాడులోని కన్యాకుమారినుంచి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడో యాత్ర కేరళలోకి ప్రవేశించింది. కేరళప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ కూడా కేరళలోకి ప్రవేశించిన భారత్‌జోడోయాత్రకు ఘనంగా స్వాగతం పలికింది. మిలేకదమ్, జుడే వతన్ నినాదంతో మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొంటున్న ఈ యాత్రలో ఇప్పటికి మూడురోజులుపూర్తి అయ్యాయి. రోజుకు సగటున 24 కిలోమీటర్ల మేర యాత్రనునిర్వహిస్తున్న కాంగ్రెస్‌శ్రేణులు ప్రముఖులందరినీ కలుసుకుంటున్నారు. యాత్రవెంబడి సామాన్యుల ఘోష కళ్లకుకట్టినట్లు విపడుతోందని ఆయన అన్నారు. కేరళ తమిళనాడు సరిహద్దుల్లోని చెరువువరకోణం, పరస్సల ప్రాంతాలకు చేరుకున్న భారత్‌జోడో యాత్రకు కెపిసిసి అధ్యక్షుడు కె.సుధాకరన్, అసెంబ్లీలో విపక్షనేత విడి సతీషన్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారిఖ్ అన్వర్, మాజీ సిఎం ఊమెన్‌చాంది, మాజీ విపక్షనేత రమేష్‌చెన్నితలయుడిఎఫ్ కన్వీనర్ ఎంఎం హసన్ జోడోయాత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ కోడిక్కున్నిల్‌సురేష్ ఇతర కాంగ్రెస్‌నాయకులు ఎదురేగి స్వాగతం పలికారు. కన్యాకుమారినుంచి పాదయాత్రలో ఎఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

కేరళలో ఈ యాత్ర తిరువనంతపురంనుంచి త్రిసూరువరకూ కొనసాగుతుంది. ఏడుజిల్లాల్లో యాత్రకొనసాగించేందుకు రాష్ట్రనాయకులు ఏర్పాట్లుచేసారు. త్రిసూరునుంచి నీలంబూర్‌మీదుగా కొనసాగుతుంది. ఉదయం ఏడు గంటలనుంచి 11 గంటలవరకూ తిరిగి సాయంత్రం నాలుగు గంటలనుంచి రాత్రి ఏడుగంటలవరకూ కొనసాగిస్తున్నారు. యువత, పార్టీ కార్యకర్తలు, రైతులు, వివిధరంగాల కార్మికులతో రాహుల్‌ముఖాముఃఖ చర్చలుజరుపుతున్నారు. రాహుల్‌తో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించేవారికోసం కెపిసిసి సబ్‌కమిటీలను ఏర్పాటుచేసింది. కెపిసిసి కేంద్ర కార్యాలయంలో 24 గంటలపాటు కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసారు. రిసిప్షన్‌కమిటీలు అన్ని జిల్లాల్లోను ఏర్పాటుచేసారు.

# సమతామూర్తి ప్రాంగణంలో లక్షమందితో భగవద్గీత పారాయణం

**త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ● వైభవంగా శ్రీవైష్ణవ ప్రతిభా పురస్కారాలు, ప్రోత్సాహకాల ప్రదానం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** షాద్‌నగర్ సమీపంలోని ముచ్చింతల్‌లో శ్రీ రామానుజచార్య సమతామూర్తిని ఏర్పాటు చేసి సంవత్సరం కావస్తున్న శుభసందర్భంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒకరోజు లక్షమందితో భగవద్గీత పారాయణానికి ఏర్పాటు చేస్తున్నట్లు పరమహంస పరివ్రాజక త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయ ర్‌స్వామి సెలవిచ్చారు. విద్యార్థులకు చదువులతోపాటు సనాతనధర్మం, దైవభక్తి, దేశభక్తి, పెద్దలయెడ మమకారం, ప్రేమానుబంధాలను పెంపొందింపజేయాలని గురువులకు, తల్లిదండ్రులకు సూచిస్తూ, హిందూ సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని స్వామీజీ ప్రబోధించారు. శ్రీవైష్ణవ సేవాసంఘం తెలంగాణ, ఎస్.వి.ఎస్.ట్రస్ట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శ్రీవైష్ణవ ప్రతిభా పురస్కారాలు ప్రోత్సాహకాల ప్రదానోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీవైష్ణవ సేవాసంఘం అధ్యక్షుడు శృంగారం తిరువేంగతాచార్యులు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, విశిష్ట అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి, ఆత్మీయ అతిథులుగా మాజీ కేంద్రమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి, కె.రామాచారి,



శ్రీవైష్ణవ విద్యార్థికి ఉత్తమ విద్యార్థి ఉన్నత ప్రతిభా పురస్కారం ప్రదానం చేస్తున్న చినజీయర్‌స్వామి, రమణాచారి, వేణుగోపాలాచారి

బాలుగోవర్ధన శ్వేతారఘురాం, కండ్లకుంట యాదగిరాచార్యులు, చిలుకమర్రి లక్ష్మీనాథాచార్యులు, మోహన సేనాపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చినజీయర్‌స్వామివారి కరకమలాలమీదుగా 2022వ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమగ్రేడ్ సాధించిన శ్రీవైష్ణవ విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి ఉన్నత ప్రతిభా పురస్కారాలు, ఆర్థికంగా వెనుకబడిన శ్రీవైష్ణవ విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థిక సహాయం, సంప్రదాయ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు; డా. కె.బి.శ్రీనివాసచార్యులు, కాందూరి విజయకృష్ణ, గోవర్ధన శ్వేతారఘురాంలను ఘనంగా సత్కరించి

**శ్రీవైష్ణవ విశిష్ట వ్యక్తి పురస్కారాలు;** శేషభట్టర్ వెంకటాచార్యులు, శ్రీనివాసాచార్యులు, డా. ముడుంబై పురుషోత్తమాచార్యులులను ఘనంగా సత్కరించి దేశికోత్తమ పురస్కారాలతోపాటు సరిగమప-2022 విజేతగా నిలిచిన సముద్రాల శృతికకను అభినందన సత్కారం గావించి ఎంతగానో అభినందించి శుభాశీస్సులు అందజేసి, స్వయంకృషితో ఎదిగిన వారిని ప్రోత్సహించాలని, శ్రీవైష్ణవులు తమ సంపాదనలో కనీసం రెండుశాతం ఇలాంటి సంస్థలకు ఆర్థిక సహకారం అందిస్తే భవిష్యత్తులో మరింత మందికి ప్రోత్సాహాన్ని అందజేసే అవకాశం కలుగుతుందని సూచించారు.

# ప్రేమజంట ఆత్మహత్య




గొట్టె మహేష్, స్వప్న (ఫైల్)

**ములుగు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ములుగు మండలం అడవిమజీద్ శివారులో ప్రేమజంట ఒకే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ములుగు మండలం మాదిపల్లి గ్రామానికి చెందిన గొట్టె మహేష్(29), మర్కుక్ మండలకేంద్రానికి చెందిన స్వప్న(19)లు గత కొంత కాలంగా ప్రేమిం చుకుంటున్నారు. గతంలో ఇరువురిపై ములుగు, మర్కుక్ పోలీస్‌స్టేషన్లలో మిస్సింగ్ కేసులు సైతం నమోదయ్యాయి. వీరిద్దరికి పోలీసు కౌన్సెలింగ్ ఇచ్చి నచ్చజెప్పినా వీరి వైఖరి మారలేదు. ఏడు సంవత్సరాల క్రితం మహేష్‌కు భవానందపూర్ గ్రామానికి చెందిన వేరే అమ్మాయితో వివాహం జరిగింది. మహేష్ భార్య ప్రస్తుతం గర్భవతి. శనివారం ఉదయం అడవిమజీద్ గ్రామ శివారులో కొండపోచమ్మ జలాశయం సమీపంలో మహేష్ వ్యవసాయ పొలం వద్ద ఇరువురు ఒకే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. తాము ఎక్కడ ఉన్నది తెలిసేవిధంగా మహేష్ మేనమామ ఫోన్‌కు లొకేషన్ పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మహేష్‌తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ములుగుఎస్ఐ రంగ కృష్ణ తెలిపారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన పాల్వాయి స్రవంతి



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు అభ్యర్థిని పార్టీ అధిష్టానం ప్రకటించి ఎంపిక చేసిన నేపథ్యంలో శనివారం టికెట్ ఆశించిన మరో అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డితో కలిసి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దగ్గరకు వెళ్లారు. ఈ సందర్భంగా మునుగోడు అభ్యర్థి స్రవంతిని గెలిపించేందుకు కృషిచేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

## అనాథగా బిసి సంక్షేమశాఖ

- ● హాస్టళ్లు ,గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నా ఎవరూ పట్టించుకోవట్లేదు
- ● సిఎం కెసిఆర్ తక్షణమే స్పందించే ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలి
- ● బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎం.పి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 10ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసి సంక్షేమశాఖ అనాథశాఖగా మారిందని హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోలేని దుస్థితిలో ఉందని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. విద్యార్థుల మరణాలను తక్షణమే నివారించాలని అందుకు సిఎం కెసిఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వాహించాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టళ్లు, గురుకులాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి మరణాలను ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈమేరకు శనివారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన 16బిసి సంఘాల సమావేశం నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసి, ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు నరక కూపాలుగా మారిపోయాయని అనారోగ్యంతో విద్యార్థులు విషజ్వరాల బారినపడి, పాములు కరిచి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రతి హాస్టల్‌కు మెడికల్ అలవెన్స్ కింద యాభైవేల రూపాయలు మంజూరు చేయా లని ఖాళీగా ఉన్న వార్డెన్, వర్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే ప్రతి హాస్టల్ గురుకుల పాఠశాలలకు స్టాఫ్ నర్సు పోస్టు మంజూరు చేయాలని ఖాళీగా ఉన్న బిసి కమిషనర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నేతలు నీల వెంకటేష్, సి.రాజేందర్, వేముల రామకృష్ణ, లాల్‌కృష్ణ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జెఎం రాత పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్షకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి. దీనికి సంబంధించి జెఎన్టీయూ హెచ్ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, సింగరేణి డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ శనివారం ఈ ఫలితాలను విడుదల చేశారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను సింగరేణి వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. మొత్తం 177 పోస్టులకు గాను 77,898 మంది అభ్యర్థులు రాత పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. ఈ సారి నెగిటివ్ మార్కింగ్ విధానంలో పరీక్ష నిర్వహించగా 49,328 మంది అభ్యర్థులు కనీస అర్హత మార్కులు సాధించారన్నారు. 28,570 మంది పరీక్షలో అర్హత సాధించ లేకపోయారని వెల్లడించారు. కాగా పరీక్షల్లో ఆన్‌లైన్‌లో వచ్చిన అభ్యంతరాలు, సూచనలకు సంబంధించిన ఆయా సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌కు పంపించినట్లు తెలిపారు. వీటిని జెఎన్‌టియు హెచ్ నిపుణుల కమిటీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మూడు ప్రశ్నలకు సంబంధించి సరైన సమాధానం నాలుగు ఆప్షన్లలో లేదన్న విషయాన్ని నిర్ధారణ చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు ప్రశ్నలకు మూడు మార్కులను పరీక్ష రాసిన అభ్యర్థులందరికి కలపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత ఒకటికి రెండు సార్లు ఓఎంఆర్ షీట్లను అత్యంత పకడ్బందీగా చెక్ చేసుకున్న అనంతరం రాత పరీక్షలో మెరిట్ సాధించిన వారి ఫలితాలను విడుదల చేసినట్లు తెలియజేశారు.

## హడలెత్తిస్తున్న లంపి వైరస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పశువులకు వచ్చే లంపి వైరస్ వివిధ రాష్ట్రాలకు విస్తరిస్తుండడం కలవరానికి గురి చేస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీల్లో ఈ వ్యాధి విజృంభిస్తోంది. దీంతో ఆ రాష్ట్రాలతో పాటు, వాటి సరిహద్దు రాష్ట్రాలు సైతం పశువుల రవాణాపై బ్యాన్ విధించాయి. ఒక్క మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లో 2,171 పశువులకు ఈ వ్యాధి బారిన పడ్డాయి. వీటిలో 1,717 పశువులకు ఆరోగ్యం మెరుగుపడింది. ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు 77,534 జంతువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో తాజా రాష్ట్రాల నుండి వివిధ రాష్ట్రాలకు తీసుకువస్తున్న పశువుల రవాణాను నిషేధించాయి. ఈ నేపథ్యంలోనే పశువులు తెలంగాణలోకి రాకుండా ఉండేందుకు గాను పశు సంవర్ధక శాఖ అధికారులు సైతం కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మండలపల్లి శివార్లలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

# విభజించి గొడవ పెట్టాలని చూస్తున్న టీఆర్ఎస్, బిజెపిలు

## టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** టిఆర్ ఎస్, బిజెపిలు రెండు ఈ సమాజాన్ని విభజించి గొడవలు పెట్టాలని చూస్తున్నాయని టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికార ప్రతినిధులు కల్వ సుజాత, రియాజ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అస్సాం సిఎంను తీసుకుని వచ్చిన ఇక్కడ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని బిజెపి చూసిందన్నారు. హేమంత్ బిశ్వశర్మ ఇక్కడికి వచ్చినప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. రాష్ట్రానికి బిశ్వశర్మ రాకుండా కట్టడి చేయా లన్నారు. ఒక కేంద్రమంత్రి రాష్ట్రానికి వచ్చిన నరేంద్రమోడి బొమ్మ పెట్టలేదని అనడం సరికాదన్నారు. ఈ సమాజాన్ని విభజించి గొడవలు పెట్టాలని టిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయన్నారు. ప్రజల్లో వైశమ్యాలను తీసేయాలని రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారన్నారు. రాహుల్‌గాంధీ వేసుకున్న టీ షర్ట్‌పై బిజెపి నేతలు విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. బిజెపి గాడ్సే సిద్ధాంతాన్ని నమ్ముతుందన్నారు. కాంగ్రెస్ గాంధీని దేవుడిగా పూజిస్తుందని, ఏ పార్టీ అయినా భారత్ జోడో యాత్రను విమర్శిస్తే మీరే చిన్న వాళ్లు అవుతారన్నారు. రాజగోపాల్‌రెడ్డి అమ్ముడు పోయే వ్యక్తి, మీరు వెళ్లిపోయినందుకు



మేము సంతోషంగా ఉన్నామన్నారు. రాజ గోపాల్‌రెడ్డికి మునుగోడులో శాశ్వతమైన శిలాఫలకం వెయ్యబోతున్నామన్నారు. రాజగోపాల్‌రెడ్డిని ఎప్పుడు కూడా ప్రజలు రెండోసారి గెలువనివ్వరని, రెండవసారి గెలిచిన చరిత్ర లేదన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ లేకపోతే ప్రజాస్వామ్యం చచ్చిపోతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వసుజాత అన్నారు. దేశం కోసం ఆస్తులు ప్రాణాలను త్యాగం చేసి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్‌గాంధీ అన్నారు. మోడీ రూ.10లక్షల సూట్ వేస్తే నష్టం లేదు, రాహుల్‌గాంధీ రూ.40వేల టీ షర్ట్ వేస్తే మీకేంటి అన్నారు. మోడీ ధరించే కళ్లజోడు ఎనిమిది లక్షలు అన్నారు. మోడీ ఎక్కడ డిగ్రీ చదివాడంటూ ప్రశ్నించారు. ఫేక్ సర్టిఫికెట్ సృష్టించిన మోడీని జైల్లో పెట్టాలన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రకు దేశంలో ప్రజలు సంఘీభావం తెలుపుతున్నారన్నారు. దేశంలో అందరూ పేదలవుతుంటే ఆదాని ఒక్కడే ప్రపంచంలో నెంబర్‌వన్ కుబేరుడు అవుతున్నాడన్నారు. రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులో ఉన్న ఆదరణ ఏంటో అందరూ చూస్తున్నారన్నారు.

# అమీర్‌పేట్‌లో కళామందిర్ కొత్త షోరూం ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** కళామందిర్ మరో ముందడుగు వేసింది. 17 ఏళ్ల నాటి చీరలకు బ్రాండ్‌గా నిలిచిన కళామందిర్ హైదరాబాద్ అమీర్‌పేట్‌లోని తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 46 షోరూమ్‌లకు విస్తరించినట్లయ్యింది. అమీర్‌పేట్‌ని షోరూమ్‌ను హీరో నిఃల్, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ శనివారం నాడు ప్రారంభించారు. అందంగా రూపొందించిన ఈ షోరూమ్‌లో పట్టు చీరలు, చేనేత చీరలు వంటి ప్రసిద్ధి గాంచిన వస్త్రాలు అందుబాటులో ఉంచారు. అలాగే డిజైనర్ చీరలు, బనారస్, గద్వాల్, ఇకత్,కోట, పటోలా, పైదాని, కాంచీవరం, పైఠ్నీలు, పటోలాలు, గ్రామాలు మొదలైన వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఒక ప్రకటనలో కళామందిర్ షోరూమ్‌ల డైరక్టర్ కళ్యాణ్ తెలిపారు. చాలా సరసమైన ధరల్లో ఉత్తమమైన చీరలను పొందవచ్చన్నారు. కాగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల పేర్లు సూచించినట్లుగా కళామందిర్ అనేది స్త్రీలకు చీరల దేవాలయంగా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన డిజైనర్ చీరలతో కళామందిర్ మహిళలకు స్వర్గంగా కనిపించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.

స్త్రీలను దేవతలతో సమా నంగా చూడటం మన సంస్కృతికి నిదర్శన మని, ఈ కళామందిర్ షోరూమ్, అందులోని వస్త్రాలను వారికే అంకితమిస్తున్నట్ల ప్రకటించారు. ప్రతిభావంతులైన నేత కార్మికులు నేసిన చీరలు, ఇతర డిజైనర్ బ్రాండ్‌లకు భిన్నంగా ఉంటాయని వివరించారు. షోరూమ్‌లో చీరలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# తల్లీ బిడ్డల సంరక్షణకు కెసిఆర్ కిట్ పథకం

## ఇప్పటి వరకు 13,29,951 మందికి అందజేత

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యవంతులుగా ఎదిగేందుకు ఆటంకంగా ఉన్న పోషకాహార, ఇమ్యూనైజేషన్ లోపాను అధిగమించేందుకు కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్నది. మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న అనవసర సిజేరియన్ ప్రసవాలను అరికట్టుటకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచడమే ప్రభుత్వ లక్ష్యం, మాతా, శిశు మరణాలను తగ్గించుట కూడా ప్రభుత్వ సంకల్పం. ఇటువంటి ఉన్నత లక్ష్యాల సాధనకు వినూత్న వరవడితో దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్న కేసీఆర్ కిట్ పథకంతో ఆరోగ్య సూచికల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇద్దరు పిల్లల వరకు కేసీఆర్ కిట్ కింద ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన మగ శిశువుకు రూ. 12,000.. ఆడశిశువు పుడితే రూ. 13,000 ఆర్థిక సాయంగా నాలుగు విడతల్లో ప్రభుత్వం అందిస్తున్నది. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవానంతరం కూడా తల్లీబిడ్డకు అవసరం అయిన అన్ని రకాల వైద్య పరీక్షలు, ఇమ్యూనైజేషన్ వ్యాక్సినేషన్లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది. కేసీఆర్ కిట్ పథకాన్ని 2017 జూన్ 2న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచుట, ప్రసూతి మరణాలు, శిశుమరణాను తగ్గించడమే కేసీఆర్ కిట్ ప్రధాన లక్ష్యం. గర్భిణీకి అవాంతరాలు లేని ప్రభుత్వ వైద్య సంరక్షణను ప్రసవానంతరం కూడా అందించుటకు ఆయా ప్రాంతాల వైద్యులు, సిబ్బంది రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్నారు. ఈ పథకం ఇద్దరు జీవించి ఉన్న పిల్లలమకు మాత్రమే పరిమితం చేయబడింది. అయితే 2018 ఆగస్టు 2 నుంచి ప్రత్యేక ఆదివాసీ గిరిజన తెగల సంరక్షణ, మనుగడకు కేసీఆర్ కిట్ నిబంధనలు ప్రభుత్వం కొన్ని మినహాయింపులు ఇచ్చింది. తద్వారా అమలులోకి వచ్చిన నిబంధనల ప్రకారం కేసీఆర్ కిట్ ప్రయోజనాలను 2వ సంతానానికి మించిన చెంచు, కోలం, కొండారెడ్డిలు వంటి ప్రత్యేకించి ఆదివాసీ గిరిజన సమూహాలకు(పీవీటీజీలు) వర్తింప చేస్తున్నారు. ఈ పథకం కింద రిజిస్టర్ అయిన గర్భిణీకి



అవసరం అయిన టీకాలను, విటమిన్లను ప్రభుత్వం వైద్య సిబ్బంది ఉచితంగా అందిస్తున్నారు. కేసీఆర్ కిట్ పథకం కింద 2017 నుంచి ఇప్పటి వరకు 13,29,951 మంది లబ్ధిపొందారు. కేసీఆర్ కిట్ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1176.54 కోట్లు ఖర్చు చేసింది. అలాగే రూ. 243.68 కోట్లు ఖర్చు చేసి 11,82,014 కేసీఆర్ కిట్‌లను ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతి కిట్‌లో శిశువు ఆరోగ్య సంరక్షణకు అవసరం అయిన 15 రకాల వస్తువులను ప్రభుత్వం అందజేస్తున్నది.

# బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే

## మునుగోడులో కాంగ్రెస్ గెలుస్తుంది

### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** బిజెపికి ప్రత్యామాయం కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ముచ్చట, అక్బర్ బీర్బల్ కథలా ఉందన్నారు. వంకాయ కూర బాగుందంటే భజన బ్యాచ్ అంటున్నారన్నారు. కెసిఆర్ జాతీయ రాజకీయాల గురించి మాట్లాడితే ఆయన భజన మండలి ఆహా ఓహో అంటున్నారన్నారు. బిజెపికి ప్రత్యామాయం కాంగ్రెస్ అన్నారు. మొదటి నుంచి బిజెపికి మద్దతు ఇచ్చిన పార్టీ టిఆర్ఎస్ అని, జిఎస్‌టి నుంచి అన్ని అంశాల్లో కెసిఆర్ అండగా నిలి చారన్నారు. 80వేల పుస్తకాలు చదివిని కెసిఆర్ ఒక్కసారి మీ పాలన వెనక్కి తీరిగి చూసుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు, ఒక్కటి నెరవేరలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి ఏమైందంటూ ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు, జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి దేశ రాజకీయ గురించి మాట్లాడాలన్నారు. త్రిడి షో తప్ప ఏమీ లేదన్నారు. కాంగ్రెస్‌హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఇప్పుడు ఒక్కటి అమలు కావడం లేదన్నారు. కొత్త బిచ్చగాళ్లలాగా టిఆర్ఎస్, బిజెపి నేతలు కొట్లాడుతున్నారన్నారు. రేషన్ షాపుల వద్ద మరుగుదొడ్ల వద్ద మాఫోటోలు లేవంటే మా ఫోటోలు లేవని కొట్లాడుకుం టున్నారన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో మాసీటు కాదన్నారు. మునుగోడు మా సీటు మేమే దక్కించుకుంటామన్నారు. తాను కూడా ప్రచారానికి వెళ్తానన్నారు. నాకు సీనియారిటి వచ్చినప్పుడు గాంధీభవన్‌లో, ప్రియాంకగాంధీ వద్ద సమా వేశంలో హాజరవుతానన్నారు. అప్పటి వరకు నా నియోజకవర్గంలోనే ఉంటానన్నారు.

# గురుకులాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం

## స్వచ్ఛ గురుకులం పనితీరు అభినందనీయం:

### బోయినపల్లి వినోద్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు10:** ప్రభుత్వ గురుకులాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయనపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం షేక్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంల్లో జరిగిన స్వచ్ఛ గురుకుల వారోత్సవాలలో 6వ రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కాలేజీల ప్రిన్సిపల్ బాల స్వామి అధ్యక్షత వహించి విద్యాలయ ప్రగతిని వివరించారు. వర్షాకాల వ్యాధులు విస్తరిస్తున్న తరుణంలో స్వచ్ఛ గురుకులం కార్యక్రమాన్ని చేపట్టి ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దిన అధికారులను, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యా ర్థులను బోయినపల్లి వినోద్‌కుమార్ అభినందించారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ నిధి కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దళిత విద్యార్థులు విదేశాల్లోని విద్యా సంస్థలలో అభ్యసించడానికి ఆర్థిక చేయూతను అందిస్తున్నదని ఆయన తెలి పారు. రాష్ట్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యా ర్థులకు సలహా ఇచ్చారు. అంతకు ముందు ఎన్‌సిసి కాడెట్స్ ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

# తెలంగాణ డిజిపికి అసోం డిజిపి ఫోన్

## సిఎం పాల్గొన్న సభలో భద్రతా లోపాలపై చర్యలకు వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నగరంలో శుక్రవారం జరిగిన గణేష్ నిమజ్జన వేడుకల్లో అస్సాం సిఎం బిశ్వప్రసాద్ శర్మ పాల్గొన్న ఓ సభలో చోటుచేసుకు న్న భద్రతా లోపాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అస్సాం డిజిపి భాస్కర్ జ్యోతి మహంతా తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డికి ఫోన్ చేశారు. శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా మోజం జాహీ మార్కెట్ వద్ద భాగ్యనగర్ గణేష్ ఉ త్సవ సమితి నిర్వహించిన ఓ వేదికపై అస్సాం సిఎం బిశ్వప్రసాద్ పాల్గొనడం తెలిసిందే. ఇదే వేదికపై వున్న టిఆర్ఎస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్ మైకును బలవంతంగా లాక్కొని, అస్సాం సిఎంపై విమర్శలు చేసేందుకు యత్నించడం విదితమే. ఈ ఘటనతో వేదికపై వున్న ప్రముఖులు షాక్‌కు గురికాగా అక్కడే వున్న పోలీసులు వ్యాస్‌ను బలవంతంగా కిందకు దించి, పోలీసు స్టేషన్‌కు తరలించడంతో వివాదం సద్దుమణిగింది. ఇదే సమయంలో ఈ ఉదంతం రాజకీయంగా దుమారం రేపింది. ఒక రాష్ట్రానికి సిఎంగా వున్న నాయకుడు పాల్గొన్న వేదికపై భద్రతాపరమైన లోపం వుండడంపై విమర్శలు రేగాయి. దీనిపై పోలీసు శాఖ విచారణకు ఆదేశించింది. ఇదే సమయంలో ఈ ఘటనపై అస్సాం డిజిపి భాస్కర్ జ్యోతి మహంతా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన శనివారం తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డికి ఫోన్‌చేసి దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఐదేళ్లలో 1,874 బిలియన్ యూనిట్లకు చేరనున్న విద్యుత్

## ముసాయిదా ప్రణాళికలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు10, ప్రభాతవార్త:** వచ్చే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా విద్యుత్ 1,874 బిలియన్ యూనిట్లకు చేరుకుంటుందని కేంద్రం అంచనా వేస్తోంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) రూపొందించిన ఒక ముసాయిదా ప్రణాళికలో ఈ విషయాన్నిపేర్కొంది. మార్చి నెలతో ముగిసే 2027 సంవత్సరాలలో 165.3గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనుంది. వీటిలో ఎక్కువ భాగం పునరుత్పాదక ఇంధనం నుండి విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేసింది. అలాగే కొత్త సోలార్ ప్లాంట్లు 92.6 గిగా వాట్ల సామర్థ్యం, పవన శక్తి 25 గిగా వాట్ల సామర్థ్యం, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న బొగ్గు ఆధారిత సామర్థ్యం కలిగిన 25.8 గిగా వాట్లు, న్యూక్లియర్ ప్లాంట్‌లు మరో 7గిగా వాట్ల సామర్థ్యం కలిగినవి ఉన్నాయి. 2027 సంవత్సరం మార్చి నెలతో ముగిసే ఐదేళ్లలో 4.62 గిగా వాట్ల మొత్తం సామర్థ్యం కలిగిన 11బొగ్గు ఆధారిత ప్లాంట్లను కేంద్రం రిటైర్ చేయనుంది. అయినప్పటికీ దేశంలో విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధానమైనది కాగా, అందుకుగాను ఇంధన అవసరం 3.8 శాతం పెరుగుతుందని అంచనా వేసింది. 2021-22 సంవత్సరాల్లో 1,320 బిలియన్ యూనిట్ల డిమాండ్ నుండి సగటున 7.2 శాతం వార్షిక వృద్ధిని సూచిస్తూ ముసాయిదా ప్రణాళికలో వెల్లడించింది. ఇదే సమయంలో విద్యుత్ డిమాండ్ 4 శాతానికి పైగా పెరిగింది.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణకు కృషి చేయండి

## మంత్రి హరీష్ రావుకు ఆర్‌జేడీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు త్వరగా వచ్చేలా కృషి చేయాలని ఆర్‌జేడీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుమార్, గోవర్ధన్, పరుశురాం, రామచంద్రారెడ్డి తదితరులు శనివారం మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. కాంట్రాక్ట్ జూనియర్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ విషయంలో ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ లభించడం పట్ల మంత్రికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందోని,ఈవిషయంలో మంత్రి హరీష్‌రావు కృషి మరువలేనిదన్నారు.కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ త్వరగా పూర్తి చేయాలని కొద్ది రోజుల క్రితం జరిగిన విద్యాశాఖ, ఆర్థికశాఖ మంత్రుల సమావేశంలోనూ ఆర్థికశాఖ మంత్రి ఆదేశించినట్టున్న వార్తలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

# 12 నుంచి మళ్లీ సంజయ్ పాదయాత్ర

## నాలుగో విడతయాత్రకు అంతా సిద్ధం: కుత్బుల్లాపూర్ నుంచి పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు పాదయాత్ర



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఈనెల 12వ తేది నుంచి చేపట్టబోయే నాలగవ విడత ప్రజాసంరగామ యాత్ర కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం అయ్యాయి. ఈసారి మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని ప్రాంతాల మీదుగా బండి సంజయ్ పాదయాత్ర కొనసాగుతుంది. గణేష్, విజయదశమి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఈ సారి పాదయాత్ర 10 రోజులకే పరిమితిచేశారు. కుత్బుల్లాపూర్, కుకట్‌పల్లి, సికింద్రాబాద్, కంటోన్మెంట్, మల్కాజిగిరి, మేడ్చేల్, ఉప్పల్, ఎల్‌బినగర్, ఇబ్రహింపట్నం మీదుగా పాదయాత్ర కొనసాగ నుంది. పాదయాత్రకు సంబంధించిన వివరాలను పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌వి సుభాష్, పాదయాత్ర సహ ప్రముఖ్ వీరేందర్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి కలిసి బిజెపి రాష్ట్ర నప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, పాదయాత్ర ప్రముఖ్ డా.జి.మనోహార్‌రెడ్డి మాట్లాడారు. ఈసందర్భంగా పాదయాత్ర షెడ్యూల్ వివరాలను వెల్లడించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ మూడవ విడత పాదయాత్ర విఫలం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించిందన్నారు. అనుమతి లేదని పోలీసులు అబద్దాలు ఆడుతూ పాదయాత్రకు ఇచ్చిన అనుమతిని కూడా రద్దు చేశారని, పాదయాత్రలో ఉన్న బండి సంజయ్‌ను అరెస్టు చేశారని, వాహనాలు ధ్వంసం చేశారన్నారు. కార్యకర్తలపై దాడి చేసి గాయపరిచారన్నారు. అయినప్పటికీ న్యాయస్థానాన్ని ఆశ్రయించి పాద యాత్రకు అనుమతి తెచ్చుకున్నామన్నారు. చివరి మూడు రోజుల్లో చేయాల్సిన పాదయాత్ర లక్ష్యాన్ని ఒకటిన్నర రోజుల్లోనే పూర్తిచేసినట్లు తెలిపారు.

ఈ సారి బండి సంజయ్ నాలగవ విడత పాదయాత్ర ఈనెల 12వ తేది నుంచి 22వ తేది వరకు మల్కాజిగిరి పార్లమెంటులో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గణేష్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని 10 రోజులకే పాదయాత్రను పరిమితం చేసినట్లు తెలిపారు. ఈ పాదయాత్ర మూడు కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉండడంతో ఆయా కమిష నరేట్లకు పాదయాత్ర వివరాలను అందిజేసామని, అనుమతిపై రాతపూర్వక అనుమతి ఇవ్వలేదని, తాము ఇచ్చినట్లుగానే భావిస్తున్నామన్నారు.

ఈనెల 12వ తేదిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని చిత్తారమ్మ ఆలయం వద్ద 10.30గంటలకు పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు. 11గంటలకు సమీపంలోని రాంలీల మైదానంలో ప్రారంభం అవుతుందని, ఈ సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్ పాల్గొన్నారు. అక్కడి నుంచి కుకట్‌పల్లి, సికింద్రాబాద్, కంటోన్మెంట్, మల్కాజిరిగి, ఉప్పల్, ఎల్‌బినగర్, నియోజకవర్గాల నుంచి పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో పాదయాత్ర ముగుస్తుందన్నారు. ముగింపు సభకు జాతీయ నాయకులు హాజరు అవుతారన్నారు. ఇప్పటి వరకు 40 అసెంబ్లీ నియో జకవర్గాలలో పాదయాత్ర పూర్తికొనసాగిందన్నారు. 4వ విడతతో మొత్తం 48 అసెంబ్లీ నియోజక వర్గాలలో పాదయాత్ర పూర్తికానుందన్నారు.

ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్‌లో భిన్నమైన సమస్యలు ఉన్నాయన్నారు. ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్లు, పూర్తయినా లబ్దిదారులకు అందని ఇండ్లు, ట్రాఫిక్‌ను వదిలేసి చలానాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లకే పరిమితం అవుతున్న పోలీసులు తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని రానున్నారు. కాలుష్యం, డంపింగ్ యార్డు, డ్రైనేజీ, ఫ్లైఓవర్లు, చెరువుల కబ్జా తదితర అంశాలపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్రచేస్తుందన్నారు. గతంలో అడ్డుకోవాలనుకున్న వారికి ఏమైందో అందరికి తెలుసునన్నారు. పోలీసులు అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా పాదయాత్రను కొనసాగించి తీరుతామన్నారు. లేకపోతే కోర్టును ఆశ్రయిస్తామని, ఇది కాలినడక మాత్రమేనని, ఎవరికి ఇబ్బందులు ఉండవన్నారు.



## గణేశ్‌నిమజ్జనంలో మహారాష్ట్రవ్యాప్తంగా 20 మంది మృతి

### పలుచోట్ల మండపాలపై కూలిన చెట్లు, విద్యుదాఘాతాలు

**ముంబయి,సెప్టెంబరు 10:** గణేశనిమజ్జనోత్సవాల సందర్భంగా మహారాష్ట్రలో కనీసం 20 మంది వరకూ చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ముంబయిలో గణపతి నిమజ్జనం సందర్భంగా శబ్దకాలుష్యం రెండేళ్ల గరిష్టానికి చేరుకుంది. 120 డెసిబెల్స్‌గా ఉన్నట్లు తేలింది. 14 మంది వ్యక్తులు నదుల్లో కొట్టుకునిపోగా మరో ఆరుగురు విభిన్న సంఘటనల్లో రాష్ట్రంలోచనిపోయినట్లు పోలీసులు శనివారంప్రకటించారు. పదిరోజుల గణేశ్ చతుర్థిపూర్తిచేసిన తర్వాత శుక్రవారం అనంత చతుర్దశి సందర్భంగా పూర్తి అయ్యాయి. వార్ధ జిల్లాలో నలుగురు కొట్టుకునిపోగా సవంగిలో ముగ్గురు, దేవ్లిలో ఒకరు చొప్పున కొట్టుకుని పోయారు. అహ్మద్‌నగర్‌జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలే చోటుచేసుకున్నాయి. ఇద్దరు వ్యక్తులు కొట్టుకునిపోయారు. సూపా, బెల్వాండిల్లో ఈసంఘటనలుజరిగాయి. అలాగే జలగాంవ్‌జిల్లాలో ఇద్దరుచనిపోయారు. చాలిస్‌గాంవ్, జామ్నర్‌లలో ఒక్కొక్కరుచొప్పున చనిపోయారు. గణేశ నిమజ్జనం సందర్భంగా నాగ్‌పూర్‌లోని సక్కర్దరా వద్ద నలుగురు వ్యక్తులు రోడ్డుప్రమాదంలోచనిపోయారు. 55 ఏళ్ల మహిళతోపాటు మరో నలుగురికి తీవ్రగాయాల య్యాయి. థాణెలోని కోల్బాద్ ప్రాంతంలో ఒక పెద్ద చెట్టు గణేశ మండపంపై కూలిపోవడంతో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. వాద్గర్ కోలివాడాలో విద్యు దాఘాతానికి 11 మంది వ్యక్తులు, ఒక తొమ్మిది నెలల పసికందు కూడా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. కాగా ముంబయి మహానగరంలో ఎలాంటి అనుచిత సంఘటనలు లేవని పోలీసులు వెల్లడించారు.

గణేశనిమజ్జన యాత్ర ప్రశాంతంగా కొనసాగిందని అన్నారు. అయితే మహానగరంలో శబ్దకాలుష్యం రెట్టింపు అయిందని పర్యావరణ పరిరక్షకులు చెపుతున్నారు. 2019లో నగరంలో 121.3 డెసిబల్స్ ఉంటే 2020లో 100.7 డెసిబల్స్‌కాగా 2021లో 93.1 డెసిబల్స్ మేర ఉన్నట్లు ఆవాజ్ ఫౌండేషన్ స్వచ్ఛందసంస్థ ప్రకటిం చింది. ఈ ఏడాది ముంబయిలోని ఒపేరా హౌస్‌వద్ద 120.2 డెసిబల్స్‌కు శబద్దకాలుష్యం నమోదయినట్లు సంస్థ వెల్లడించింది.

# మళ్లీ అమరావతి మహోద్యమం

## వచ్చే ఎపి అసెంబ్లీ సమావేశాల్లో మూడు రాజధానుల బిల్లుపెట్టే అవకాశం



**సచివాలయం సెప్టెంబర్10, ప్రభాతవార్త:** ఈ నెల 15నుంచి జరగనున్న అసెంబ్లీసమావేశాల్లో మూడు రాజధానులపై బిల్లు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్టు తెలుస్తోంది. తాజాగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొడాలి నానిచేసిన వ్యాఖ్యలు బలం చేకూరు స్తున్నాయి. మరోవైపు 29 గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి ఈ నెల 12 నుంచి గ్రామ సభలు నిర్వహించాలంటూ ప్రభుత్వం నోటిఫికేషన్‌ఇచ్చింది. గతంలోనూ మూడు రాజధా నుల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు తాడే పల్లి, మంగళగిరి, తుళ్లూరు మండలాలను కలిపి కార్పోరేషన్‌గా ఏర్పాటు చేస్తామంటూ గ్రామ సభలు నిర్వహించారు. మరోవైపు రాజధాని అమరావతి రైతులు ఏకైక రాజధానిగా అమరా వతిని కొనసాగించాలని.. రాజధానిని అభివృద్ధి చేయాలంటూ అమరావతి టు అరసవల్లి పాద యాత్రకు ఈ నెల 12 నుంచి శ్రీకారం చుట్టారు. ఇదే సందర్భంలో అమరావతి పాద యాత్ర ఉత్త రాంధ్రలోని ప్రధాన ప్రాంతాలమీదుగా సాగనుంది. ఈతరుణంలో ఉత్త రాంధ్ర వాసులు అమరావతి మద్దతుదారులపై భౌతికదాడులకుదిగే అవకాశం ఉందనేసాకుతో పాద యాత్రకు అనుమతులకు నిరాకరించింది. దీంతో రైతులు రాష్ట్ర న్యాయ స్థానాన్ని ఆశ్రయించడంతో షరతులతో కూడిన అనుమతలు ఇచ్చింది. గతంలో న్యాయస్థానం టు దేవస్థానం పేరుతో అమరావతి నుంచి తిరుమతి వరకు రాయల సీమలోని పలు ప్రాంతాల మీదుగా పాదయాత్రను చేసి అమరావతి రైతులు తమ వాదనను బలంగా తీసుకెళ్లారు. ఇప్పుడు కూడా కోస్తాంధ్ర జిల్లాలను కలుపుకుంటూ ఉత్తరాంధ్ర వరకు అమరావతి రైతులు తమ వాదనను వినిపించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో అసెంబ్లీ సమావేశా ల్లోనే మరోసారి మార్పులతో కూడిన సమగ్రమైన బిల్లును తీసుకొచ్చి మూడు రాజధానులపై వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసే అవకాశం ఉంది. ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయి 8 సంవత్సరాలు గడిచిన ప్పటికి రాష్ట్ర రాజధాని విషయంలో స్పష్టత రాకపో వడంపైన్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది. మూడు రాజధానులు అంటూ వైఎస్సార్సీ ప్రభుత్వం కూడా మూడేళ్ల నుంచి ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇతర రాష్ట్రాలలోనినగరాలకు ధీటుగా మనం ఒకప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసుకోలేక పోతున్నామని రాష్ట్ర ప్రజలు సైతం పెదవివిరుస్తు న్నారు. రాజధానిపై ఇన్ని పరిణా మాల మధ్య రాజధాని అంశం ఎటు దారితీయ నుందో అని ప్రజలు గందరగోళానికి గురువు తున్నారు.

## త్రిపుర రాజ్యసభ స్థానానికి మాజీ సిఎం విప్లబ్ దేవ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** త్రిపురలో జరగనునన రాజ్యసభ ఉప ఎన్నికకు బిజెపి హైకమాండ్ మాజీ సిఎం బిప్లబ్‌దేబ్‌ను నామినేట్‌చేసింది. ఈనెల 22వ తేదీ త్రిపురలో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. మాజీ సిఎం తనను రాజ్యసభకు ఎంపికచేసినందుకుగాను ప్రధానిమోడీ, జెపినడ్డా, అమిత్‌షాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకూ ఎంపిగా కొనసాగిన డా.మాణిక్‌సాహా రాజీనామాచేసి త్రిపుర ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టడంతో ఖాళీ అయిన స్థానంలో బిప్లబ్‌దేవ్‌కు బిజెపి హైకమాండ్ ఛాన్స్ ఇచ్చింది. త్రిపుర అభివృద్ధి, రాష్ట్రప్రజల సంక్షేమానికి పాటుపడేందుకే తాను లక్ష్యం నిర్దేశించుకున్నట్లు బిప్లబ్‌ప్రకటించారు. త్రిపురలోని వామపక్ష ఫ్రంట్ మాజీ ఆర్థిక మంత్రి ఎమ్మెల్యే భానను లాల్‌సాహాను రాజ్యసభ ఉపెన్నిక అభ్యర్థిగా ప్రకటించింది. మరోపక్క ఎంపిగా ఎన్నికకానున్న బిప్లబ్‌దేవ్‌ను సంస్థాగత కార్యక్రమాలకు కూడా బిజెపి నియమించింది. హర్యానా పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ప్రకటించింది. ఈ ఏడాదిమేనెలలోనే బిప్లబ్ ముఖ్యమంత్రిగా రాజీనామాచేసారు. ఆయనస్థానంలో అప్పటి ఎంపి మాణిక్‌సాహా ఎన్నికయ్యారు. త్రిపురలో సుదీర్ఘకాలం బిజెపి అధికారంలోకొనసాగేటట్లు చూడటమే మా లక్ష్యమని బిప్లబ్ అప్పట్లోప్రకటించారు.

## పూల వ్యాపారి హత్య కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

**ప్రభాతవార్త-ఏలూరు:** పూల వ్యాపారంలో నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశ్యంతో ఒక వ్యక్తిపై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేసి మృతికి కారకులైన నలుగురు వ్యక్తులను టు టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏలూరు డిఎస్పీ జివి.పైడేశ్వరరావు చెప్పారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరంలోని కొత్తపేట ప్రాంతంలో బోను నాగేశ్వరరావు, పూతి ఆంజనేయులు, బుర్లవారివీధికి చెందిన చల్లా మణికుమార్ అలియాస్ మణికంఠ, గాడివారి వీధికి చెందిన రెళ్ల విజయ్ కుమార్‌లు కలిసి పూల వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా వీరి మధ్య వ్యాపార లావాదేవీల కారణంగా సక్యత దెబ్బతినడంతో మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. ఈ తరుణంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంలో వీరి ముగ్గురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో దీంతో ఎలాగైనా విజయ్ కుమార్ అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన రాత్రి 10.30 గంటల సమయంలో బోను నాగేశ్వరరావు, మణికుమార్ వీరి స్నేహితులైన గాడివారివీధికి చెందిన పూతి ఆంజనేయులు, లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న గాడివారివీధికి చెందిన గాడి అశోక్ కుమార్, బోను దుర్గారావులు గాడివారి వీధిలో గల గౌరీ పరమేశ్వరి ఆలయం వద్ద అందరూ మద్యం సేవిస్తున్న సమయంలో అటుగా వస్తున్న విజయ్ కుమార్‌ని అడ్డుకుని అతనితో ఘర్షణకు దిగి నాగేశ్వరరావు అనే వ్యక్తి ప్రక్కనే వున్న బడ్డీ కొట్టు తాళంతో విజయకుమార్ తల వెనుక భాగంలో కొట్టాడు. అనంతరం మణికుమార్ అదే తాళం కప్ప తీసుకుని విజయ్ కుమార్ తలపై, ముఖంపై విచక్షణారహితంగా దాడిచేశాడు. తర్వాత పూతి ఆంజనేయులు, అశోక్ కుమార్, దుర్గారావులు చేతులు పట్టుకుని విజయ్ కుమార్‌ను ఇష్టానుసారంగా దాడిచేసి పరార య్యారు. దీంతో విజయ్ కుమార్ ఆ దెబ్బలతోనేఇంటికి చేరుకుని అపస్మారకస్థితిలో ఇంటి ముందు పడివుండటాన్ని గమనించిన భార్య వెంటనే చికిత్సనిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించింది. అనంతరం రంజన ఫిర్యాదు మేరకు టు టౌన్ సిఐ డి.వి.రమణ ఆధ్వర్యంలో ఎస్ఐ జ్యోతి బసు పర్యవేక్షణలో ఏఎస్ఐ అర్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయ్ కుమార్ మృతి చెందాడు. దీంతో కేసును హత్య కేసుగా మార్పు చేసి జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు డిఎస్పీ పైడేశ్వరరావు పర్యవేక్షణలో టు టౌన్ సిఐ రమణ దర్యాప్తు వేగవంతం చేశారు.

# 27 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

## సంతృప్తికరంగా భక్తులకు వాహనసేవల దర్శనం

## అక్టోబర్ 11నుంచి హైదరాబాద్‌లో శ్రీవారి వైభవోత్సవాలు

**తిరుమల,సెప్టెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కారణంగా రెండేళ్లు భక్తుల మధ్య దేవదేవుడు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు నిర్వహించలేక పోయామని, సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు ఆలయ నాలుగు మాఢవీధుల్లో అంగరంగవైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నాలుగుమాఢ వీధుల్లోని గ్యాలరీల్లో ఉండే ప్రతి భక్తునికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అక్టోబర్ 11నుంచి 15వతేదీ వరకు ఐదురోజులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహిస్తా మన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి సేవలను తిలకించి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం సందర్భంగా ముందుగా భక్తులనుద్దేశించి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రసంగిం చారు. ఈనెల 27వతేదీ నుంచి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నామన్నారు. ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశామని ఇఒ తెలిపారు. సెప్టెంబర్ 26వతేదీ రాత్రి 7గంటల నుంచి 8గంటల మధ్య అంకురార్పణ జరుగు తుంది. 27వతేదీ సాయంత్రం 5.15-6.15 గంటల మధ్య మీనలగ్నం లో ధ్వజారోహణం, రాత్రి 9గంటల నుంచి 11గంటల వరకు పెద్ద శేషవాహనసేవ ఉంటుంది. 27వతేదీ సాయంత్రం రాష్ట్రముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు.



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే అమలుచేయాలని టిటిడి నిర్ణయిం చిందన్నారు. సాధారణరోజుల్లో తిరుమలలోని అన్నప్రసాదం భవనంలో ఉదయం 9గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుంచి రాత్రి 11.30గంటల వరకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. గరుడసేవరోజు అర్ధరాత్రి 1గంట వరకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. వాహనసేవలముందు ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల నుంచి అపురూపమైన కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సనాతన ధర్మవ్యాప్తిలో భాగంగా సమరసత సేవాసంస్థ ఫౌండేషన్ సహకారంతో తొలివిడతలో శ్రీవాణిట్రస్ట్ నిధులతో 502 ఆలయాలను నిర్మించనున్నామన్నారు. 26జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో 111 యాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తులందరూ వెంకన్నకు జరిగే నిత్య, వార, పక్ష, మాసోత్సవాలు సేవలు తిలకించడం సాధ్యంకా దని, అందుకోసం తిరుమల ఆలయంలో జరిపించే ఈ సేవలన్నిటినీ ఒకేప్రాంతంలో ఆయా ప్రాంతాల భక్తులకు వీక్షించేలా వైభవోత్సవాల పేరుతో నిర్వహించేలా కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 11నుంచి 15వరకు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఈ శ్రీవారి వైభవోత్సవాలు జరిపిస్తామనిఅన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులందుకోవాలని కోరారు. గత ఆగస్టునెలకు సంబంధించి 22.22 లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, మొక్కుబడుల్లో భాగంగా స్వామివారి హుండీకి కానుకలు ద్వారా 140.34కోట్లు రూపాయలు ఆదాయం లభించిందని ఇఒవెల్లడించారు. 1.05కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. 10.85లక్షలమంది భక్తులు తలనీలాలు సమ ర్పించారని చెప్పారు. కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వ రరావు, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, రవాణా జిఎం శేషారెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఒ శెల్వం, కేటరింగ్ అధికారి శాస్త్రి, వసతి కల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, విజిఓబాలిరెడ్డి, ఏపిఆర్ఓనీలిమారావు పాల్గొన్నారు.

## యాత్రికుల వసతి సముదాయాల్లో మరుగుదొడ్ల అపరిశుభ్రం

### 'డయల్ యువర్ ఇఒ'లో భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు కొండపై గదులు దొరకడంలేదని, ఆన్‌లైన్‌లో ముందుగా బుక్‌చేసుకోవాలనుకున్నా గదులు లేవని పలువురు భక్తులు అసహనం చెందారు. అంతేగాక తిరుమల లోని యాత్రికుల వసతి సముదాయాలు(పిఎసి)లో మరుగుదొడ్ల నిర్వహణ అపరిశుభ్రంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టమెంట్లనుంచి క్యూలైన్లలోనికి భక్తులను అనుమ తించే సమయంలో తోపులాట జరుగుతోందని, ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు కలిగివున్నా ఎక్కువ సమయం దర్శనానికి వేచివుండాల్సి వస్తోందని అన్నారు. శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమంలో పలువురు భక్తులు పలు సమ స్యలు, సూచనలు తెలిపారు. భక్తులు అడిగిన ప్రశ్న లకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంయమనంతో సమాధానమిచ్చారు. విశాఖపట్నం నుంచి నర్సింగా రావు, పలమనేరునుంచి శ్రీహరి మాట్లాడుతూ తిరుమలలో వసతి గదులు దొరక్క ఇబ్బందిపడు తున్నామని, ఆన్‌లైన్‌లో కూడా గదులు దొరకడం లేదని, పిఎసిలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ తిరుమలలో వసతి గదులు పరిమితంగా ఉన్నందున ,భక్తులందరికీ వసతి కల్పించడం వీలు లేదు. ఆన్‌లైన్‌లో 50శాతం గదులు ఉంచాము. అధిక రద్దీ కారణంగా గదులు రోజుకు రెండుమూడు సార్లు కేటాయించడం జరుగుతోందన్నారు. తమిళ నాడునుంచి మారిముత్తు మాట్లాడుతూ గత మూడునాలుగునెలలుగా భక్తుల లైన్లు అధిక దూరం ఉంటున్నాయని, ప్రత్యేకదర్శనం టిక్కెట్లు తీసు



కున్నా ఎక్కువసమయం దర్శనానికి వేచివుండాల్సి వస్తోందని, క్యూలైన్లలో తోపులాట ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. దీనిపై సమాధానంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తిరుమలకు భక్తులు రద్దీ అధికంగా వుందని, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులు వైకుంఠం-1 ద్వారా, సర్వదర్శనం భక్తులు వైకుంఠం 2 ద్వారా ఆలయంలోనికి ప్రవేశిస్తారన్నారు. అధికసమయం బయట ఉన్న భక్తులకు దర్శనం చేయించడానికి రెండు లైన్లు వైకుంఠం 1లో కలు స్తాయన్నారు. హైదరాబాద్‌నుంచి శ్రీహరి మాట్లా డుతూ తిరుమల ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా వున్నపుడు భక్తులను ధ్వజస్తంభానికి కుడివైపు నుంచి ఆలయంలోనికి పంపిస్తున్నారని, దీనివల్ల అప్రదక్షగా వెళ్లి స్వామివారిని దర్శించుకోవలసి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా ఎడమవైపు నుంచి భక్తులను అనుమతించేలా చూస్తామన్నారు. ఆదోని నుంచి వీర న్న మాట్లాడుతూ అన్నప్రసాదం భవనంలో అన్న ప్రసాదం వడ్డించే విధానంలో మార్పుచేయా లని, అన్నం వృధా కాకుండా చూడాలని కోరారు. ఇం దుకు ఇఒ సమాధానంగా తిరుమలలో రోజుకు లక్ష మందివరకు భక్తులకుఅన్నప్రసాదం వడ్డిస్తున్నార న్నారు.

# శ్రీవారి ఆలయం బంగారుతాపడంపై నిర్ణయం!

## త్వరలో ముంబైలో ఆలయనిర్మాణానికి భూమిపూజ : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన ఆలయం బంగారుతాపడం పనులకు సంబంధించి విధివిధానాలపై ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఆగమపండితులు అధ్యయనం చేస్తున్నారని, రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నవీముంబై లోని ఉల్వే ప్రాంతంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తామని, ఆలయ ప్లాన్‌కు ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లభించిన తరువాత ఆలయ నిర్మాణానికి ఈ వైదిక కార్యక్రమం చేపడతామన్నారు. శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం ఇఒ ఏవి ధర్మారెడ్డి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మంతో కలసి మాట్లాడారు. నవీముంబైలో ఇప్పటికే ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగాల్సి ఉన్నా, మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమికి నిబంధనల ప్రకారం లీజు పొంది స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ స్థలం సముద్రతీరంలో ఉండటంతో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జడ్)అనుమతి అవసరం అయ్యిందని అన్నారు. ఇందుకోసం దరఖాస్తుచేశామని, అను మతి రాగానే ఆలయ నిర్మాణానికి సానుకూలమవు తుందన్నారు. తిరుమలలో ఈనెల 28వతేదీ పరకా మణి నూతన భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, ఆధునిక వసతులతో ఏర్పాటుచేశామన్నారు. ఈ భవనంలో కానుకల లెక్కింపును భక్తులు చూసేందుకు వీలుగా రెండు వైపులా అద్దాలు ఏర్పాటుచేశామని ఇఒ తెలిపారు. శ్రీవారి ఆలయం నుంచి హుండీలను బ్యాటరీ కార్లద్వారా పరకామణి భవనానికి తరలిస్తామని



చెప్పారు. కానుకలు లెక్కించేందుకు సిబ్బంది క్రింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా టేబుళ్ళు, కుర్చీలు ఏర్పాటుచేశామని తెలిపారు. ఇక్కడ కాను కలు భద్రపరిచేందుకు వీలుగా స్ట్రాంగ్ రూమ్‌లు నిర్మించామన్నారు. నాణేలను వేరుచేసేందుకు 2.50కోట్ల రూపాయలతో కాయిన్స్ ఆటోమేటిక్ సెగ్రిగేషన్ మిషన్ ఏర్పాటుచేయడం జరిగింద న్నారు. ఆ తరువాత మరోయంత్రం సాయంతో లెక్కింపు, ప్యాకింగ్ చేస్తామని తెలిపారు. సిబ్బంది కోసం మరుగుదొడ్లు, ఇతర అన్ని సౌకర్యాలు నూతన పరకామణి భవనంలో కల్పించామని చెప్పారు. ఈ నూతన భవనంలో కార్యకలాపాలు మొదలైన తరువాత ఆలయంలోపల ఉన్న పరకా మణి స్థలాన్ని ఖాళీచేసి భక్తులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. 23కోట్ల రూపాయలు విరాళంతో దాత సహకారంతో నిర్మించిన నూతన పరకామణి భవనంలోనే దాతల విభాగం కూడా ఏర్పాటుచేస్తామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవాణిట్రస్ట్‌పై వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఇఒ విజ్ఞప్తి చేశారు.

# మంచు విష్ణు 'జిన్నా' టీజర్ రిలీజ్



మంచు విష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'.. అవా ఎంటర్‌టైన్‌మెంట్ , 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై రూపొందుతున్న ఈచిత్రానికి ఈశాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణం, బడా సాంకేతిక నిపుణులతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోంది.. పాయల్ రాజ్‌పుత్ , సన్నీ లియోన్‌ల అందం ఈచిత్రానికి అదనపు ఆకర్షణ కానుంది.. జి.నాగేశ్వర్‌రెడ్డి కథ అందించిన ఈచిత్రానికి కోన వెంకట్ స్క్రిప్టు అందించటంఒతపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. టీజర్ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోని ఎఎంబి సినిమాస్‌లో జరిగింది.. ఈ వేడుకలో విష్ణు , పాయల్‌రాజ్ పుత్, సన్నీలియోన్, కోన వెంకట్, అనూప్ రూబెన్స్ తదితరులు పాల్గొన్నారు. తాజాగా విడుదలైన టీజర్ ఆకట్టుకుంది.. ఇందులో విష్ణు డైలాగ్ డిక్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. టీజర్‌ను బట్టి చూస్త ఇదొక యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అన్పిస్తున్నప్పటికీ టీజర్ చివరలో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సర్‌ప్రైజ్ చేస్తున్నాయి.. విష్ణు మాట్లాడుతూ, అభిమానుల ప్రేమ, అభిమానం కోసమే మేం సినిమాలు చేసేది అన్నారు. అభిమానులు లేకపోతే తాము లేమని అన్నారు. నా మనసుకు దగ్గరైన సినిమా అన్నారు. ఇందులో ఎన్నో విశేషాలు ఉన్నాయన్నారు. నా బంగా రు తల్లులు అరియనా, విరియనా పాట పాడారని అన్నారు. కార్యక్రమంలో పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్, డైరెక్టర్ సూర్య, కోన వెంకట్ తదితరులు మాట్లాడారు.

# 'కే3 కోటికొక్కడు' గీతాలు



కన్నడ స్టార్ హీరో కిచ్చాసుదీప్ హీరోగా శివ కార్తిక్ దర్శకత్వంలో రూపొందిన భారీ చిత్రం కే3 కోటికొక్కడు. గుడ్ సినిమా గ్రూప్ బ్యానర్‌పై శ్రేయాస్ శ్రీనివాస్, దేవేంద్ర డీకే సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే కన్నడలో విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకుంది.. దాదాపు 60 కోట్ల పైన వసూళ్ల సాధించింది.. సుదీప్ కెరీర్‌లోనే అత్యధిక వసూ ళ్ల సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించిన ఈ చిత్రాన్ని తెలుగు కూడలో కూడ భారాగా విడుదల చేస్తున్నారు నిర్మాతలు.. మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని సెప్టెంబర్ 16న విడుదల చేస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఆడియోను విడుదల చేశారు. శ్రేయాస్ శ్రీనివాస్, సాయికృష్ణ, గాయకుడు సింహా తదితరులు మాట్లాడారు. కాగా సెప్టెంబర్ 13న ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించనున్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆడియెన్స్‌కు కృతజ్ఞతలు..

యంగ్ హీరోశర్వానంద్ 30వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఒకే ఒక జీవితం.. నూతన దర్శకుడు శ్రీకార్తీక్ దర్శకత్వం వహించారు. అమల అక్కినేని, రీతూవర్మ, ప్రియదర్శి, వెన్నెల కిశోర్, కీలకపాత్రలు పోషించారు. విభిన్నమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్, ఈచిత్రంతో తెలుగులో అడుగుపెట్టింది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించిన ఈచిత్రం సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈనేపథ్యంలో చిత్రం యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. శర్వానంద్, అమల అక్కినేని, నిర్మాత ఎస్ఆర్ ప్రభు, వెన్నెల కిశోర్, శ్రీకార్తిక్, సుజీత్ పాల్గొన్నారు. శర్వానంద్ మాట్లాడుతూ, ఈసినిమా చూసిన తర్వాత థియేటర్ మొత్తం లేచి చప్పట్లు కొడుతున్నారని అన్నారు. ఇంతకంటే విజయం ఏముంటుంది దీని కోసమే కథా చిత్రాల్లోకి వచ్చామనిపించిందన్నారు ఈసినిమా ఎంత విజయం సాధిస్తుంది. ఎంత కలెక్ట్ చేసనందనేది అటుంచితే థియే టర్‌లో చప్పట్లు వినాలన్పిం చిందన్నారు, ప్రేక్షకులు నేను కోరుకున్న ప్రేమను అందిం చారన్నారు. సినిమా చూసి అందరూ హత్తుకున్నారన్నారు.. ఇంతకంటే ప్రేమ ఏం కావాలి.. నాచుట్టూ పక్కల



ఉన్నవాళ్లంతా నేను సక్సెస్ కొట్టాలని కోరుకున్నారని అన్నారు.. ఇదే నా మొదటి సక్సెస్. వంశీశేఖర్ చాలా ఆప్యాయంగా హత్తుకున్నారని అన్నారు. అమల అక్కినేని మాట్లాడుతూ, ఒకే ఒక జీవితం ప్రేక్షకులకు నచ్చిందన్నారు. అందరూ సినిమాను ప్రశంసిస్తున్నారని తెలిపారు. శర్వానంద్ పరిపూర్ణ నటుడు అన్నారు. శర్వాతో వర్క్‌చేయటం ఆనందంగా ఉందన్నారు.. అందరూ చక్కగా నటించారని అన్నారు. నిర్మాత ఎస్ఆర్ ప్రభు, వెన్నెల కిశోర్, శ్రీకార్తీక్, సుజీత్ తదితరులు మాట్లాడారు.

# త్వరలో 'శ్రీవల్లి కళ్యాణం'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావుతో తాను నిర్మించే శ్రీవల్లి కళ్యాణం త్వరలో మొదలై.. వచ్చే ఏడాది విడుదల కానుందని భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ అన్నారు. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సుమన్-రవళి జంటగా రూపొందిన ఎస్.పి. సింహాతో నిర్మాతగా నా కెరీర్ చిన్నగా మొదలైందన్నారు. రామ్‌గోపాల్‌వర్మ ఐస్‌క్రీమ్ పార్ట్, 1, పార్ట్2 లతో



పుంజుకుంది.. సూర్య ట్రాఫిక్,అజిత్ తమన్నా వీరుదొక్కడే , కిచ్చాసుదీప్- జగపతిబాబు బచ్చన్, ఉదయ నిధి స్టాలిన్ నయనతార శీనుగాడి లవ్‌స్టోరీ తదితర అనువాద చిత్రాలు లాభాలతో పాటు ఆత్మసంతృప్తిని ఇచ్చాయన్నారు. ఈఏడాది యండమూరి దర్శకత్వంలో సునీల్, బిగ్‌బాస్ కౌశల్‌తో తాను నిర్మించిన అతడు ఆమె ప్రియుడు విడుదలైందన్నారు. యండమూరి కథతో ఆర్జీవీ డైరెక్షన్‌లో తులసి తీర్థం త్వరలో మొదలు కానుందన్నారు. అలాగే నా డ్రీమ్ ప్రాజెక్టు దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావుతో 'శ్రీవల్లి కళ్యాణం' ప్రీప్రొడక్షన్ పనులు పూర్తికావచ్చాయన్నారు. త్వరలోనే సెట్స్‌కు వెళ్లనుందని తెలిపారు.




న్యూ ఫొటోలుక్ సురభి

# కృష్ణ వ్రింద విహారి..

హీరో నాగశౌర్య డిఫరెంట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ కృష్ణ వ్రింద విహారి... రెండు వారాల్లోపు థియేటర్లలోకి రానుంది.. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఐరా క్రియేషన్స్ పతాకంపై అనీష్ ఆర్.కృష్ణ దర్శకత్వం వహించిన ఈసినిమా టీజర్, పాటలు యూత్‌ను బాగా ఆకట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి థియేట్రికల్ ట్రైలరన వినోదం, గ్లామర్, రొమాన్స్, యాక్షన్, భావోద్వేగాలతో ఆకట్టుకుంది..కృష్ణ (నాగ శౌర్య) అగ్రహారం బ్రాహ్మణ కుర్రాడు.. ఎంఎన్సీ కంపెనీలో ఉద్యోగం సంపాదించి సిటీకి వస్తాడు. అక్కడ అందమైన అమ్మాయి వ్రింద ను కలుస్తారు. వ్రిందను ఇష్టపడతాడు. అ అమ్మా యిని ఆకర్షించటానికి కృష్ణ చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వాళ్లిద్దరూ కలిసి ప్రతి క్షణాన్ని ఆనందిస్తారు. కృష్ణది సనాతన కుటుంబం..వ్రింద మోడరన్ దుస్తులు ధరించే అర్బన్ గర్ల్.. ఇది కాకుండా వీరి పెళ్లికి మరో సమస్య ఉందని ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. నాగశౌర్య పెర్ఫామెన్స్, కామిక్ ట్రైమింగ్ అవుట్‌స్టాం డింగ్‌గా ఉంది.. బ్రాహ్మణ గెటప్‌లో సంప్రదాయబద్ధంగా కన్పిస్తున్నారు.ఫార్మల్స్, ఫ్యాషన్ కాస్ట్యూమ్స్ సూపర్ కూల్, ట్రెండీగా ఉన్నారాయన.. రాధికా శరత్ కుమార్ తల్లిగా కన్పించింది. శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్న చిత్రం ఈనెల 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



# 'మరింత పెద్ద విజయం సాధిస్తుంది'

కొత్తకొత్తగాను సూపర్‌హిట్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు.వర్డ్ ఆఫ్ మౌత్‌తో సినిమా మరింత పెద్దవిజయం సాధిస్తుందని కొత్తకొత్తగా సక్సెస్‌మీట్‌లో యూనిట్ పేర్కొం ది. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజయ్ , వీర్తి వఘాని, హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలో మురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ కొత్తకొత్తగా.. బిజి గోవిందరాజు చిత్రాన్ని సమర్పించారు.. సెప్టెంబర్ 9న ఈచిత్రం ప్రేక్ష కుల ముందుకు వచ్చింది.. ఘనవిజయం సాధించింది. ఈనేపథ్యంలో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.. కార్యక్రమం లో అజయ్, వీర్తి, దర్శకుడు హనుమాన్ వాసంశెట్టి, నిర్మాత తదితరులు మాట్లాడారు. సినిమాకు అన్ని



ప్రాంతాలనుంచి మంచి స్పందన వస్తోందని, మేం అనుకున్న దానికంటే ఎక్కువ కలెక్షన్లు వచ్చాయన్నారు. పంపిణీదారులు ఆనందంగా ఉన్నారని, కొత్తకొత్తగా కొత్త అనుభూతిని ఇచ్చే సినిమాగా చెప్పారు .ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లలో చూడాలని కోరారు.

# 'పుష్ప'తో మంచి గుర్తింపు: అక్షర

తెలుగమ్మాయి అక్షర నటన పట్ల ఆసక్తితో సినీ పరిశ్రమలో అడుగుపెట్టింది.. మొదటగా కళ్యాణ్ రామ్ ఎంత మంచి వాడవురా సినిమాలో పెళ్లి కూతురు పాత్రలో నటించింది.. ఆ తర్వాత రామ్ రెడ్ మూవీలో నటించింది.. ఈ మూవీ తర్వాత



అల్లు అర్జున్, సుకు మార్ పుష్ప సినిమాలో హీరో వదిన పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే పుష్ప పార్ట్2లో కూడ అక్షర పాత్ర కొనసాగుతుంది.. రవితేజ సుధ్ధుర్‌వర్మ కాంబినేషన్‌లో వస్తున్న రావణాసుర చిత్రంలో ఒక విభిన్న రోల్‌లో నటిస్తోంది.. టాలెంట్ ఉంటే తెలుగు పరిశ్రమలో అవకాశాలు ఎపుడూ తలుపు తడుతూనే ఉంటాయి అంటోంది అక్షర.. నటనకు ప్రాధాన్యం ఉన్న మరిన్ని మంచి రోల్స్ చేయాలనేది అక్షర లక్ష్యంగా తెలిపింది.. తనలోని టాలెంట్ చూసి ఆడిషన్స్ చేసి తనకు అవకాశాలు ఇస్తున్న దర్శక,నిర్మాతలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.. త్వరలో మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను అలరించనున్నారామె.

# 'మిస్టర్ కింగ్' టీజర్ రిలీజ్

దివంగత దర్శకురాలు విజయ నిర్మల మనుమడు శరణ్‌కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు. సీనియర్ నటుడు నరేష్‌కు అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని హన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎస్‌రావు నిర్మిస్తున్నారు. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా టీజర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. కార్యక్రమంలో శరణ్‌కుమార్ మాట్లాడుతూ, మిస్టర్ కింగ్ నుంచి విడుదలైన నేనెరుగని దారేదో పాటకు మంచి స్పందన వస్తోందన్నారు. ఇపుడు టీజర్‌ను లాంచ్ చేస్తున్నామని అనానరు. లాక్‌డౌన్ ఛాలెంజింగ్ సమయంలో ఒక సవాల్ తీసుకుని ఈసినిమాను చేశామన్నారు. శశిధర్ చాలా అద్భుతమైన కథ చేశారన్నారు.నిర్మాత ఎక్కడా రాజీపడకుండా సినిమాను తెరకెక్కించారని అన్నారు. మణిశర్మగారు మంచి మ్యూజిక్ ఇచ్చారన్నారు. సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నామని తెలిపారు. అందరికీ సినిమా కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శ కుడు శశిధర్ మాట్లాడుతూ, ఈచిత్రానిక ప్రధాన బలం మా నిర్మాత అన్నారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించా రన్నారు.. శరణ్‌కుమార్‌కు తండ్రి పాత్రలో రియల్ ఫాదర్ రాజ్‌కుమార్‌గారు చక్కగా చేశారన్నారు.హీరోయిన్లు నిష్కల, ఊర్వశి అద్భుతంగా చేశారన్నారు. త్వరలోనేచిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు.. కార్యక్రమంలో నిర్మాత బిఎస్‌రావు, రాజ్‌కుమార్, నటుడు రోషన్, డివోపి తన్వీర్, సుధాకర్, రవికిరణ్, సూర్య కిరణ్, సాగర్, అంజలి మాట్లాడారు.



# కంటెంట్ ఓరియెంటెడ్ సబ్జెక్టుతో 'గీత సాక్షిగా'....

సినిమా.. ఒక శక్తివంతమైన కళారూపం..సమాజంలోని సత్యాన్ని, కఠినమైన వాస్తవాలను ప్రేక్షకులకు తెలియ జేయటానికి ఇప్పటి వరకు ఎంతోమంది చిత్ర నిర్మాతలు చేసిన ప్రయత్నాలకు ప్రేక్షకుల నుంచి గుర్తిం చడటమే కాకుండా ప్రేక్షకుల, ప్రేమ, అదరణతో వారు తీసిన ఎన్నో చిత్రలు బాక్సా ఫీసు వద్ద విజయవం తమయ్యాయి.. ఇపుడు అదే తరహా కంటెంట్ ఓరి యెంటెడ్ సబ్జెక్టుతో వస్తున్న చిత్రమే గీత సాక్షిగా.. పుష్పక్, జెబిహెచ్‌ఆర్ఎన్‌కెఎల్ సమర్పణలో చేతన్‌రాజ్ ఫిలిమ్స్ పతాకంపై ఆదర్శ్, చిత్ర శుక్లా, రూపేష్‌శెట్టి, శ్రీకాంత్ అయ్యంగార్, భరణి శంర్, జయలలిత, జయశ్రీ ఎస్‌రాజేష్, అనిత చౌదరి, సుదర్శన్ , రాజా రవీంద్ర , శ్రీనివాస్ ఐఎఎస్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రానికి అంథోని మట్టిపల్లి స్క్రీన్‌ప్లే రాసుకుని మొదటిసారి మెగాఫోన్ పట్టారు. చేతన్‌రాజన ఈసినిమాకు కథను అందిస్తూ , ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. సంచలన సంగీత విద్వాంసుడు గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు సంబంధించిన ప్రీ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది.. పోస్టర్‌లో కోర్టు, పోలీసు విచారణకు సంబంధించిన విషయాలను చూపిస్తూ నేరం మరియు న్యాయంపై ఆధారపడిన బలమైన సబ్జెక్టు ఉన్న చిత్రంగా అగుపిస్తోంది. ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడ ఆకట్టుకునే విధంగా ఉంది.. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే చిన్నారి తప్పించు కోవటానికి ప్రయత్నించటం , అదే చిన్నారి పోస్టర్‌పై పెద్దల నీడ కన్పించటంతో ఈ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.. సెకండ్ లుక్‌ను పోస్టర్‌లో శ్రీకాంత్ అయ్యం గార్ లాయర్ వేషంలో ఎంతో సీరియస్‌గా ఉన్నట్టు తన ముఖం కన్పిస్తోంది.. పోస్టర్‌పై నిజ జీవిత సంఘటనల ఆధారంగా.. అనే క్యాప్షన్ ఉండటంతో అందరూ ఈసినిమా కోసం ఆసక్తిగా ఉన్నారు.



# ప్రపంచంలో అతిపెద్ద రారాణి



రాణి అంటే-రాజప్రసాదానికే పరిమితం కాకుండా.. అత్యవసర పరిస్థితుల్లో యుద్ధ భూమిలో సేవలందించడానికీ వెన్నుచూపని వ్యక్తిత్వం ఆమె సొంతం. సుపరిపాలన, ప్రజల బాగోగులకు విలువిచ్చే మహోన్నత శక్తి. ఏడు దశాబ్దాల పాటు ఏక ఛత్రాధిపత్యంగా బ్రిటన్‌ను పరిపాలించిన మహారాణి క్వీన్ ఎలిజబెత్-2 ప్రస్థానం ఇందుకు ఏమాత్రం తీసిపోదు. తండ్రి మరణానంతరం పాతికేళ్ల వయసులో బ్రిటన్ పగ్గాలు చేపట్టిన ఆమె.. అత్యంత సుదీర్ఘ కాలం బ్రిటన్‌ను పరిపాలించిన మహారాణి క్వీన్ ఎలిజబెత్-2 ప్రస్థానం ఇందుకు ఏమాత్రం తీసిపోదు. తండ్రి మరణానంతరం పాతికేళ్ల వయసులో బ్రిటన్ పగ్గాలు చేపట్టిన ఆమె. అత్యంత సుదీర్ఘ కాలం బ్రిటన్‌ను పరిపాలించిన సామ్రాజ్ఞిగా చరిత్ర సృష్టించారు. ఈ 70 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో కీలక పరిణామాలకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. ఆలాంటి మహోన్నత వ్యక్తి తన 96వ ఏట తాజాగా తుది శ్వాస విడిచారు. తన అందం, ఆహార్యం, నిష్కల్మశమైన చిరునవ్వుతో ఎప్పటికప్పుడు ఆకట్టుకునే క్వీన్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందామా..

**స్కూలుకెళ్లలేదు ...**క్వీన్ ఎలిజబెత్-2, కింగ్‌జార్జ్-4, క్వీన్ ఎలిజబెత్ దంపతులకు 1926, ఏప్రిల్ 21న లండన్‌లోని టౌన్ హౌస్‌లో జన్మించారు. ఆమె చెల్లి ప్రిన్సెస్ మార్గరెట్. ఈ ఇద్దరు యువరాణులు అందురు పిల్లల్లాగా స్కూలుకు వెళ్లలేదు. ప్యాలస్‌లోనే చదువుకున్నారు. ఇందుకోసం క్వీన్ తల్లి ఎలిజబెత్ ఓ ప్రత్యేక ట్యూటర్‌ని నియమించారు. ఆమె పర్యవేక్షణలోనే చరిత్ర, భాష, సాహిత్యం, సంగీతం, వంటి విషయాల్లో ఈ అక్కచెల్లెళ్లిద్దరూ ఆరితేరారు. ఆపై క్వీన్ ' కన్‌స్టిట్యూషనల్ హిస్టరీ, లా'లో పై చదువులు చదివారు.

**రెండు పుట్టిన రోజులు...** అయితే సాధారణంగా అందరూ తమ పుట్టినరోజును ఏడాదికి ఒక్క రోజు జరుపుకుంటే. క్వీన్ మాత్రం రెడు రోజులు చేసుకునే వారు. తన అసలు పుట్టినరోజైన ఏప్రిల్ 21న నిరాడంబరంగా తన ప్యాలస్‌లో పుట్టినరోజు వేడుకలు జరుపుకునేవారు. ఇక అధికారికంగా జూన్ రెండో మంగళవారం మరోసారి తన బర్త్‌డే చేసుకునేవారామె. ఇందుకూ కారణం లేకపోలేదు. బ్రిటన్‌లో ఏప్రిల్‌లో వసంత రుతువు ఉంటుంది. ఆ సమయంలో ఉన్నట్లుండి వర్షం కురిసే అవకాశాలు ఎక్కువ. కాబట్టి అవుట్‌డోర్ వేడుకలు, పరేడ్‌లకు అనువైన సమయం కాదు. అందుకే వేసవి కాలం ఉండే జూన్ నెలలో అధికారికంగా రాణి పుట్టినరోజు వేడుకలు జరగడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా కొనసాగింది.

**పాతికేళ్లకే 'రాణి'గా పగ్గాలు....** 1952లో, క్వీన్ తన పాతికేళ్ల వయసులో తన భర్త ప్రిన్స్ ఫిలిప్‌తో కలిసి కెన్యా పర్యటనలో ఉన్నారు. ఆ సమయంలో తన తండ్రి కింగ్ జార్జ్-4 కన్నుమూశారు. దాంతో పర్యటనను అర్ధాంతరంగా ముగించుకొని ప్యాలస్‌కు చేరుకున్న ఆమె.. 1953, జూన్ 2న సెంట్రల్ లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబేలో రాణిగా బాధ్యతలు చేపట్టారు. ఈ 70ఏళ్ల కాలంలో 14 కామన్వెల్త్ దేశాలకు అధిపతిగా వ్యవహరించారు. విన్‌స్టన్ చర్చిల్ దగ్గర్నుంచి లిజ్ ట్రస్ వరకు.. తన పరిపాలన కాలంలో బ్రిటన్‌కు 14 మంది ప్రధానులు పనిచేశారు. ఇటీవలే ప్రధానిగా ఎన్నికైన లిజ్ ట్రస్ కూడా రాణిని అధికారికంగా కలిసిన సంగతి తెలిసిందే.

**సైన్యంలోనూ తనదైన ముద్ర...** రాణి అంటే రాజ ప్రాసాదానికే పరిమితం కాదు. అత్యవసర పరిస్థితుల్లో రణరంగంలోకి దూకడానికీ వెనకాడదు. క్వీన్ కూడా అలాంటి ధీశాలే. తనకు 18 ఏళ్లున్నప్పుడు రెండో ప్రపంచ యుద్ధం జరిగింది. ఆ సమయంలో బ్రిటిష్ ఆర్మీలోని 'ఆక్సిలరీ టెరిటోరియల్ సర్వీస్'లో చేరారామె. అక్కడే మెకానిక్‌గా పాఠాలు నేర్చుకున్నారు. ఆపై సైన్యంలో పూర్తి స్థాయి సభ్యురాలిగా ఉన్నారు. ఇలా రాజ కుటుంబం నుంచి సైన్యంలో చేరిన తొలి మహిళగానూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు క్వీన్.

8 ఏళ్లకే ప్రేమ పాఠాలు.. క్వీన్ ఎలిజబెత్ ప్రేమ, పెళ్లి.. సినిమా కథను తలపిస్తాయి. 1934లో జరిగిన ఓ రాజ కుటుంబపు వివాహంలో పాల్గొన్న ఆమె. అక్కడే ప్రిన్స్ ఫిలిప్‌ను మొదటిసారిగా కలుసుకున్నారు. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్లు. ఆ తర్వాత ప్రేమ లేఖలు రాసుకోవడం, రహస్యంగా నిశ్చితార్థం చేసుకోవడం కూడా జరిగిపోయాయి. 1947లో పెళ్లి పీటలెక్కిన ఈ జంటకు నలుగురు కొడుకులు సంతానం. 'నా భర్త ప్రశంసల్ని అంత త్వరగా స్వీకరించే వ్యక్తి కాదు. కానీ నా బలం, బలగం అన్నీ తనే!' అంటూ ఓ సందర్భంలో తన భర్త ఆకాశానికెత్తేశారు క్వీన్. ( పిన్స్ ఫిలిప్ గతేడాది ఏప్రిల్‌లో కన్నుమూసిన సంగతి తెలిసిందే.

ఇకపై 'కొహినూర్' ఆమె సిగలో... ఏడు దశాబ్దాల పాటు బ్రిటన్‌ను పాలించిన క్వీన్ ఎలిజబెత్-2 ధరించిన కిరీటంలో కొహినూర్ వజ్రం పొదిగి ఉంటుంది. ఇప్పుడు ఆమె తర్వాత ఆ కిరీటం.. ఆమె కోడలు కెమిల్లా సిగన మెరవనుంది. క్వీన్ తర్వాత ఆమె కొడుకు ఛార్లెస్ బ్రిటన్ రాజుగా సింహాసనాన్ని అధిష్టించనుండగా.. ఆయన భార్య కామిల్లాకు రాణి హోదా దక్కుతుంది. 70 ఏళ్ల పూర్తైన సందర్భంగా ఈ ఏడాది బ్రిటన్‌లో నిర్వహించిన ప్లాటినం వేడుకల్లో రాణి ఇచ్చిన సందేశంలోనూ తన కిరీటం కామిల్లాకే దక్కుతుందని ఆమె స్పష్టం చేశారు కూడా.

**ఫ్యాషన్ 'క్వీన్'గానూ...** క్వీన్ ఎలిజబెత్.. ఈ మాట వినగానే.. ఓ ప్రత్యేకమైన డ్రస్ కోడ్ మన కళ్లముదు మెదులుతుంది. ఎక్కువ ముదురు రంగుల్నే ఇష్టపడే ఆమె. మోకాళ్ల కింది వరకు ఉండే గౌన్లనే ఎక్కువగా ధరించేవారు. హ్యాట్, గ్లోవ్స్, పర్సుతో సహా అన్నింటినీ మ్యాచ్ చేస్తూ ఆమె వేసుకునే దుస్తులు ఎతోమందిని ఆకట్టుకునేవి. ఈ క్రమంలోనే ఫ్యాషన్ 'క్వీన్'గానూ పేరు తెచ్చుకున్నారు ఎలిజబెత్-2.

**లిలిబెట్.. క్యాబేజీ ! ......** క్వీన్‌కు రెండు ముద్దుపేర్లు ఉన్నాయి. ఆమె తండ్రి ఆమెను లిలిబెట్ అని ముద్దుగా పిలుచుకుంటే.. తన భర్త ఫిలిప్ ఆమెకు 'క్యాబేజ్' అని ప్రేమతో పిలిచేవారట. నాజీలతో పోరాటానికి సిద్ధమయ్యే క్రమంలో.. తన 14వ ఏట తన చెల్లి మార్గరెట్‌తో



కలిసి గన్ షూటింగ్ నేర్చుకున్నారు క్వీన్. ఆర్మీలో ఉన్న సమయంలోనే డ్రైవింగ్ నేర్చుకున్నారీ రాణీ గారు. వీలు చిక్కినప్పుడల్లా తన రేంజ్ రోవర్ కారులో లాంగ్ డ్రైవ్స్‌కి వెళ్లడానికి ఆసక్తి చూపేవారట. బ్రిటన్‌లో అన్ని పాస్‌పోర్టులు రాణి పేరు మీదే జారీ అయ్యేవి. దాంతో ఆమెకు ప్రత్యేకంగా పాస్‌పోర్ట్ లేదు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు ఆమె కారుపై లైసెన్స్ ప్లేట్ కూడా ఆమెకు అవసరం పడలేదు. క్వీన్‌కు పెంపుడు శునకాలంటే వల్లమాలిన ప్రేమ. ఇందుకు ప్రతిగానే ఆమె దగ్గర 30కి పైగా పెట్స్ ఉన్నాయి. అవి కూడా కార్గిస్ అనే ప్రత్యేకమైన డాగ్‌బ్రీడ్స్. క్వీన్ ఎలిజబెత్ తన మాతృభాష ఇంగ్లీష్ కంటే ఫ్రెంచ్‌లోనే అనర్గళంగా మాట్లాడేవారు. ఆసక్తితో యుక్త వయసులోనే ఈ భాషను నేర్చుకున్న ఆమె.. పలు అధికారిక ఉపన్యాసాల్లోనూ ఇదే భాషలో స్పీచ్ ఇవ్వడం అక్కడి ఆరందరినీ ముగ్ధుల్ని చేసేది. 1976లో ఇంగ్లండ్‌లోని టెలీకమ్యూనికేషన్ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించిన రాణి. అక్కడ్నుంచే తొలిసారి ఈ-మెయిల్ పెట్టారు. ఈ ఘనత సాధించిన తొలి రాజవంశీయురాలు కూడా క్వీన్ ఎలిజబెత్ కావడం విశేషం. పలు ప్రత్యేక సందర్భాల్లో కొంతమంది ఆమెకు బహుమతిగా జంతువుల్ని కూడా ఇచ్చేవారట. వీటిలో గుర్రాలు, ఆవులు, ఏనుగులు, కంగారూలు, మొసళ్లు, హంసలు, వంటివి కొన్ని ఇక వీటిని ఆమె లండన్ జూకు దత్తతిచ్చేవారు. గుర్రపు స్వారీ అంటే రాణీ గారికి వివపరీతమైన ఇష్టమట. ఈ మక్కువతోనే హార్స్ రైడింగ్ కూడా నేర్చుకున్నారు క్వీన్. అంతేకాదు. పావురాల పోటీ, ఫుట్‌బాల్ ఆడడం ఆమె అభిరుచులు. క్వీన్‌కు మర్మలేడ్ శాండ్‌విచ్ అంటే మహా ఇష్టమట. అందుకే తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఎప్పుడూ ఒక శాండ్‌విచ్ వెంట తీసుకెళ్లానని ఓ సందర్భంలో స్వయంగా వెల్లడించారు. . క్వీన్ ఎలిజబెత్ నటి కూడా. జేమ్స్ బాండ్ సీక్వెన్స్‌లో ఆరు నిమిషాల నిడివి గల సీన్‌లో అతిథి పాత్రలో కనిపించారామె. 1 రాణీగారు ఉదయం నిద్ర లేవడానికి అలారం వాడేవారు కాదట. ఆమె పడకగది కిటికీ ఆవల ఓ వ్యక్తి బ్యాగ్‌పైపర్ అనే వాయిద్యాన్ని మోగించే వారట. ఇదే ఆమె మేలుకొలుపు అలారం అంటారు అక్కడివారు.

క్వీన్‌కు ప్రయాణాలన్నా మక్కువే తన 70 ఏళ్ల రాచరికంలో సుమారు 120 దేశాల్లో పర్యటించిన ఆమె.. అత్యధిక దేశాలు సందర్శించిన సామ్రాజ్ఞిగా చరిత్రకెక్కారు. 1997లో చెన్నైలో 'ఎంజిఆర్ ఫిలింసిటీ'లో ఓ చిత్ర ప్రారంభోత్సవంలోనూ ప్రత్యే అతిథిగా హాజరైన ఆమె. ఇక్కడ కమల్‌హాసన్‌తో సరదాగా ముచ్చటించారు. ❑

## అల్పాహారానికి జత చేయండి..

'ఈరోజేం చేయాలి?' ఈ ప్రశ్నతోనే మన ఉదయాలన్నీ ప్రారంభమవుతాయి కదా! రుచిగా ఉండాలి, ఇంటిల్లిపాదికీ ఆరోగ్యమివ్వాలి. ఇలా అయితే ఈ స్మూతీలను అల్పాహారంలో భాగం చేయమంటున్నారు నిపుణులు. రోగనిరోధకతతోపాటు కావాల్సిన పోషకాలూ అందుతాయి.

▸ అరకప్పు ఫ్యాట్‌లేని పెరుగు, ఒక నారింజ, చిటికెడు పసుపు మిక్సీ పట్టివ్వండి. ఈ నారింజ పసుపు స్మూతీ ద్వారా విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతోపాటు తగినంత ప్రొటీన్లూ శరీరానికి అందుతాయి.

పాలకూర, పుదీనాతో చేసిన స్మూతీలో పోషకాలెక్కువ. రుచిగా అనిపించకపోయినా దీన్నీ భాగం చేసుకోమంటున్నారు. వీటిలో ఎ,బి



విటమిన్లతోపాటు జింక్, క్యాల్షియం, ఐరన్, పొటాషియం అధికం. రక్తహీనతను దూరం చేసి గుండె ఆరోగ్యాన్నీ కాపాడతాయి.

▸ అర ముక్క చొప్పున కివి, నారింజకు కొన్ని స్ట్రాబెర్రీలు, నాన్ ఫ్యాట్ పెరుగు కలిపి మిక్సీ పట్టి, తాగేస్తే సరి. కివీ, నారింజల్లో విటమిన్ సి గుణాలెక్కువ. వీటి నుంచి రోజులో శరీరానికి అవసరమైన సి గుణాలన్నీ చేరతాయట.

▸ రోగనిరోధకత పెరగాలంటే బెర్రీ స్మూతీ తాగాలట. కానెబెర్రీ, స్ట్రాబెర్రీ, ఆపిల్, నిమ్మరసం మిక్సీపట్టి, కొద్దిగా దాల్చిన చెక్క పొడి కలిపి తాగితే సరి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం.

▸ 'నీళ్లు తాగడం లేదు' పిల్లల విషయంలో అమ్మల ఫిర్యాదుల్లో ఇదీ ఒకటి. వారికి అవకాడో లైమ్ స్మూతీ ఇవ్వండి దీనిద్వారా ఎ,సి,ఇ విటమిన్లు అందుతాయి. రోగ నిరోధకతను పెంచే ఈ స్మూతీ శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా కూడా కాపాడుతుంది. ❑

## స్టఫ్‌డ్ గులాబ్ జామ్

**కావల్సి నవి :** బ్రెడ్ స్లైసులు - ఆరు, కోవా - మూడు టేబుల్ స్పూన్లు, అన్ని రకాల డ్రైఫ్రూట్స్ పలుకులు రెండు టేబుల్ స్పూన్లు, చక్కెర- టేబుల్ స్పూను, యాలకుల పొడి - పావుచెంచా, నెయ్యి - వేయించడానికి సరిపడా,

**పాకం కోసం :** చక్కెర - కప్పు
నీళ్లు - అరకప్పు.

**తయారీ విధానం :** ముందుగా చక్కెర పాకం చేసి పెట్టుకోవాలి. ఇందుకోసం ఓ గిన్నెలో నీళ్లు, చక్కెర తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. తీగపాకం వచ్చాక పోయిమీద నుంచి దింపేయాలి. ఇప్పుడు బ్రెడ్ స్లైసుల అంచుల్ని తీసేసి ఒక్కోదానిపై కొద్ది నీళ్లు చల్లి అప్పడాల కర్రత వత్తినట్లు చేసి ఓ పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో కోవా, డ్రైఫ్రైట్స్ పలుకులు, చక్కెర, యాలకులపొడి తీసుకుని చెంచా నీళ్లు చల్లి పిండిలా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. ఒక ఉండను తీసుకుని బ్రెడ్‌స్లైసు మధ్యలో ఉంచి అంచుల్ని మూసేయాలి. ఆ తరవాత ఉండ వచ్చేలా చేత్తో గట్టిగా నొక్కినట్లు చేసుకోవాలి. అప్పుడే డ్రైఫ్రూట్స్ మిశ్రమం ఇవతలకు రాకుండా ఉంటుంది ఇలా మిగిన స్లైసుల్నీ ఇలానే చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేడిచేసి ఒక్కో ఉండను వేయించి తీసుకోవాలి. కొద్దిగా వేడి చల్లారాక చక్కె పాకంలో వేసి ఐదు నిమిషాలయ్యాక తీసేయాలి. నోట్లో వేసుకోగానే కరిగిపోయే స్టఫ్‌డ్ గులాబ్‌జామ్‌లు సిద్ధం.❑



## 'డిటాక్స్ డైట్' ఎలా చేయాలంటే..

'డిటాక్స్ డైట్' మంచిదని, వారానికి ఒకసారి ఉపవాసం ఉంటే బాగుంటుందని, జీర్ణకోశానికి విశ్రాంతి ఇవ్వొచ్చని, శరీరంలో ఉన్న మలినాలను తొలగించొచ్చని.. ప్రతీ శుక్రవారం ఉపవాసం ఉంటారు. అయితే దీనివల్ల తలనొప్పి వస్తోంది. సాయంత్రానికి నీరసం వస్తోంది. ఇలా రాకుండా ఉండాలంటే ఏ జాగ్రత్తలు పాటించాలి? డిటాక్స్ డైట్ ఎలా చేయాలి అని తెలుసుకుందాం... డిటాక్స్‌డైట్, ఉపవాసం శరీరానికి ఒకవిధంగా మేలు చేస్తాయి. మరొక విధంగా చెడు చేస్తాయి. డీటాక్స్ అంటే శరీరంలో ఉన్న టాక్సిన్లను తొలగించడం. ఏ టాక్సిన్ ఏ ఆహారాన్ని తొలగిస్తుందనే విషయం నిజానికి తెలియదు. కానీ

జీర్ణకోశం, కాలేయం, చర్మం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు మన శరీరంలో ఉన్న టాక్సిన్స్‌ని నిరంతరం తొలగిస్తూనే ఉంటాయి. ఇదే సరైన డిటాక్సిఫికేషన్ మరి డిటాక్స్‌డైట్ సంగతి ఏంటి? అంటే.. వాడుకలో చాలా రకాల డీటాక్స్ డైట్స్ ఉన్నాయి.

◆ ఉపవాసం (ఇప్పుడు మీరు చేస్తున్నది). దీనిలో భాగంగా ఒకటి నుంచి మూడు రోజుల వరకు ఉపవాస చేస్తారు కొందరు ◆ పండ్లు, కూరగాయలు మాత్రమే తీసుకోవడం (వారానికి ఒకసారి ఇది చాలా మేలు చేస్తుంది). 3. కేవలం నిమ్మరంస, ఉప్పు కలి పిన నీళ్లు మాత్రమే తాగి ఉండటం. 4. కొలోన్ క్లీన్సింగ్ (పెద్ద ప్రేగు వుభ్రం చేయడం.. దీనిని ప్రత్యేకంగా ఎనిమి ఇచ్చి చేస్తారు). 5. విరోచనకారిణి(లాక్సే టివ్స్ )ఉపయోగించడం.

**ఎలా చేయాలంటే...**

▸ సమతుల ఆహారం తీసుకోవాలి. పీచుపదార్థం సమృద్ధిగా ఉండాలి. అప్పుడు మలబద్ధకం లేకుండా ప్రతిరోజూ సుఖ విరోచనమై పెద్ద పేగులో పేరున్న విషపదార్థాలన్నీ పోతాయి. వారానికి ఒకసారి పండ్లు, కూరగాయలు మాత్రమే తినడం వల్ల శరీరం తేలికగా ఉంటుంది. పేగుల్లో పేరుకున్న మలం విసర్జన జరుగుతుంది. నీళ్లు కూడా ఎక్కువగా తాగాలి. దీనివల్ల జీర్ణకోశం, కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఇక ప్రతీరోజూ చాలామంది డీటాక్స్ వాటర్ అని నిమ్మ బద్దలు, కీరా ముక్కలు వేసిన నీళ్లు తాగుతారు. ఇలా తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది.

▸ మూత్రపిండాల ఆరోగ్యం సరిగా ఉండాలంటే రోజుకుకనీసం 8 నుంచి 12 గ్లాసుల నీళ్లు తాగాలి. డీటాక్స్‌వాటర్ కూడా ఉపయోగ పడుతుంది. అవసరానికి మించి ప్రొటీన్ పౌడర్లు, సొంతం గా స్లిమెంట్స్ వాడకం మానెయ్యాలి. ఇవి మూత్రపిండాలు కాలేయం పైన అధిక ఒత్తిడిని కల్గించడమేకాకుండా, హాని కూడా చేయొచ్చు. కాబట్టి మీరు ప్రతీరోజు సమతుల ఆహారం తీసుకుని, మలబద్ధకం లేకుండా చూసుకుని వారానికి ఒకసారి పండ్లు వెజిటబుల్ సూప్స్, నీళ్లతో ఉపవాసం వేస్తే నీరసం రాదు. మధుమేహం ఉన్న వారు మాత్రం ఉపవాసాలు చేయకూడదు.❑



## చర్మానికి రక్షణ కవచం.. టీ ట్రీ ఆయిల్

చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం..

**టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలియాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది. ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్ల సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లుప్రపంచమంతా ఉన్నారు. ❑



### చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

## భారంతో ప్రార్థించాలి..

'సైన్యములకధిపతివగు యెహోవా, నీ సేవకురాలనైన నాకు కలిగియున్న శ్రమను చూచి, నీ సేవకురాలనైన నన్ను జ్ఞాపకము చేసుకొని, నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయచేసినయెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకుదినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుబడి చేసికొనెను' (1 సమూ 1:11). హన్నా చేసిన అద్భుతమైన ప్రార్థన ఇది. తన వైరియగు పెనిన్నా హన్నాకు సంతానం లేదని విసిగిస్తున్నా, ఆమెకు కోపం పుట్టిస్తున్నా ఆమె గురించి వ్యతిరేకంగా దేవుడికి ఫిర్యాదు చేయలేదు కానీ, తన శ్రమను దృష్టించమని వేడుకుంది. అంతేకాదు సిలోహు మందిరంలో అప్పటికే ఘోరమైన పాపాలు జరుగు తున్నాయి. యాజకుడైన ఏలీ కుమారులు హొప్నీ, ఫీనెహాసులు దేవుడి ఆలయంలో దుర్మార్గులైయుండిరి. మందిరానికి సేవ చేసేందుకు వచ్చే స్త్రీలతో పాపం చేస్తున్నారు. అయినా హన్నా ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె దృష్టి అంతా తాను బిడ్డను కనాలి, ఆ బిడ్డను దేవుడి సేవకు ఇవ్వాలి. ఈ కోరికతోనే దేవుడిని వేడుకుంది. ఏలీ ఆమె పెదవుల కదలికను చూసి, ఆమె మత్తురాలై ఉందనుకున్నాడు. 'నేను ద్రాక్షారసమునైనను మద్యమునైనను పానము చేయలేదుగాని నా ఆత్మను యెహోవా సన్నిధిని కుమ్మరించుకొను చున్నాను' (1సమూయేలు 1:15) అంటూ హన్నా ఏలీకి సమాధానం చెప్పింది. తన చుట్టూ ప్రతికూల పరిస్థితులు ఉన్నా కూడా తన ప్రార్థనావిధానాన్ని మార్చుకోలేదు. ప్రతి సంవత్సరం దేవుడి మందిరానికి వచ్చి, ప్రభువును ఆరాధించింది. దేవుడు తనకు అనుగ్రహించిన కుమారుడిని సేవకు ఇచ్చింది. ఆ సమూయేలు పెరిగి పెద్దవాడై ఇశ్రాయేలీయులకు యాజకుడిగాను, న్యాయాధిపతిగాను ఉన్నాడు. దేవుడికి నమ్మకంగా సేవ చేశాడు. హన్నా ప్రార్థనాజీవితం మనకు ఆదర్శం. మన చుట్టూ బాధలు, ఇబ్బందులు, వ్యతిరేక పరిస్థితులు ఎన్ని ఉన్నా వాటి గురించి పట్టించుకోకుండా, దేవుడి సన్నిధిలో భారంగా ప్రార్థన చేస్తే చాలు. ఆత్మను కుమ్మరించుకునే ప్రార్థన ఉంటే చాలు. ఆయన అన్ని చేస్తాడు. దేవుడు అట్టి కృపను అనుగ్రహించుగాక.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## చెడు కొవ్వును కరిగించేందుకు ..

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జంక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకు జిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..

▸ **రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వకూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్ నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

▸ **వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహారమేంటో పక్కాగా వారానికి సరిపడా ఛార్జ్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటేమంచిది.

▸▸ **కోరికలను నియంత్రించుకోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించుకోమనిచెప్పం.మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని మిమ్మల్ని మీరు స్థిమితపరచుకోండి.

▸ **మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్ను కొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపించినపుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

▸ **రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్లు త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్లు మంచి నిద్రకూడా పడుతుంది.

▸ **ఉదయాన్నే ఇలా చేయండి :** దయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే కాఫీకి దూరంగా ఉంటే మంచిది. ❑



# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, సెప్టెంబరు 10:** ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు భారీగా కనిపిస్తున్నాయి. గత వారం రోజుల క్రితం ఒక్కసారిగా భారీగా తగ్గిన గోల్డ్ ధరలు తాజాగా మళ్లీ పెరుగుతూ వస్తున్నాయి.

గడచిన రెండు రోజుల్లో తులం బంగారంపై రూ.380 పెరగ్గా తాజాగా శనివారం కూడా బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. దేశ రాజధాని ఢిల్లీలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,990గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,150గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.52,010గా ఉంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,800గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,050గా ఉంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,000గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. వెండి కూడా బంగారం దారిలోనే కొనసాగింది. కిలో వెండిపై ఏకంగా రూ.800 పెరిగింది. శనివారం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.55వేలుగా ఉండగా, ముంబైలో 55 వేలుగాఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్నంలో శనివారం కిలో వెండి ధర రూ. 60,300గా నమోదైంది.



# ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ చేస్తున్న ఎయిరిండియా



**ముంబై, సెప్టెంబరు 10:** ప్రైవేట్ దిగ్గజం టాటా గ్రూప్‌లో భాగమైన నేపథ్యంలో విమానయాన సంస్థ ఎయిరిండియా ప్రభుత్వ అధీనంలోని ప్రాపర్టీల నుంచి ఖాళీ చేయాలని నిర్ణయించు కుంది. విస్తార సహా గ్రూప్‌లోని ఇతర ఎయిర్‌లైన్స్‌తో పాటు వచ్చే యేడాది మార్చి నుంచి ఒకే దగ్గర నుంచి కార్యకలాపాలు నిర్వహించనుంది. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ ఎయిర్ఇండియాను టాటా గ్రూప్ ఈ యేడాది జనవరిలో రూ.18వేల కోట్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి ఎయిరిండియా, ప్రభుత్వ భవంతుల్లోనే కార్యకలాపాలు సాగిస్తోంది. ఢిల్లీ, ముంబై సహా వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన హౌసింగ్ కాలనీల నుంచి ఖాళీ చేయాలంటూ తమ సిబ్బందికి ఎయిరిండియా మే నెలలోనే సూచించింది. తాజాగా ఈ నెల నుంచి ఖాళీ చేసే ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ కార్యాలయాల్లోని సిబ్బంది తాత్కాలికంగా గురుగావ్‌లోని కార్యాలయం నుంచి పనిచేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కొత్తగా నిర్మిస్తున్న వాటికా కాంప్లెక్స్‌కి వచ్చే యేడాది తొలినాళ్లలో మారతారు. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లతో పాటు టాటా గ్రూప్‌నకు విస్తార విమానయాన సంస్థలో 51 శాతం, ఎయిర్ ఏసియా ఇండియాలో 83.67శాతం వాటాలున్నాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 111 |
| డ్రెస్డ్ | (Dressed) | 133 |
| విత్ స్కిన్ | (with skin) | 193 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 219 |

# వాణిజ్యం

## ప్రత్యక్ష పన్నువసూళ్లలో 35.46% వృద్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** దేశంలో ప్రత్యేపన్నుల వసూళ్లు 35.46 శాతం పెరిగాయి. 6.48 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు ఎనిమిదవ తేదీ వరకూ పన్ను వసూళ్లలో వృద్ధినమోదయిందని వెల్లడించింది. ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 5.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. 30.17శాతం గత ఏడాది నికర వసూళ్లకంటే ఎక్కువ ఉన్నాయి. ప్రత్యక్ష పన్నుల వసూళ్లపరంగా బడ్జెట్ అంచనాలకంటే 37.24 శాతం ఎక్కువ ఉన్నట్లు వెల్లడి అయింది. అలాగే పన్ను రీఫండ్‌లు కూడా 1.19 లక్షల కోట్ల వరకూ ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ వరకూ పన్ను వసూళ్లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. 65.29శాతం వృద్ధినమోదు చేసింది. ఇక కార్పొరేట్ ఆదాయపు పన్నుపరంగాను, వ్యక్తిగత ఆదాయపు పన్ను పరంగాను స్థూలంగా చెప్పాలంటే కార్పొరేట్‌రంగంలో 25.95 శాతం, వ్యక్తిగత విభాగంలో 44.37శాతం పన్నువసూళ్లు పెరిగాయి. వీటిలో సెక్యూరిటీ లావాదేవీల పన్ను కూడా ఉంది. రీఫండ్‌ల తర్వాత నికర కార్పొరేట్ వసూల్లు 32.73శాతం కాగా వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 28.32శాతం పెరిగినట్లు ఆదాయపు పన్నుశాఖతో పాటు ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. సవాళ్లు ఎదురవుతున్నా ప్రత్యక్షపన్నుల వసూళ్లపరంగా పారదర్శకత పెరగడంతోనే వసూళ్లు వృద్ధి చెందినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ చెపుతోంది.

# అదానీ చేతికి ఎన్‌డిటివి ఇక లాంఛనమే !



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఎన్‌డిటివిలో అదానీ గ్రూప్ వాటాల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్(విసిపిఎల్)కు చెందిన వారంట్స్‌ను ఈక్విటీ షేర్లుగా మార్చడానికి ఎన్‌డిటివికి చెందిన ప్రమోటర్ గ్రూప్ అయిన ఆర్ఆర్‌పిఆర్‌కు తమ నుంచి ఎలాంటి అనుమతులూ అవసరం లేదని ఆ శాఖ పేర్కొంది. స్టాక్ ఎక్చేం.ఈ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని విసిపిఎల్ తెలియచేసింది. రాధికారాయ్, ప్రణయ్ రాయ్‌కు చెందిన ప్రమోటర్ గ్రూప్ నుంచి వారంట్స్ మార్చే విషంలో స్పష్టత కోసం సెప్టెంబరు 7న ఆదాయపు పన్ను శాఖను వివరణ కోరగా, ఆ శాఖ అదనపు కమిషనర్ ఆ మేరకు స్పష్టత ఇచ్చినట్లు విసిపిఎల్ పేర్కొంది. దీంతో అదానీ గ్రూప్ చేతికి ఎన్‌డిటివి వెళ్లడం లాంఛనంగా కనిపిస్తోంది. ఎన్‌డిటివి మెజారిటీ వాటా కొనుగోలు చేయనున్నట్లు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ ఆగస్టు 23న ప్రకటించిన విషయం విదితమే. గతంలో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విశ్వప్రధాన్ కమర్షియల్ (విసిపిఎల్)కు చెల్లించాల్సిన రుణాన్ని ఎన్‌డిటివిలో 29.18శాతం వాటాగా మార్చుకుంటామని అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. తమకు సమాచారం ఇవ్వకుండానే ఇదంతా చేశారని ప్రమోటర్లు అయిన రాధికా, ప్రణయ్ రాయ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఆర్ఆర్‌పిఆర్ లిమిటెడ్‌లో ప్రమోటర్ల వాటాలను కైవసం చేసుకునేందుకు విసిపిఎల్‌కు సెబి అనుమతి అవసరమని ఎన్‌డిటివి ఎక్చేంజీకిచ్చిన ఫైలింగ్‌లో వారు పేర్కొన్నారు. అలాంటి అవసరం లేదని సెబి అధికారులు పేర్కొనడంతో ఈ డీల్‌కు ఐటి శాఖ నుంచి అనుమతులు అవసరమని మరోసారి రాయ్ దంపతులు ఎక్చేంజీకిచ్చిన సమాచారంలో పేర్కొన్నారు. ఐటి శాఖ అధికారులు కూడా అలాంటి అనుమతులేవీ అవసరం లేదని పేర్కొనడంతో వారి ముందు ఇప్పుడు మరో దారిలేకుండా పోయింది. దీంతో వాటాలను అదానీ గ్రూప్‌నకు అప్పగించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఎన్‌డిటివిలో 26శాతం అదనపు వాటాల కొనుగోలుకు సంబంధజంచి అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఈ ఆఫర్ అక్టోబరు 17న ప్రారంభం కానుంది.

# కస్టమర్లకు ఆర్‌బిఐ కొత్త రూల్స్



**ముంబై, సెప్టెంబరు 10:** బ్యాంకింగ్ రంగంలో మోసాలు పెరిగిపోతున్నాయి. దీంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోంది. వినియోగ దారులు మోసాల్లో పడకుండా కొత్త కొత్త నిబంధనలు తీసుకువస్తుం టుంది. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు సురక్షితంగా ఉండేందుకు కార్డు టోకనైజేషన్ విధానాన్ని తీసుకువస్తోంది ఆర్‌బిఐ. దీంతో కార్డుదారులు తమ కార్డును టోకెన్‌గా మార్చుకోవాలి. వ్యాపారి, చెల్లింపు గేట్‌వే కంపెనీ కార్డు చెల్లింపు సమయంలో మీ డేటా, కార్డు వివరాలు సేవ్ చేయలేరు. వీటికి బదులుగా వారు టోకెన్ వివరాలను సేవ్ చేస్తారు. అయితే వాటిని మీరే సృష్టించుకోవచ్చు. ఇందుకు సంబంధించిన తేదీన ఆర్‌బిఐ ఖరారు చేసింది. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్ ప్రకారం, ఈ కొత్త నిబంధన అక్టోబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. మీరు కార్డు ద్వారా చెల్లింపులు జరిపినట్లయితే కార్డు వివరాలను టోకెన్‌తో భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ నియమం అమలు చేయాలంటే కొంత సమ యం పడుతుంది. మీరు ఎప్పుడైనా కార్డు చెల్లింపును ప్రాసెస్ చేసిన ప్పుడు కార్డునంబర్, కార్డు సివివి నంబర్, ఎక్స్‌పయిరీ తేదీ వంటివి సులభంగా, వేగంగా చెల్లింపుల కోసం వివరాలు డేటాబేస్‌లో స్టోర్ చేయబడి ఉంటాయి. కానీ భద్రతాపరంగా సురక్షితంకాదు. వినియోగదారుల డేటాను హ్యాకర్లు సులభంగా తెలుసుకునే ప్రమాదం ఉంది. దీని వల్ల హ్యాకర్లు మీ అకౌంట్లో ఉన్న మొత్తాన్ని చోరీ చేసే ప్రమా దం ఉంది. దీంతో ఆర్‌బిఐ ఈ టోకన్ విధానాన్ని తీసుకువస్తోంది. అయితే ఈ విధానం గత నెలకే గడువు ఉండగా, ఇప్పుడు సెప్టెంబరు 30 వరకు పొడిగించింది ఆర్‌బిఐ. ఇక అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది.

# డోలో తయారీ సంస్థకు ఫార్మా సంఘం క్లీన్ చిట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** సాధారణ జ్వరం, నొప్పి నివారణ ఔషధమైన డోలో 650 తయారీ సంస్థ, బెంగళూరుకు చెందిన మైక్రోల్యాబ్స్‌కు ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలియన్స్ (ఐపిఏ) క్లీన్ చిట్ ఇచ్చింది. డోలో 650 మాత్రలను సిఫారసు చేసినందుకు గాను వైద్యులకు మైక్రోల్యాబ్స్ పెద్ద మొత్తంలో ప్రోత్సాహకాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటుండడం విదితమే. రూ.1000 కోట్ల వరకు ఇచ్చిందన్న వార్తలు రాగా, డోలో 650 విక్రయాలనే అన్ని లేవని మైక్రోల్యాబ్స్ ఖండించడం విదితమే. దీనిపై ఒక నివేదికను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్‌స, నేషనల్ ఫార్మాస్యూటి కల్స్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్ పిపిఎ)కి ఐపిఎ సమర్పించింది. ఫార్మాస్యూటికల్ మార్కెటింగ్ విధానాల మార్గదర్శకాలను మైక్రోల్యాబ్స్ అనుసరించినట్లు తన నివేదికలో ఐపిఎ తెలిపింది. అనైతిక, తప్పుడు విధానాలను అనుసరించిందని చెప్పడానికి ఎలాంటి ఆధారాల్లేవని తేల్చి చెప్పింది. మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ సమాఖ్య గత నెలలో సుప్రీంకోర్టులో మైక్రోల్యాబ్స్‌కు వ్యతిరేకంగా పిటిషన్ వేయడం విశేషం. మైక్రో ల్యాబ్స్ వైద్యులకు రూ.1000 కోట్ల ఉచిత తాయిలాలు ఇచ్చినట్లు ప్రత్యక్ష పన్నుల మండలి ఆరోపించడాన్ని పిటిషన్‌లో ప్రస్తావించింది. దీన్ని ఐపిఎ తన నివేదికలో ప్రస్తావిస్తూ, ఒక యేడాదిలో ఒక్క డోలో 650 బ్రాండ్‌పై ఉచితాల కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పడం అసమంజసం అని పేర్కొంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.